
జెమిని సమర్పించు
కాలం మారింది
ఈస్ట్‌మన్ కలర్
సాంఘిక చిత్రయుగంలో
ఒక సంచలనం.
మాటలు: రాజశ్రీ
పాటలు: డా॥ సి. నారాయణరెడ్డి
సంగీతం: వి. కుమార్
కెమెరా: కపాడియా
నిర్మాత-దర్శకుడు.
యస్. యస్. బాలన్

సచిత్ర మాస పత్రిక
7 A. శివాజీ స్ట్రీట్
టి. నగర్. మద్రాసు-17.
ఫోన్ : 442001
విడి ప్రతి వెల
ఒక రూపాయి
ఏడాది చందా
పన్నెండు రూపాయలు
సంపుటి 10
ఏప్రిల్ 1972
సంచిక 4
సంస్థాపకులు :
కీ. శే. వి. వి. రాఘవయ్య
మేనేజింగ్ ఎడిటర్ :
శ్రీమతి వి. లీలావతి రాఘవయ్య
అసోసియేట్ ఎడిటర్:
వ్యాస్‌చంద్

Edited & Published by
V. Leelavaty Raghavaiah, 7-A,
Sivaji Street, Madras-17 and Printed by B. [illegible] Rao, at
Sri Krishna Chitra Printers, 7,
Nageswara[illegible] Road, Madras-17
Associate Editor: Vyaschand

ముఖ చిత్రం—లక్ష్మీ ఎంటర్ ప్రైజెస్
"సంపూర్ణ రామాయణం"

తొలిమాట

శ్రీమతి మాదిరెడ్డి సులోచనగారి "శిక్ష" సీరియల్, శ్రీ విజయబాబుగారి "మనసు జారితే" నాటకం మే నెలతో సమాప్తమవుతున్నాయి.

* * *

జూన్ నుంచి మరో క్రొత్త నవల ప్రారంభవుతోంది. వివరాలు లోపల పేజీల్లో కనుపిస్తాయి.

* * *

ఇందిరా కాంగ్రెస్‌పై ప్రజలకు అభిమానముంది. అందుకు సాక్ష్యం ఎన్నికల ఫలితాలే! భారత ప్రధానికి మా హృదయ పూర్వక అభినందనలు!

ఉత్తరాలు

ఎడిటర్ గారికి,

మార్చి నెలలో మీరు ప్రచురించిన జ్యోతి మాకు ఉగాది పచ్చడిలా అన్ని రుచులూ చవి చూపించింది. ముఖ్యంగా పతివాడ మార్కండేయులుగారు వ్రాసిన "ఉద్యోగం" కథ చాలా బాగుంది—

పవని నిర్మల ప్రభావతిగారు వ్రాసిన "కథకు మూలం" చక్కగా ఉంది.

ఇటువంటి కొత్త కథలతో ఈ క్రొత్త సంవత్సరమంతా మాలో కొత్తదనాన్ని నింపుతారని ఆశిస్తూ ముగిస్తున్నాను.

హయగ్రీవ్,
వైజాగ్.

* * *

ఈ నెల జ్యోతి మంచి కథలతో మీరు అందజేసినందులకు సంతోషము.

మార్చినెల జ్యోతిలో ఉగాది శోభలు అను గేయం ఎంతాగానో నచ్చినది. 'హనీమూన్' కథ చాల బాగున్నది. చివరకు వారు హనీమూన్‌చేరనందున కొద్దిగా విచారకరముగా యున్నది. రచయితలకు ధన్యవాదములు.

యం. రామేశం,
యల్. యం. ఇ. (ఫైనల్)
నిజామాబాద్.

* * *

అయ్యా! మార్చి సంచికలో కథలు నన్నెంతో ఆనందపరిచాయి. ముఖ్యంగా "ఉద్యోగం" అను కథ చాల బాగుంది. కథంతా కొత్త ఫక్కీలో, మంచి సెంటిమెంటుతో, ట్విస్టింగ్‌తో కొత్త తరహాగా వుంది. కథ క్లోజింగు మరీ డీసెంట్. తర్వాత "హనీమూన్" గూడా బాగుంది. బాధ్యతపేరున ముసలి దంపతుల కోరిక-కోరికగానే వుండిపోవటం జాలి కలిగించింది. గొప్ప సారాంశం ఏమీ లేక పోయినా "కథకు మూలం" కథ విసుగు కలిగించకుండా బాగుంది. "జ్యోతి" ఉత్తమ మాస పత్రికలలో అత్యుత్తమమైనదని చెప్పుటకు సందేహం లేదు. జ్యోతిలో గేయకవితలకు స్థానం కల్పించినందుకు నా ధన్యవాదాలు.

విజయలక్ష్మి,
పార్వతీపురం.

* * *

మార్చినెల "జ్యోతి"ని స్వీకరించాను. ముఖచిత్రం ఆకర్షణీయంగా యున్నది. "కృష్ణవేణి"గారి (రాజకీయాలు) సంపాద కీయం చాలా చక్కగా వివరించారు. సీరి యల్స్‌లో మా అభిమాన రచయిత్రి యద్దనపూడి సులోచనా రాణి గారి "అలల శిఖరాలు" మాకు బాగా నచ్చింది. యం. సులోచన గారి "శిక్ష" కూడా బావుంది. పోతే కథలలో పి. శాంతాదేవి గారి "వచ్చిక" పెద్ద కథ పర్వాలేదు. "గోవిందమ్ పాన్‌షాప్" పి. యస్. ప్రభావతి రచన కథకు మూలం. "హనీ మూన్" కథలు మాకునచ్చినవి. విజయ బాబుగారి రచన "మనసు జారితే" (నాటకం) చాల బావుంది. రచయిత్రి. రచయితలకు నా అభివందనాలు అంద జేయగలరు. రాఘవయ్యగారు లేని లోటు తీర్చి "జ్యోతి"ని సర్వాంగ సుందరంగా. ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతున్న మీకు నా అభివందనలు.

వి. బి. చలం,
వైరా.

* * *

ఫిబ్రవరి జ్యోతి సంచిక తీసుకున్న తరువాత 'సంస్మరణ' చదివిన భాగ్యము కలిగినది. కాని అవ్యక్తమైన బాధ నాలో మెదలింది. రాఘవయ్యగారి అత్యంత సాహిత్యసేవా దృక్పథాన్ని లోటురాకుండ జ్యోతి ద్వారా నవరసాలకు సాహిత్యాన్ని సదా పాఠకులకుఅందిస్తారని ఆశిస్తున్నాం. "పాపం ప్రకాశం" ఈ సంచికలో అభ్యుదయ చిహ్నం. రచయిత్రి కామే శ్వరి గారికి హృదయపూర్వకమైన జోహార్లు.

ఎ. యల్. కృష్ణారెడ్డి. (బి. ఏ.)
హైదరాబాద్.

* * *

ఫిబ్రవరి72 సంచికలోని 'ట్రాప్' సైన్ కంపోజిషన్. నిజంగా రావులాంటి వ్యక్తు లకు చక్కని కనువిప్పు రచయితకు నా ధన్యవాదాలు.

యస్ బి. పతి.
గుడివాడ.

* * *

కీ॥శే॥ రాఘవయ్యగారి స్మృతి సంచి కగా వెలువడిన ఫిబ్రవరి 'జ్యోతి' నన్నెంతో ముగ్ధుణ్ని చేసింది. శ్రీ రాఘవయ్యగారి జీవిత విశేషాలను (ఫొటోలతో సహా) అందించిన వ్యాస్‌చంద్ గారి కివియే నా హృదయపూర్వకాభి వందనములు.

పి. నాగేశ్వరరావ్.
విశాఖ-7.

వస్తోంది మొదటి తేదీ

వస్తోంది మొదటి తేదీ
పుడుతోంది గుండె గాభరా.
చాలీచాలని జీతం
పేదోళ్ళ పాలిట ప్రేతం.
జీతాలు తక్కువ
చార్జీలు ఎక్కువ
ఏ పూట కాపూట కష్టమగును
పేదవాని బ్రతుకులు ॥వస్తోంది॥
పాలూ, ఇంటద్దె
పిల్లల జీతాలు
అబ్బ! ఒక టేమిటి?
కట్టవలసింది ఎన్నెన్నో వున్నవి ॥వస్తోంది॥
వచ్చేవి వందరూపాయలు
అన్నీ పోను మిగిలేవి అప్పులు
చుక్కలంటుతున్న ధరలు
కొనడానికి కొయ్యబారుతున్న చేతులు
తినడానికి కడుపులు నిండక
కాలే కడుపులు ॥వస్తోంది॥
రేయింబవులు కష్టించి
శ్రమించి చెమటోడ్చి
ఎండనక వాననక
చివరకు మిగిలిందేమిటి?
ఖాళీ కడుపులు
మాడే బ్రతుకులు ॥వస్తోంది॥

మంత్రులు సామంతులు
నింపు కుందురు
నిండుగా బొజ్జలు
వాళ్ళకు వినబడవు
పేదోళ్ళ మాటలు మచ్చుకైనా ॥వస్తోంది॥

కూర్చుందురు ఏసిలలో
తీసికుందురు పెద్దపెద్ద బోటిల్సు
వేయించుదురు
పేక ముక్కలు జాలీగా ॥వస్తోంది॥

ఖర్చు చేయుదురు
ఎన్ని కోట్లయినా
టేక్సులు మీద టేక్సులుకట్టి
గుంజుదురు ప్రజల సొమ్ము ॥వస్తోంది॥

తక్కువ జీతాలు
ఎక్కువ భారాలు.
జీతాలు పెంచండీ అంటే
పేదోడి ప్రశ్నకు
సమాధానం లాఠీఛార్జి.
మిగిలేవి అప్పులు
కలిగేవి బొప్పెలు
రగిలేవి మంటలు
పేదోడి బ్రతుకులు
వస్తోంది మొదటి తేదీ
పుడుతోంది గుండెగాభరా.

—కొసరాజు సుజాత

రాజకీయాలు

షేక్ ముజిబుర్ రహమాన్ మాస్కో ప్రయాణం శ్రీమతి ఇందిరాగాంధీ ఢాకా ప్రయాణం. భుట్టో మాస్కో ప్రయాణం అన్ని ఒకదాని తరవాతొకటి జరిగాయి. ముజిబుర్‌రహమాన్ రష్యా వెళ్ళొచ్చారు. శ్రీమతి ఇందిరాగాంధీ ఢాకా వెళ్ళడం. అక్కడ భారత బంగ్లాదేశ్‌ల మధ్య ఒడంబడిక జరగడం - వీటన్నిటికీ పరస్పర సంబంధం వున్నట్టు కనిపిస్తుంది. భారత దేశానికీ రష్యాకీ మధ్యగల ఒడంబడిక వంటిదే భారత దేశానికీ బంగ్లా దేశ్‌ల మధ్య జరిగింది. ఇదొక గొలుసు కట్టు ఒడంబడికలా, యీ దేశాలలో ఎవరి భద్రతకు ప్రమాదం ఏర్పడినా తక్కిన దేశాలు సాయానికి రావచ్చును.

ఇదంతా చూసి భుట్టో రష్యా వెళ్ళేడు. పాకిస్తాన్‌కు ఇప్పుడు తలకు మించిన సమస్యలు పట్టుకున్నాయి. యుద్ధం మూలంగా ఆర్థిక పరిస్థితి దెబ్బ తిన్నది. యుద్ధ ఖైదీల సమస్య పరిష్కరించుకోవాలి. ఆక్రమిత ప్రాంతాల సమస్య తేల్చుకోవాలి. రష్యావారికి భారతదేశంలోనూ బంగ్లాదేశ్‌లోనూ పలుకుబడి వున్నందువల్ల వారు చెబితే వీరు వింటారని భుట్టో ఆశపడ్డాడు. కాని రష్యావారు. పాకిస్తాన్‌తో విరోధం పెట్టుకోవడం యిష్టం లేకపోయినా, అనవసరంగా భారతదేశం మీద వొత్తిడి తెచ్చేంత తెలివి తక్కువ వారుకారు. ముఖ్యంగా పాకిస్తాన్ వెనక నున్న మద్దత్తు దారుల సంగతి తెలిసేక భారత దేశానికి అసంతృప్తి కలిగించరు కదా. అందుకే భారత దేశంతోనూ బంగ్లా దేశ్‌తోనూ సంప్రదింపులు జరిపి సమస్యలు పరిష్కారం చేసుకోమని మంచిగా సలహాయిచ్చి భుట్టోకు వీడ్కోలు యిచ్చారు రష్యావారు.

భారతదేశం పాకిస్తాన్‌తో సంప్రదింపులకు సిద్ధమేనని ప్రకటించింది. కాని భుట్టోగారి రాజనీతి చిత్ర విచిత్రంగా వుంది. ఒక్కొక్క రోజు ఒక్కొక్కలా మాట్లాడుతున్నారాయన. ఒకవేపు భారత దేశంతో శాంతికి ఏసరుతుగా వర్తించకపోయినా తను సిద్ధమే నంటాడు. ఇంకోవేపు భారతదేశం యుద్ధ ఖైదీలను బేషరతుగా ముందు విడిచి పెట్టాలంటాడు. ఒకసారి కాశ్మీర్ ప్రజలు తమ భవిష్యత్‌ని తామే నిర్ణయించు కుంటారంటాడు. ఇంకోసారి కాశ్మీర పట్ల పాకిస్తాన్ తన బాధ్యతను విస్మరించదంటాడు. ఇలా భుట్టోగారి పరస్పర విరుద్ధ ప్రలాపాల నెన్నిటినైనా పేర్కొనవచ్చును. మరి ఆయన గారిది నాలుకా లేక తాటి పట్టా అనే సందేహం కలుగక మానదు. అందువల్ల భారత పాకిస్తాను సంబంధాల విషయంలో ముందును యెలా జరగవచ్చునని ముందుగా ఊహించి చెప్పడం ఎవరి తరమూకాదు.

* * *

దేశం మొత్తం మీద పదహారు రాష్ట్రాలలోనూ రెండు కేంద్ర పాలిత ప్రాంతాలలోనూ అసెంబ్లి ఎన్నికలు మొత్తం మీద ప్రశాంతంగా జరిగి పోయాయి. వీటిలో రెండు రాష్ట్రాల లోనూ, గోవాలోనూ తప్పితే తక్కిన రాష్ట్రాలలో కొత్త కాంగ్రెస్ బ్రహ్మాండమైన విజయం సాధించింది. మొత్తం మీద సుమారు అయిదింట నాలుగు వంతుల స్థానాలను గెలుచుకుంది. ఈ విజయం మనం యిదివరకే వూహించాము. గతనెల యిదే శీర్షికలో యీ విషయం స్పష్టంగానే రాయడం జరిగింది. అయినా పెద్ద పెద్ద రాజకీయ వేత్తలూ, పాత్రికేయులూ కొత్త కాంగ్రెసు విజయానికి కారణమేమిటా అని తీవ్రమైన చర్చలు చేశారు. అయినా భారతదేశంలో ప్రజాస్వామ్యం పదిలంగా వున్నదనడానికి వీలుగా ప్రతిపక్ష పార్టీలకూ స్వతంత్ర అభ్యర్థులకూ కలిపి ఇరవై శాతం స్థానాలు లభించాయి. చాలదా?

ఇక ఆంధ్రదేశంలో ఎన్నికల ఫలితాలు కూడా మనం ఊహించినట్టుగానే వచ్చాయి. కమ్యూనిస్టు పార్టీ వారికీ కాంగ్రెసుకీ ఎన్నికల ఒప్పందం లేక పోవడంవల్ల ఏడు స్థానాలను మాత్రమే గెలుచుకుంది. మార్క్సిస్టు పార్టీ ఒక స్థానమే గెలుచుకుంది. ఇదే తక్కిన పార్టీలన్నీ దాదాపు తుడిచి పెట్టుకు పోయినట్టే అయితే 53 మంది స్వతంత్ర అభ్యర్థులు గెలిచారు. వీరిలో ఎక్కువ మంది కాంగ్రెసులోంచి బయటి కొచ్చిన వారే. కాబట్టి ఇప్పటి పరిస్థితిలో ఆంధ్రదేశంలో కాంగ్రెసు తప్ప చెప్పుకో దగిన పార్టీ మరేదీ లేదనే అనుకోవాలి. ఎందుకంటే అధికార కాంగ్రెసుకు మొత్తం పోలయిన ఓట్లలో 52 శాతం వస్తే దాదాపు మరొక 45 శాతం కాంగ్రెసు లోంచి బయటపడిన స్వతంత్ర అభ్యర్థులకు వచ్చాయి. ఇందుకు కారణం మన ఆంధ్ర రాష్ట్రంలో భూస్వామ్య రాజకీయాలు మినహా వేరే రాజకీయాలు లేవు. చెత్త సినీమాలు చూసి ఆనందించడం. మన సంస్కృతి అయిదు రూపాయల అదనపు వేతనం కోసం సమ్మె చెయ్యడం. చివరంటా నిలబడలేక మధ్యలో మానుకోవడం. లేదా ఓ రెండు రూపాయల పెరుగుదల సాధించడం యిది మన చైతన్యం. లంచాలు, కట్నాలూ, కానుకలూ, కుల ద్వేషాలు యిది మన నాగరికత. మన వాళ్ళకి మాటలో సామ్యవాదాన్ని గురించి వినడమంటే సరదా. బాల్యంలో శ్రీరామ చంద్రుడు, మందర అద్దంలో చంద్రబింబాన్ని పట్టి చూపిస్తే ఎం పుమాని ఆనందంతో గంతులేశాడట. మనమూ అంతే. సామ్యవాదాన్ని ఎన్నికల ప్రణాళికలలో చూపిస్తే చాలు. ఉపన్యాసాలలో వినిపిస్తే చాలు. ఆనందిస్తాము. ఎందుకంటే మనం కూడా బాల్యదశలోనే వున్నాము.

—కృష్ణవేణి.



ఎవ్వరిదీ పాపం!

వాసిరెడ్డి కాశీరత్నం

“ఒరేయి, అంతా జాగ్రత్తగా చీకట్లో జరిగి కూర్చోండి.... చప్పుడు చేశారా - చంపేస్తాను నాయాళ్ళలారా? కర్రలు అందరి దగ్గరా వున్నాయా? లడీగా పట్టుక్కోండి. ఓరి రవణోరేయ్,

నువు మాత్రం రోడ్డు మీద నిల బడి వుండు. లారీ కనపడగానే విజిల్ యెయ్యి. తెలిసిందా?"

సీతారాముడు చెప్పినదంతా ఆకళించు కుని తల వూపాడు రవణ. సీతారాముడు అందర్నీ సర్ది చీకట్లో కూర్చోబెట్టాడు. ఆ అందరిలోనూ సోవుల్ని చూసి వులిక్కి పడ్డాడు సీతారాముడు.

"ఒరేయి, నీకు రేపు లగ్గమైతే ఈడి కొచ్చావా? ఇంటికి పోరా దొంగ నాయాలా."

"నేం పోను. మాకు మాత్రం కావద్దా బియ్యం? మీరు తెచ్చుకునే వాళ్లా. నేను వూరుకునే వాడినా?" జాలిగా చూశాడు సీతారావుడు సోవులువైపు.

"సరే వుండు కాని నువు నేను చెప్పినట్టు వినాల తెలుసా?"

వాళ్ళందరూ నిశ్శబ్దంగా క్షణాలు యుగాలుగా లెక్కించుకుంటూ కూర్చు న్నారు. ఎక్కడో ఒక తీతువు పిట్ట కూసింది. ఊళ్లో కుక్కలు బొయ్యిమని అరుస్తుంటే వాళ్ళ గుండెలు రైలింజన్ల లాగా టకటకా కొట్టుకున్నాయి.

ఐదు నిమిషాలు-పది నిమిషాలు.... వాళ్ళకు యుగాలు గడిచినట్లనిపించింది. అంతలోనే దూరంగా లైట్ల కాంతి కన పించింది. రవణ నిశితంగా పరీక్షించి చూశాడు. తప్పకుండా అదే! ఒక్కసారి చెవులు గింగుర్లెత్తేటట్లు ఈల వేశాడు. అంతా సర్దుకుని మోకాళ్ళ మీద కూర్చు న్నారు. రవణ కూడా ఆ చీకట్లో వెనక్కి జరిగి కూర్చున్నాడు.

రయ్యిమని దూసుకు వస్తున్న వింఢు లారీకి తక్కున బ్రేకులు పడిపోయాయి.

"గురూ, ఏంది లారీ ఇక్కడా పావేం?" క్లీనరు కేకేశాడు.

"ఒరేయి, కాస్త కిందికి దిగరా!... ఇక్కడేదో అడ్డం వుంది-తియ్యాల."

వాళ్ళిద్దరూ కిందికి వంగి చూశారు. అక్కడ దారి కడ్డంగా చెట్టు ఒకటి పడి వున్నది. ఆ చెట్టు తీసెయ్యాలని వాళ్ళ ప్రయత్నం. కిందికి వంగారో లేదో-చుట్టూ పది, పన్నెండు ఆకారాలు వాళ్ళను చుట్టు ముట్టాయి. డ్రైవర్నీ, క్లీనర్నీ గట్టిగా పట్టుకున్నారు.

"నోరిప్పారా మరి మీ పాణాలు మియ్యి కావు. గుర్తు బెట్టుకోండి."

గుడ్లురుముతూ అన్నాడు సీతారావుడు. పాపం వాళ్ళు కిక్కురుమనలేదు. గుటక మింగటానికి కూడా భయం వేసింది వాళ్ళకు.

"వూ, కానివ్వండింక." సీతారావుడు కేక వెయ్యగానే అందరూ లారీ మీద విరుచుకు పడ్డారు. క్షణంలో బరువైన బియ్యపు బస్తాలు వాళ్ళ వీపుల మీదకు చేరాయి.

డ్రైవరూ, క్లీనరూ ఇద్దరూ గుడ్లు మిటకరించుకుని చూస్తూ కూర్చున్నారు.

సీతారావుడు అనుచరులందరితోనూ మంతనాలు జరిపాడు.

డ్రైవర్నీ, క్లీనర్నీ ఏం చేయటం?.... వాళ్ళని విడిచి పెడితే ప్రమాదం కాదా?

సోవులు అడ్డుకున్నాడు.

"అబ్బా మనలాటి బీదోళ్ళే! వాళ్ళను ఇడిపి పెట్టేయ్. సంపితే ఖూనీ కేసవుద్ది! ఇహ ఎవరొచ్చినా బియ్యపు బస్తాలు దొరికేవి వాట్టివి. వాటిని దాచి పారేద్దాం.... డ్రైవరుకు మన వూరూ పేరూ చెప్పవద్దని చెపుదాం."

వాళ్ళు మంతనాలాడుతూ వుండగానే డ్రైవరూ, క్లీనరూ ఎప్పుడు జారుకున్నారో గర్రుమని చప్పుడు చేస్తూ లారీ మాయమై పోయింది.

* * *

బుగ్గలు రెండూ పూరించి సన్నాయి

తప్పులు చేసిన వారు వాటిని
ఒప్పులుగా సృష్టించుకుంటారు.
తప్పును సమానంగా పంచుకో
సంబంధం లేని అమాయకులే

వూరుతున్నాడు మంగలి. మద్దెల దరువులు దాని కనుగుణంగా పడి పోతున్నాయి. లగ్నం పూర్తి కావొచ్చింది. సోవులూ, గంగీ ఎదురెదురుగా కూర్చొని తలంబ్రాలు పోసుకున్నారు.

గంగి గళ్ళకోక కట్టుకున్నది. గువ్వ కన్ను రవిక తొడుక్కుంది. బారెడు జడ బిగువుగా వేసుకుని, చామంతులు పెట్టు కుంది. కళ్ళకు కాటుకా, బుగ్గన చుక్కా కల్యాణపు బొట్టూ పెట్టుకుని సుగసిగు దొంతరలలో తేలిపోతున్నది.

గంగి వొడి నిండా బియ్యం పోసి కట్టారు

సోవులు కొత్త పంచె కట్టుకుని తల పాగా చుట్టుకున్నాడు. లేచి నిలబడి కిర్రు చెప్పులు తొడుక్కున్నాడు. వాడి చిటికెన వేలు గంగి చేతిలో వుంది. ఇద్దరూ దేవుడికి నమస్కారాలు పెట్టారు. వాళ్ళు లోపలకు వెళ్ళబోతుండగా పందిట్లో కల కలం బయలుదేరింది.

"ఊళ్లోకి పోలీసులొచ్చారట. చాలా మందిని అరస్టు చేస్తున్నారట"

సోవులు వులిక్కి పడ్డాడు. గంగి చేతిలో వున్న చిటికెన వేలు విడిపించుకున్నాడు.

'గంగీ, నువ్వు లోపలికి పో! నాకు అర్జెంటుగా పనొచ్చింది. ఆనక మళ్ళా కనపడతా."

గంగి తల ఎత్తి ఆశ్చర్యంగా చూసింది. సోవులు పోలీసుల పేరు వినగానే అదుర్దా పడుతున్నాడు.

"మావా, నువు కూడా బియ్యమెత్తు కొచ్చావా?" సిగ్గదీసి అడిగింది,

"గంగీ, అయన్నీ మొగోళ్ళ విషయాలు నువ్వడక్కూడదు. నేనిప్పుడు పోలీసులకు చిక్కటానికి వీల్లేదు. నేను పోవాల."

"పారిపోయి ఎక్కడకు పోతావు. మావా? ఎక్కడున్నా పట్టుకుంటారు ..."

గంగి సోవులు చేయి గట్టిగా పట్టుకుంది

'నన్నాదులెహ.... నేను పోలీసులకు చిక్కుతాననుకున్నావా? ఇక్కడుంటే— కూడు లేక చావాలి. ఎక్కడికి పోవాలో నాకు తెలుసు. వాళ్ళు నాకు అన్నం పెడతారు. తుపాకీ కూడా ఇస్తారు గంగీ!"

గంగి గుడ్లు పెద్దవై పోయాయి అది సోవులువైపు ఆశ్చర్యంగా, అనుమానంగా చూస్తున్నది.

"నక్సలైట్లలో చేరతావా, మావా? నిన్ను కాల్చి చంపేస్తారు. నామీన వొట్టు మావా! నువ్వెళ్ళొద్దు. జైల్లో పెట్టినా మళ్ళీ యెంటనే ఇడిసి పెట్టేస్తారు. నా మాటిను మావా!"

షేవింగాలజి

"నమస్కారాలు రండి రండి! మొన్న మీకు అమ్మిన వెంట్రుకలు మొలిచే మందు బాగా పని చేసిందా?' అన్నాడు మంగలి, అదాటుడిగా షాపులోకి వస్తున్న అప్పారావుని చూచి,

"దానితో నాకో చిక్కొచ్చిందోయ్! మా ఆవిడ అది వార్నిష్ అనుకొని వాడేసింది" అన్నాడు

"అది సహజమేలెండి ఎవరైనా అంతే అనుకొంటారు."

"నిజమే కావొచ్చు. అదిసరే మందాన్ని గొరకడానికి ఏం తీసుకుంటావో ముందు చెప్పు' అన్నాడు అప్పారావు.

—కె. రమాదేవి

కొత్త పెళ్ళికూతురు చేయి పట్టుకుని బతిమాలుతున్నది.

"గంగీ! నీకు తెలవదు. నాకు రాజారావుబాబు చెప్పాడు. మన వియ్యా వచ్చి లారీలలో ఎక్కడెక్కడికో ఎల్లి పోతన్నాయంట!.... ఎక్కువ ధరల కమ్ముకుని డబ్బు దాచుకుంటన్నారు.... ఇక్కడ మనం గింజల్లేక చస్తున్నాం ... ఎందుకీ కుక్క బతుకు? బతికి నన్నాళ్ళూ రాజాలాగా బతకాలి. ఈ దేశంలో భాగ్య

వంతులూ. వీదోళ్ళూ రెండు కులాలుండ గూడదు. నన్నిడిపి పెట్టెయ్ గంగీ! నేను పోవాల.''

''మావా. నువు పోవద్దు. నేను విన్నిడిసి పెట్టను.''

గంగి గట్టిగా సోవులు చేయి పట్టు కుంది సోవులు గింజుకుంటున్నాడు. వాళ్ళిద్దరి చుట్టూ జనం పోగయి గందర గోళంగా మాట్లాడుకుంటున్నారు. గంగులు పారిపోదామని ఆలోచిస్తూ వుండగానే ఇనప బూట్లు టకటక లాడించుకుంటూ పోలీసులు వచ్చి పసుపు దారం కట్టిన సోవులు చేతులకు సంకెళ్ళు తగిలించారు. వాళ్ళు బియ్యపు బస్తాలన్నీ పట్టేశారు.

గంగమ్మ రివ్వున వచ్చి అతని చేతులు పట్టుకున్నది.

సోవులు విదిలించి కొట్టాడు.

''ఇంకెందుకు... నీ కోరిక తీరిందిగా! ఇగ హాయిగా బతుకు.''

సోవులు నిష్ఠూరంగా మాట్లాడుతుంటే గంగి విలవిల్లాడి పోయింది.

గంగి కళ్ళల్లో కన్నీళ్ళు....

కొత్త మురిపాలు తీరలేదు. కాళ్ళ పారాణి తడి ఆరలేదు. పెట్టిన గాజులు మాయలేదు. కట్టిన కోక నలగలేదు. చెక్కిళ్ళ వెంట కన్నీళ్ళు జారి కొత్త కోకను తడిపేశాయి. సంకెళ్ల తగిలించిన సోవులు చేతులు ఆ కన్నీళ్ళతో తడిసి పోతున్నాయి. •

లవ్వాలజీ

నేనొక అందమైన ధనవంతుణ్ణి ప్రేమించా. మా యిద్దరి తల్లిదండ్రులూ ఒప్పుకున్నారు. మా వివాహం సుఖప్రదమౌతుందనే నమ్మకం మాకుంది." అంది ఆమె డాక్టరుతో.

''మరి ఇంకేం ఇందులోనే చెయ్యగలిగేదేముందమ్మా'' అన్నాడు సైకియాట్రిస్టు.

ఆమె కాసేపు ఆగి ''ఈ విషయాన్ని మా వారితో చెప్పాలంటే భయంగా ఉందండీ'' అంది కూల్‌గా.

—కె. రమాదేవి.

కళావాహిని

ఆంధ్ర దేశంలో సాంస్కృతిక సంఘాలూ, సమాజాలూ రోజు రోజుకీ క్రొత్త వి పుద్భవిస్తున్నాయి. అంతకు ముందే ప్రారంభించినవి దిన దినాభివృద్ధి చెందుతున్నాయి. దీనిని బట్టి పరిశీలిస్తే ఆంధ్రులలో కళాత్మక భావాలు జీర్ణించుకు వుండటమే ముఖ్య కారణం! ఈ భావాలు వున్న మనవారు భారత దేశంలో ఏ మూల వున్నా కళ పట్ల వారి ఆశయాలు, అభిరుచులు విస్మరించరు.... ఐతే ఆంధ్ర దేశంలోని ఏ గ్రామాన్ని పరిశీలించినా కనీసం రెండు మూడు సమాజాలు వున్నట్లు స్పష్టీకృతమౌతుంది.... కానీ ఆ సమాజాలు ఎందుకు పేరు ప్రఖ్యాతులు సంపాదించుకోలేక పోతున్నవి?.... ప్రారంభించిన త్వరలోనే చివరి దశను చూస్తున్నవి. రాణించలేక పోతున్నందుకు కారణమేమై వుంటుంది? ఇలాంటి ప్రశ్న ప్రశ్నలతోచినపుడు మిగిలే చివరి ప్రశ్న ఒక్కటే - సమాజ సభ్యులలో సమైక్యత లేదు!


సాంస్కృతిక సంఘాలు గాని, సమాజాలు గాని చిరకాలం వర్ధిల్లాలి అంటే నిస్వార్థపరులైన సభ్యులు ఎంతో అవసరం! తమతమ పేరు ప్రఖ్యాతుల కొరకు కాకుండా సమాజ స్థాపనకు పాటుపడితే సమాజం గానీ, సంఘం గానీ చిరకాలం నిలచిపోతుంది. తెలుగు నాట వున్న మన సమాజాలెన్నో కాలగతిలో కలసిపోవటానికి కారణమిదే!

తెలుగు దేశంలోని తెలుగు సమాజాల కంటే రాష్ట్రేతర ప్రదేశాలలో ప్రవాసాంధ్రులు స్థాపించిన సాంస్కృతిక సంఘాలు గానీ, సమాజాలు గానీ పేరు ప్రతిష్ఠలు సంపాదించుకుంటున్నాయంటే సందేహం వేరే లేనే లేదు. అది కేవలం వారిలోని ఐకమత్యం, నిస్వార్థంతో కూడుకున్న సేవ అని మాత్రం నిశ్చయంగా చెప్పవచ్చు.

"మీ సమాజానికి మంచి పేరుంది. 'కళావాహిని' అంటే ప్రజలలో ఓ విధమైన నమ్మకం, అభిమానం వుంది" అన్నాను కళావాహిని అడ్వైజరీ బోర్డు మెంబరు శ్రీమతి సరళాసూర్యారావు గారితో.

"కళాత్మకమైన మనసు గలవారు కళామతల్లికి ద్రోహం చేయకుండా పని చేయగలిగినంతవరకు మా కళావాహిని కళావాహినిగానే దివ్యంగా సాగుతుంది." సమాధానంగా అన్నారామె.

ఇది అక్షరాల నిజం!



శాస్త్రోక్తంగా తమిళనాడు గవర్నర్ శ్రీ కె. కె. షాను ఆహ్వానిస్తున్న కళావాహిని.

శ్రీమతి సరళగారి భర్త, స్వర్గస్థులైన శ్రీ పాలగుమ్మి సూర్యారావుగారు ఉపాధ్యక్షులుగా ఉండేవారు.

1954 సంవత్సరం అక్టోబర్ 16వ తేదీన స్థాపించిన 'తెలుగు మహాజన సమాజం' దిన దినాభివృద్ధి చెందుతూంది. మద్రాసు నగరంలో తెలుగు వారికి విద్యారంగంలో చేయూతనివ్వాలనే ఈ సంస్థ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పరుచుకుంది. ఈ సంస్థ తరఫున ఒక పాఠశాల నడుపబడుతూంది. ఈ పాఠశాలను హైస్కూలుగా అనతి కాలంలో మార్చాలని శ్రీమతి సరళగారి భర్త సూర్యరావుగారు తదితర సభ్యులు కలిసి బిల్డింగ్ ఫండ్ పేరిట చందాలు వసూలు చేసి బేంక్ చేశారు. ప్రారంభించిన కొద్ది కాలంలోనే వారు స్వర్గస్థులవడం 'తెలుగు మహాజన సభ'కు గొడ్డలిపెట్టయినది.

కానీ ప్రయత్నం విఫలం కారాదు; కాకూడదు. అందుకే 'తెలుగు మహాజన సమాజం' ఒక సాంస్కృతిక శాఖను సభ్యులందరూ ఆరు నెలల క్రితం స్థాపించారు.

"ఈ శాఖను మీరెందుకు స్థాపించినట్లు?" అడిగాను.

"మా ఆశయాలు త్వరగా ఒక రూపానికి రావాలంటే, మన సాంప్రదాయాన్ని అనుసరించి సాంస్కృతిక కార్యక్రమాలు సభ్యులందరికీ వచ్చేట్లు చేయాలంటే ఈ శాఖ ప్రారంభించక తప్పలేదు. ఈ విధంగా కొంత ఫండ్ కలెక్ట్ చేసి, బిల్డింగ్ పూర్తి చేయాలని మా వుద్దేశ్యం. అంతే కాకుండా కళారంగానికి సంబంధించిన కళాకారులను సన్మానించడం కూడా మా వుద్దేశ్యాలలో మరొకటి." అన్నారామె.

కళావాహిని 29-9-7 న ప్రారంభించారు. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ చైర్మన్ పద్మశ్రీ యం. రామబ్రహ్మం గారిచే ప్రారంభోత్సవం చేయబడినది.... ఇంతవరకు శ్రీ పినపాటి వారి 'పాండవ ఉద్యోగ విజయాలు', శ్రీ జె వి. రమణమూర్తి 'కన్యాశుల్కం', 'ఏప్రిల్ ఫూల్' నాటకాలు శ్రీమతి చంద్రకళ 'భరతనాట్యం' ప్రదర్శింపబడినాయి. ఇవిగాక మరికొన్ని

చలనచిత్రాలు కూడా సభ్యులకు ప్రదర్శించి, బిల్డింగ్ ఫండ్‌కు మరికొంత ధనాన్ని సమకూర్చారు.

''మీ ప్రోగ్రాములు సాధారణంగా ఎప్పుడెప్పుడుంటాయి, సరళగారూ?''

''సాధారణంగా నెలకు రెండు ప్రోగ్రాములు వుంటాయి. ఒక నాటకం, ఒక సినిమా లేక లలిత సంగీత కచేరి, శాస్త్రీయ సంగీత కచేరీలు, ఇవిగాక కవిసమ్మేళనం, వెరైటీ ప్రోగ్రామ్స్ అరేంజ్ చేస్తాము'' అన్నారావిడ.


ఉగాది వేడుకలు అతి వైభవంగా జరిపారు కళావాహిని వారు అక్కడున్న ప్రతి వారిలో ఉత్సాహం కనుపించింది.... తెలుగు జాతి-జాతి అంతా ఒక పంచన చేరినట్లనిపించింది ఆ మూడు రోజులు.... 16, 17, 18 తేదులలో జరిపిన కార్యక్రమాలలో. ఈ ఉత్సవాలకు తమిళనాడు గవర్నర్ శ్రీ కె. కె. షా ప్రారంభోత్సవం చేశారు.

ఇంత పట్టుదలగా, ఎంతో శ్రమకోర్చి కృషి చేస్తున్నారంటే ప్రతి వారికీ ఆశ్చర్యం కలుగక తప్పదు.

''ఇందులో సాధక బాధకాలు చాలా ఉంటాయనుకుంటాను. దానికి తగ్గ బలగం వుందా?'' అనుమానంగా అడిగాను.

అందుకు సరళగారు నవ్వుతూ సమాధానం యిచ్చారు. ''ఎందుకు లేరండి. లేకుంటే యింత కార్యభారాన్ని ఒక్క-త్రాటిమీద ఎలా నడిపించగలం? కానీ, మా అందరికంటే ముందుగా చెప్పుకోదగినవ్యక్తి కళావాహిని చైర్మన్ శ్రీ బి. కృష్ణమూర్తిగారు. ఆయనే కళావాహిని జీవం పోశారు. ఈ రోజు కళావాహిని యింత సవ్యంగా నడుస్తుందంటే ఆయన కృషి. ఆయన పట్టుదల: ఆశీస్సులు ముఖ్యంగా వున్నాయి.

ప్రోగ్రాములు ఫిక్స్ చెయ్యటం దగ్గర నుంచి, పబ్లిసిటీ. మిగతా ఏర్పాట్లన్నీ చెయ్యటం రాత్రింబవళ్ళు కష్టపడి పని చేస్తున్న వారు.'' శ్రీయుతులు పాలగుమ్మి మోహనరావు, ఎ. పద్మనాభగుప్త, సుదర్శనబాబుగార్లు ఇంకా కొంతమంది సభ్యులు ముఖ్యంగా సహకరిస్తున్నారు. వారిలో ముఖ్యులు సమాజం సెక్రటరీ ఆనంద



వైణిక సార్వభౌమ శ్రీ చిట్టిబాబును కళావాహిని వారు ఉగాదినాడు ఘనంగా సన్మానించారు.



కూచిపూడి నాట్యాన్ని ప్రదర్శించిన కుమారి ఏ. వి. రాధ.


రావు, కోశాధికారి కె ఎస్. ఆర్. శాస్త్రి దుర్గా శ్రీధర్, యం. త్యాగరాజు. యం. డి. యస్. శాస్త్రి. ఎ. ఎస్. ఎన్.మూర్తి. జి కె నరసింహన్ (ఫొటోలు) గారలు నిర్విరామంగా సహకరిస్తున్నారు.

కళావాహినివారు ప్రోగ్రామ్స్ ఫిక్స్ చేయటంలో ఎంతోముందంజవేస్తున్నారు. దాదాపు మూడునెలల ప్రోగ్రామ్స్ ముందుగానే నిర్ణయిస్తారు. అప్పటికప్పుడు హడావిడిపడకుండా అనుకొన్న కార్యక్రమాన్ని నిర్విఘ్నంగా జయప్రదం చేస్తారు. ఏప్రిల్ మే. జూన్ నెలల్లో జరుగబోవు కార్యక్రమాలలో కొన్ని ముఖ్యాంశాలు శ్రీమతి సరళా సూర్యారావుగారు వివరించారు. అందులో బుర్రకథ: సామ్రాట్ శ్రీ బెనర్జీ గారిచే 'రాణీ రుద్రమదేవి' బుర్రకథ; రవిశంకర్ శిష్యులైన శ్రీ జనార్ధన్ గారి సితార్ కచేరి; 'బొబ్బిలి యుద్ధం నాటకం; శ్రీ జె. వి. రమణమూర్తిగా 'వాగ్దానం' నాటకం: శ్రీ కామేష్- రాజమణి బృందంవారి 'లైట్ మ్యూజిక్' వున్నాయి.

కళాత్మక భావాలతో, రాజకీయాలకు దూరంగా. తెలుగు భాషాభివృద్ధికి పాటుపడే కళావాహిని సభ్యులు అభినందనీయులు.

రాష్ట్రేతరంలో తెలిసిన 'తెలుగు మహాజన సభ' దాని సాంస్కృతిక శాఖ 'కళా వాహిని' దిన దినాభివృద్ధి చెందుతూ ఎంతోమంది కళాకారులను తగిన రీతిని సత్కరించి. స్వర్గస్థులైన శ్రీ పాలగుమ్మి సూర్యారావుగారి కోర్కె అనతికాలంలో నే నెరవేరాలనీ, సభ్యులందరూ అందుకు నిర్విరామంగా కృషి చేయాలని 'జ్యోతి' మనసారా కోరుకుంటుంది.

—లీలావతి రాఘవయ్య.



ఉగాదినాడు ప్రదర్శించిన 'గయోపాఖ్యానం'లో ఒక దృశ్యం.

ఆకలి శిఖరాలు

(గత సంచిక తరువాయి)

సీతని బలవంతపెట్టి నా వెంట తీసుకు వచ్చాను గానీ, తనకి చెప్పకుండా తీసుకువచ్చినందుకు గోపాలం ఏం రాద్ధాంతం చేస్తాడోనని నా గుండెల్లో బెదురుగానే వుంది.

సీత వచ్చిన రెండురోజులకి-గోపాలం ఆ రోజు మామూలుకంటే చాలాముందుగా ఆఫీసుకి వచ్చాడు. తను యింతవరకూ ఎప్పుడూ క్రింద ఆఫీసువదిలి పైభాగంలో నేను వుంటున్న గదుల్లోకి రాలేదు. ఆ రోజు కాస్త ఆలస్యంగా లేచిన నేను అప్పుడే కాఫీత్రాగి షేవ్ చేసుకుంటున్నాను. సూర్యం వంట గదిలో సర్దుతున్నాడు. ఇంతలో మెట్లమీద నుంచి గబగబా ఎవరోవస్తున్నట్టు చెప్పులు చప్పుడయింది. ఏదయినా అర్జెంట్ పని వుంటేతప్ప ఇంత పొద్దుటే ఎవరూ రారు. ఒకవేళ వచ్చినా క్రింద వేచివుండి కబురు చేస్తారు తప్ప పైకి రారు.

నేను సూర్యాన్ని కేకవేసి ఎవరో చూడమని చెప్పేలోపల గోపాలం గాలి దుమారంలా గదిలోకి దూసుకువచ్చాడు. అతని చూపుల్లో నిప్పులు కురుస్తున్నాయి. క్షణంపాటు అతన్ని గమనించిన నేను రెప్పపాటులో నన్ను నేను సర్దుకున్నాను. నవ్వులాటగా సంభాషణ మొదలుపెడ్తు న్నట్టు అన్నాను.

"ఓహోహో! ఎంభాగ్యం యీరోజు! ప్రొద్దుట లేస్తూనే తమరి దర్శనం చేసుకున్నాను. సూర్యం! గోపాలంగారు వచ్చారు. ఒక కప్పు మంచి కాఫీపట్రా" అని కేక వేశాను. గోపాలం నా ధోరణికి నిరసనగా తల ఎగరేశాడు. తర్వాత సూటిగా అడిగాడు.

"నువ్వు సీతావాళ్ళవూరు వెళ్ళావా?"

నేను ఆ మాట వినన్నట్టు కుర్చీ లాగి 'కూర్చో' అన్నాను. అతను కూర్చో

సీరియల్

లేదు. రెండోసారి రెట్టించినట్టుగా అడిగాడు.

"నువ్వు సీతావాళ్ళవూరు వెళ్ళావా?"

"వెళ్ళాను! నా పనిమీద!" నా అమాయకత్వం నటనగా నాకే స్పష్టంగా తెలుస్తోంది.

"సీతవాళ్ళ యింటికి నువ్వు వెళ్ళలేదా?"

"ఎందుకు వెళ్ళలేదు! పిల్లల్ని చూడడానికి వెళ్ళాను."

"సీతని నీ వెంట రమ్మనమని నువ్వు ప్రోద్బలం చేయలేదూ?"

"నేను చేసేవరకూ పిల్లలు ఆగలేదు. నేను వెళ్ళగానే మామయ్యా మమ్మల్ని మా నాన్నదగ్గరికి తీసుకువెళ్ళు అంటూ వెంటపడ్డారు. బాబు అసలే జ్వరంగా వున్నాడు. జ్వరం మత్తులో నన్ను చూసి నువ్వే అనుకుని బావురుమన్నాడు."

సూర్యం ఇంతలో కాఫీతెచ్చి అక్కడ పెట్టాడు.

"తీసుకో!" అన్నాను.

"నేనిప్పుడు కాఫీలకోసం, ఫలహారాలకోసం రాలేదు" విసురుగా అన్నాడు.

"పోట్లాటకోసం వచ్చావని తెలుసులే! కాఫీ తాగు. కాస్త బలం వస్తుంది, వేడి పుడుతుంది."

గోపాలం కళ్ళలో మళ్ళీ నిప్పులు కురిశాయి.

"నీ కంతా నవ్వులాటగా వుంది."

నేను ముఖం తిప్పుకొని అద్దంవైపు తిరిగి షేవ్ చేసుకోసాగాను. నాకు నవ్వులాటగా వుందిట! నేను లోలోపల ఎంత బాధపడుతున్నానో ఆ మూర్ఖుడికి ఎలా తెలుస్తుంది.

గోపాలం తీవ్రంగా అన్నాడు.

"అసలు నా సంగతి నీ కెందుకు! ఒకళ్ళ సంసారవిషయంలో జోక్యంకలగ చేసుకోడానికి నీకు సిగ్గు అనిపించడం లేదూ?"

చాలా బాధ కలిగించింది ఆ మాట! చాలా ఆగ్రహంకూడా తెప్పించింది! కానీ తమాయించుకున్నాను. జాగ్రత్తగా, ఎంతో ఏకాగ్రతతో షేవ్ చేసుకుంటూ, తాపీగా అన్నాను.

"సిగ్గెందుకు గోపాలం? నేనూ నీలాటి మగాడినే! మనకు సిగ్గేమిటి? కట్టుకున్న భార్యని ఏడిపించగలం! కన్న పిల్లల్ని వుసురుపెట్టగలం! మన స్వార్థం కోసం మనం ఏదయినా చేయగలం! మగధీరులం కదా! మనం ఏంచేసినా చెల్లుతుంది! కట్టుకున్నవాళ్ళు - కన్నవాళ్ళు కిమ్మనకుండా భరిస్తారు సంఘం చూసీ చూడనట్టు వూరుకుంటుంది. మనకి ఎదురేమిటి?"

గోపాలం ముఖం ఎర్రబడింది. కానీ అంతలోనే చురుగ్గా అడిగాడు.

యద్దనపూడి సులోచనారాణి

''అయితే సీతని తీసుకురావడంలో నీ స్వార్థం వుందంటావు!''

ఈ విషబాణానికి కూడాతట్టుకున్నాను. రెట్టింపు చురుగ్గా జవాబు చెప్పాను.

"ఎందుకు లేదు! తప్పకుండా వుంది. సీత నా స్నేహితుడి భార్య! ఆమె కష్ట సుఖాల్లో ఆదుకోవాల్సిన బాధ్యత నాకు నూటికీనూరుపాళ్ళూవుంది.''

''అంటే? నా ఇష్టంలేకుండా ఆవిడ నా యింట్లో వుండగలదనా నీఉద్దేశ్యం?''

''ఆ యిల్లు పూర్తిగా నీ ఇల్లుకాదని, ఆ ఇంట్లో వుండటానికి నీ కెలాంటి అధికారం వుందో సీతకికూడా అంత అధికారం వుందని నువ్వు తెలుసుకోకపోతే నువ్వు పొరబడ్తున్నావన్న మాటే!''

'ఆవిడని నాకు ఎదురుతిరగమని నేర్పుతున్నావన్న మాటేగా?''

''అంతకంటే గత్యంతరం లేదుమరి. శాంతి పరిచయంతో కైపెక్కివున్న నిన్ను ఆ నిషానుంచి దింపి సంసారం చక్కబరచుకోవడం సీత చేయాల్సినపని! పిల్లలకోసం అయినా జాగ్రత్తపడక తప్పదు మరి. గోపాలం! రోజులు మారి నాయి! మగవాడిని కదా అని అహంకారంతో, స్వార్థంతో ప్రవర్తిస్తే యిదివరకులా చెల్లుబాటు కాదు. అనవసరంగా శృంగభంగం అవుతుంది. పెళ్లంటూ చేసుకున్న తర్వాత ఆ సంసారంపట్ల ఆడదాని కెంత బాధ్యతవుందో, మగాడికీ అంత వుండాలి. ఏది జరిగినా నా ఖర్మకే అనుకుని సరిపెట్టుకునే ఇదివరకటి తరం లాటివాళ్ళు కాదు యిప్పటి ఆడపిల్లలు. మనం నిజమైన మగ ధీరులం అయితే ఒకళ్ళ నీత వేలుపెట్టి చూపించుకునే పనులు చేయకూడదు!''

''నీ వాగుడు నాకు తెలియటం లేదు కాదుగా! అసలు నీ దగ్గరకి రావడం నాదే పొరపాటు'' గోపాలం విసురుగా వెళ్ళి పోయాడు. "గోపాలం, గోపాలం' అని నేను వెనకనుంచి పిలుస్తున్నా నిలిపించు కోలేదు. అక్కడ పెట్టిన కాఫీ తాగనేలేదు ఒకప్పుడు ఎంత ఆప్యాయులుగా వుండే వాళ్ళం! ఒక్కరోజు ఒకరిని ఒకరు చూసుకోకపోతే వుండలేక పోయేవాళ్ళం, ఈ శాంతి ఎక్కడ నుంచి వచ్చింది! అతని సంసారంలో నిప్పులు పోసింది! మా స్నేహంలో చిచ్చుపెట్టింది! గోపాలం మామూలు మనిషి అవుతాడా? అతని సంసారం మళ్ళీ కళకళలాడుతుందా! ఇవే

జరిగిన కథ

డబ్బు పంపడం లేదని మా బాబాయి చాలా కోపంగా ఉత్తరాలు వ్రాసేవాడు. డబ్బు పంపేందుకు ఉద్యోగమే లేదని తెలీదు ఆయనకు. ఓ ఇంటర్వ్యూలో గోపాలంతో పరిచయం ఏర్పడింది. ఆతని సుస్త్రీకారణంగా నేను గేటుకీపరుగా వెళ్ళి అనుకోకుండా పాత స్నేహితురాలు శాంతిని చూశాను. ఒక్కసారి మనసంతా ఎలాగో అయిపోయింది.

తర్వాత జ్వాలాముఖిలో చేరి దాని అభివృద్ధికి పాటుపడి, పరిస్థితుల ప్రాబల్యం వల్ల దాని యజమానిని అయ్యాను. శాంతి వాళ్ళ ఫ్యాక్టరీలో మేనేజరుగా చేరమంటే, నిరాకరించి, అది గోపాలాని కిచ్చాను. సుభద్రమ్మగారు తన మరణించిన కొడుకు పోలికలు నాలో ఉన్నాయని అన్నారు ఉద్యోగంలో చేరాక ఆతనిలో వచ్చినమార్పుకు శాంతి కారణంఅని తెలిసి అతనిని హెచ్చరించాను.

పత్రికపనిపై అనుకోకుండా సత్యనుకూడా తీసుకుని భిల్లుజాతుల గ్రామం వెళ్ళి అక్కడ కోటను చూచివచ్చాము కోటదగ్గర వర్షంలో సత్యతో చాలాదగ్గరగా ప్రవర్తించాను. తరువాత నెలరోజులు కనబడకపోతే ఎందకో తెలీకుండానే చాలా బాధపడ్డాను. కుసుమ విషయంలో సుభద్రమ్మగారితో చాలా కరకుగా మాట్లాడవలసి వచ్చింది. అక్కడేవున్న సత్య ముభావంగా, అదోలా ప్రవర్తించింది. నా మీద అనుమానంతో సత్య మరో కొత్త అకౌంటెంటును పంపింది. ఎవరో అని తలెత్తి చూస్తే ఎదురుగా భారంగా గోపాలం. అతనిప్రవర్తన వక్రమార్గం పట్టింది క్రమంగా, సీత పిల్లలతో పుట్టింటికి వెళ్ళింది. నచ్చ జెప్పడంతో తిరిగి వచ్చింది.

నాకు పెద్ద ప్రశ్నార్థకాలు అయిపోయి నాయి.

* • •

గోపాలాన్ని వాదనతో బెదిరించినా. అతనికి నిజంగా యిష్టం కాకపోతే సీత ఆ ఇంట్లో వుండడం కష్టమేనన్న సంగతి నాకు తెలుసు. ప్రతి రోజూ గోపాలం ఆఫీసులో నాఎదుట ఉంటున్నసమయంలో సూర్యాన్ని బజారుకి పంపినట్టు పంపి సీత యింటికి వెళ్ళి సంగతులు తెలుసుకుని రమ్మన మనేవాడిని. గోపాలం యింట్లో డబ్బు యిస్తాడన్న ఆశ నా కెలాగూలేదు. నేను సూర్యంచేతికి కొంత డబ్బు ఇచ్చి పంపాను. కానీ సీత తీసుకోలేదు. తిప్పి పంపేసింది, సీత చాలా నీరసంగా. బాధ పడుతున్నట్టుగావుందని సూర్యంచెప్పాడు.

మర్నాడు చీటివ్రాసి పైకం యిచ్చి పంపాను, వుత్తరంలో ఇలా వ్రాశాను:

సీతా!

నువ్వు నన్ను చాలా బాధపెడ్తున్నావు.



నేను మీ యింటికి రావటానికి వీలుగాని పరిస్థితులు తెచ్చాడు గోపాలం. నువ్వూ పిల్లలు వస్తుంటే అంతకంతకీ నరక యాతన నా కింకోటి లేదు. యీ డబ్బు తీసుకో, యీ రోజుకూడా తిరక్కొడితే నేను స్వయంగా రావాల్సి వస్తుంది.

రవి.

సీత ఆరోజు డబ్బు తిప్పి పంపలేదు.

ఆ మర్నాడు 12 గంటల వేళ, నేను ఆఫీసు గదిలో కూర్చుని మేటర్ కరెక్టు చేసుకుంటున్నాను.

గోపాలం లోపలికి వచ్చాడు. వస్తూనే ఒక కాగితం చూపిస్తూ,

"నువ్వు నా గుప్పిట్లో చిక్కావు?" అన్నాడు.

"నేనేం రాజకుమారిని కాదు. నా ప్రాణం కాగితాల్లోనూ, చిలకల్లోనూ ఉండటానికి." అన్నాను నిర్లక్ష్యంగా.

"యిదేమిటో తెలుసా?"

"నువ్వు చెప్పందే నాకెలా తెలుస్తుంది?"

గోపాలం చదివి వినిపించాడు. 'సీతకి- నువ్వు నన్ను చాలా బాధపెడ్తున్నావు-

ఆగి నా ముఖంవైపు చూసాడు. నేను తొణకలేదు. మరింత శ్రద్ధగా చేతుల్లో



వున్న కాగితాలూ చూస్తూ తప్పులు దిద్ద సాగాను. గోపాలంసాంతం చదవబోయాడు నేను ఆపు చేశాను. "నీ రెండు కంత్రము అది నేను సీతకి వ్రాసిన వుత్తరం నాకు తెలిపిందేగా:" అన్నాను.

"ఈ వుత్తరం సుభద్రమ్మగారికి చూపిస్తే ఏమౌతుందో తెలుసా?"

"తెలియను బహుశా నా వుద్యోగం పోతుందేమో!"

"వుత్తరం ఆధారంగా చేసుకుని నేను సీతని కోర్టుకి యీడిస్తే? డైవోర్స్ యిస్తే?"

"నేనేం ఆశ్చర్యపడను. మనిషి పతనం వైపు దిగితే ఎంత నికృష్టపు లోతులకి జారి పోతాడో నువ్వొక ఉదాహరణ అనుకుంటాను."

గోపాలం తీవ్రంగా అన్నాడు. "ఇదుగో రవీ! యిప్పుడే చెబుతున్నాను నేను వద్దనుకున్న సంసారం నా చేత నువ్వు చేయించలేవు. నేను తెంచుకోవా లనుకున్న గుదిబండ బలవంతంగా నా మెడకి ముడి వెయ్యలేవు నామాట విని నన్ను వదిలేసి నీ పని నువ్వు చూసుకుంటే చాలా మంచిది. ఆఖరిసారిగా చెబుతున్నాను. స్నేహం విషయానికి వస్తే నేను ఎంత ఆత్మీయుడినో, విరోధానికి వస్తే నేనంత రాక్షసుడిని! అనవసరంగా నాతో కయ్యానికి రాకండి ప్లీజ్."

గోపాలం వెళ్ళిపోయిన తర్వాత నా పని సాగలేదు. ముందున్న కాగితాలు మీద నా దృష్టి నిలవలేదు. చేతుల్లో పెన్నుని అటూయిటూ తిప్పుతూ, చాలా సేపు పరధ్యానంగా అలాగే కూర్చుండి పోయాను. శాంతి కబంధ హస్తాల నుండి గోపాలాన్ని రక్షించటం ఎలాగ అన్నదే నాకు తీరని వేదన అయిపోయింది.

గోపాలానికి నాకూ యీఘర్షణ జరిగిన తర్వాత 4.5 రోజులకి శాంతి భర్త హృద్రోగంతో మరణించాడనే వార్తవిని నిశ్చేష్టుడిని అయాను. యీ మాట విన

గానే నా నవనాడులూ కృంగి పోయినట్టయింది. గోపాలం సంసారం విషయంలో నా కున్న ఒక్క ఆశా యీ విధంగా ఆరిపోయింది.

సుభద్రమ్మగారు నన్ను రమ్మనమని కబురుచేసి నన్ను వెంట తీసుకుని శాంతి యింటికి వెళ్ళారు. మేం వెళ్ళేసరికి అప్పటికే అక్కడ సత్య. భాస్కరం. గోపాలం అందరూ వున్నారు. మమ్మల్ని చూడగానే శాంతి ఏడ్చిన తీరు వర్ణనాతీతమైంది సుభద్రమ్మగారి చేతుల్లో వాలి మూర్ఛపోయినప్పుడు అందరూ సానుభూతితో కళ్ళ నీళ్ళు పెట్టుకున్నారు. కాని నాకు ఏమీ అనిపించలేదు. నా కెందుకో శాంత ప్రదర్శిస్తున్న దుఃఖం అంతా నటనగానూ, ఎదుటవారి ఆత్మీయతని గేలంవేసి లాగే యుక్తిగానూ కనిపించింది. సత్య ముఖం వాడిపోయి అలసటగా వుంది. ఎవరికి ఏ కష్టం వచ్చినా చూసి భరించలేని సుకుమారమైన హృదయంగల సత్య భవిష్యత్తులో డాక్టర్‌గా ఏం నిలబడ గలదో నాకు సందేహమే.

నేను అక్కడ ఎక్కువసేపు వుండలేక పోయాను నేను అక్కడ నుంచి సరాసరి సీత దగ్గరకే వెళ్ళాను. పిల్లలు స్కూలుకి వెళ్ళారు. ఇల్లంతా స్మశాన నిశ్శబ్దంలా వుంది. సీత ముందు గదిలో కూర్చొని జాకెట్ బట్టలు కత్తిరిస్తోంది.

చిన్నప్పటినుండీ బావ తుందను కున్న పెళ్ళి చిన్నకారణంవల్ల తప్పిపోయింది.

ఆమె అతన్ని ప్రేమించింది.

అతనూ ఆమెను ప్రేమించాడు.

కానీ. అనారోగ్యం కారణంగా అతనితో వివాహము జరుగలేదు అదే అనారోగ్యం కారణంగా పేరొకనితో వివాహం జరిగింది.

ఈ తారుమారుకి ఒక మాతృహృదయం పెల్లుబికాగానే—

తిరిగి ప్రియుడ్ని కోరుకుని చేరుకోబోయిందామె. ఇదే ధర్మమనీ —ప్రస్తుత వివాహ ధర్మం అధర్మమనీ తీర్పు చెప్పింది.

ప్రేమ గుడ్డిదా? ఏమో ??

ఇదిజూన్ సంచిక నుండి ధారావాహికంగా ప్రచురింపబడే

మరో ప్రేమకథ

రచన: గణేష్ పాత్రో.

"యీ పని ఎప్పటి నుంచి మొదలు పెట్టావు సీతా?" అన్నాను.

"నాలుగైదు రోజుల నుంచి బొత్తిగా పొద్దు పోవడం లేదు"

సిగ్గు పడుతున్నట్టుగా చప్పున గబగబా అవన్నీ సర్దేసింది. నేనక్కడ వున్న కుర్చీలో కూర్చొన్నాను. కొద్దిసేపు తటపటాయించి చివరకు అన్నాను. "శాంతి భర్త పోయాట్ట తెలుసా?"

"విన్నాను డ్రైవరు నిన్న మా యింటికే వచ్చాడు". ఆ మాటలు అంటున్నప్పటి సీత ముఖంలో నిండుకున్న దైన్యం నిస్పృహ చూసే సరికి నా గుండెలు కలిచి నట్టయింది.

"సీతా. యీ రోజు నీ దగ్గర ఒక వాగ్దానం తీసుకోటానికి వచ్చాను"

"ఏమిటది?" నిరాసక్తిగ అడిగింది.


"గోపాలం ఎలాగైనా మారనీ! ఏ విధంగానైనా ప్రవర్తించనీ! నువ్వు మాత్రం యీ యిల్లు వదలద్దు యిది నీకు బాధని తెలుసు కానీ పిల్లల భవిష్యత్ దృష్టిలో పెట్టుకునైనా స వ్వనహావం వహించాలి."

సీత కళ్ళలో గిఱ్ఱున నీళ్ళు తిరిగాయి "వాళ్ళకోసం కాకపోతే నేను ఏ నాడో యీ గుక్కెడు ప్రాణం వదలేదాన్ని"

"నువ్వు అలా నిరాశ పడటటం కూడా నాకు నచ్చటం లేదు. నీ జీవితం ఒక్క గోపాలం కోసమేనా? నీకు నీకుగా ఏం లేదా? పోనీ అలాగే అతని కోసమే అనుకుందాం యిన్ని సంవత్సరాలు కేవలం అతని కోసమే అన్నట్లుగా అతనికి అన్నం వండి పెడుతూ. యిల్లుచూస్తూ బ్రతికావుగా! ఆ కృతజ్ఞత కానీ. అనురాగం కానీ అతని కేమైనా వుందా! ఆలుమగలు యిద్దరూ జీవితం ఒకరి కోసమే యింకోరు అన్నట్టు బ్రతకటంలో స్వర్గం వుంది. కాదనను కానీ భార్యా భర్తలు యిద్దరిలో ఒకమనిషి యీస్వర్గం, లక్ష్యం కానట్టు కాలదన్నినప్పుడు యింకో వ్యక్తి నిస్పృహ చెందకూడదు. రోషం తెచ్చుకోవాలి! నువ్వులేక పోయినా నేను బ్రతకగలను అనే ధీమాతో ప్రవర్తించి అవతల వాళ్ళకి బుద్ధివచ్చేలా చేయాలి. నీకు యిద్దరు పిల్లలు వున్నారు తండ్రిగా గోపాలం బాధ్యత తెంపేసుకున్నాడు. తల్లిగా నువ్వు తెగ్గొట్టుకోగలవా? కష్టమో నిష్ఠూరమో వాళ్ళని పెంచి పెద్ద చేయాలిగా!"

"అందుకేగా యీ మోడులా మొండి బ్రతకటం"

"యింకోటి కూడా చెప్పటానికి వచ్చాను. నీకు కుట్టటం బాగా వచ్చుకదా? నాకు తెలిసిన రెడీమేడ్ షాపు వుంది నేను వాళ్ళతో మాట్లాడతాను. నెలకి యింత అని యిచ్చే ఏర్పాటు చేస్తాను. ఆవిధంగా అయితే నీకు కాలక్షేపమూ వుంటుంది.



నీ కాళ్ళ మీద నువ్వు బ్రతుకు తున్నావనే ధైర్యమూ కలుగుతుంది.''

సీత సమాధానం చెప్పలేదు. నేను వెళ్ళటానికి లేస్తూ అన్నాను.

''దిగులు పడకు సీత! నువ్వు యీ కష్ట సమయంలో ఒంటరి దానివి కాదు. స్నేహితుడిగా, సోదరుడిగా, నా అండ నీకు ఎప్పుడూ వుంటుంది. నువ్వు కాస్త ధైర్యంగా వుండాలి. సహనంతో ప్రవర్తించాలి. ఎప్పటికైనా మంచి రోజు మళ్ళీ రాక పోతుందా అనే ఆశతో వుండు యీ బాధలేవి నిన్ను అంతగా కష్టపెట్ట లేవు. చాలామంది తమకి వచ్చిన బాధల కంటే వాటిని గంపంతలుగా వూహించు కొని సగం యాతనకి గురిఅయి హైరాన పడ్తారు. నేను వస్తాను. నీ కెప్పుడు అవసరం అయినా నాకు ఫోన్ చెయ్యి లేకపోతే కబురు చేయి సీత తప్పకుండా ఆ విధంగా చేసేలా వాగ్దానం తీసుకుని వచ్చాను.

(సశేషము)

కబుర్లు

చలసాని ప్రసాదరావు

ఈ ప్రపంచా న్నంతటినీ అయ్యరు గారి మసాలా దోశెలా మడతపెట్టి అందులో రష్యాని నాయరుగారి చట్నీలా నంజుకుంటూ భోంచెయ్యాలని ప్లానులు వేసే రోజుల్లో హిట్లరుకు దేశదేశాల్లోనూ చూపి రమ్మంటే కాల్చి, బూడిదచేసి పట్టు కొచ్చే పంచమాంగదళా లుండేవి. వాటిని చూసుకొని హిట్లర్ పన్నెండు కోట్లు త్రిప్పించి దుంప దెంపుతాననే అగ్ని హోత్రావధాన్లులా పన్నెండు రోజులలో ప్రపంచాన్ని పాదాక్రాంతం చేసుకోగల నని మురిసిపోతుండేవాడు.

ఇలా ఉండగా ఆ జర్మన్ అగ్ని హోత్రావధాన్‌లకి ఓ అర్ధరాత్రివేళ గొప్ప అనుమానం తగిలింది. "విదేశాల్లో మన గూఢచారుల పప్పు బాగానే ఉడుకుతోంది. సరే! మరి స్వదేశంలో ఎలా ఉందీ? ప్రజ లంతా ప్రభుభక్తి పరాయణులై రాత్రిం బవళ్ళూ హిట్లరాష్టకం పఠిస్తూ, సాంప్ర దాయబద్ధులై ఉన్నారా? లేదా?" అని.

ఎంతైనా హిట్లర్ కార్యశూరుడు గదండీ! అనుకని తక్షణం ఓ డజన్ కార్డుముక్కల్ని జేబులో వేసుకుని, కాశీ మజిలీ కథల్లో ముసలి రాజులా మారు వేషం వేసుకుని, [illegible] నాలుగు దిక్కులకూ వెళ్ళి ఆ కార్డులమీద ఏమేమో వ్రాసి రెండో కంటివాడికి తెలీకుండా వాటిని ఓ డజను కొంపల్లో పడేసివచ్చి సుష్టుగా ఓ పాతపందిని తిని అరబుడ్డీ సేవించి హాయిగా నిద్రపోయాట్ట.

తెల్లారే లేచి పళ్ళు తోముకోకుండానే ఓ పెగ్గు సేవించి, గూఢచారి శాఖాధ్యక్షు నికి కబురు చేద్దా మనుకుంటూండగా— సదరు పెద్దమనిషే స్వయంగా విచ్చేసి ఓ డజన్ కార్డుల్ని హిట్లరుముందుంచా డట. ఆ కార్డులమీద "హిట్లర్ జాత్యహం కారి. హిట్లర్ పిచ్చికుక్క. హిట్లర్‌కు బుద్ధిలేదు. హిట్లర్ యుద్ధోన్మాది. హిట్లర్ నియంత. హిట్లర్ నశించాలి" అంటూ ఓ డజన్‌రకాల నినాదాలు అందంగా వ్రాసిఉన్నాయట.

ఏమీ తెలియనివానిలా హిట్లర్ ఆ కార్డులన్నీ శ్రద్ధగా చదివి, మన రౌడీలకు రౌడీ సినిమాలో విలన్‌లా కాసేపు చిందులు తొక్కి— "మన రాజధానిలోనే ఇంత అరాచకమా? ఈ పని చేసిన దేశ ద్రోహి ఎవడో కనుక్కున్నావా? వాడిని పట్టుకొని నూనె గానుగలో వేయించావా? లేదా!" అని హూంకరించగా, ఆ గూఢ చారి శాఖాధ్యక్షుడుగారు ఓ శాల్యూట్ కొట్టి అటెన్షన్‌లో నిలబడి "యస్, సర్,

కనుక్కున్నావు! ఆ దేశద్రోహి ఎవరో గాదు తమరే!'' అన్నాట్ట.

ఈసారి హిట్లర్ హోత్రావధాన్ల తెలివితేటలకు ఆశ్చర్యపడ్డ రామప్పంతుల్లా పోజుపెట్టి 'శభాష్! కాపీ. మనలో మాట శిష్యా! ఎలా కనుక్కోగలిగావు?'' అని అడిగ్గా.........

''అదేమంత ఘనకార్యం గురూ. తమర్ని గురించిన నిజాల్ని ఇంతసూటిగా, నిష్కర్షగా. నిజాయితీగా చెప్పగల దమ్ములు మీకుగాక మరెవరి కున్నాయి!'' అని సెలవిచ్చాడట ఆ గూఢచారి శాఖాధ్యక్షుడు.

''ఆ తర్వాత అతగాడి గతేమయిందో గానీ, మొత్తంమీద గొప్పవాళ్ళ గొప్పదనాన్ని ఆ గొప్పవాళ్ళు మాత్రమే గిరీశంలా సూటిగా చెప్పుకోగల రనేది మాత్రం స్పష్టం. పూనా డక్కన్ కాలేజీలో నేను లెక్చరులిచ్చే రోజులలో'' అంటూ గిరీశం చెప్పుకోలేదా!

ఇలాంటి తాజా హిట్లర్-కమ్-గిరీశం కథొకటి ఈ మధ్య పత్రికల్లో పడింది. అయితే ఈ గిరీశం జర్మనీవాడు కాదు. కలియుగ వైకుంఠమైన హాలీవుడ్ నివాసి.

క్లియోపాత్రా ముక్కు ఇంకాస్త పొడగ్గానో, లేక పొట్టిగానో ఉంటే ప్రపంచ చరిత్రే మరోలా వుండేదని ఆ రాణీ ప్రేమపురాణాలు, రాజకీయ క్రీడలూ మాత్రమే చరిత్ర అనుకునే మోడరన్ యూరోపియన్ రాసుర్లు కొందరు లావాటి హిస్టరీ తలగడాలా రాయగా మనం భక్తి ప్రపత్తులతో పారాయణం చేస్తున్నాం గదా! ఆ క్లియోపాత్రా పతకటింటి పురాణాన్ని హాలీవుడ్ కళాకారులు కళ్ళు చెదిరేలా, బుర్ర చెదిరేలా సిన్మాగా తీశారు. అందులో హీరోయిన్‌గా వేసిన లిజ్ టేలర్‌కు ఘనఘోరంతరాలా అదిరిపోయేలా పబ్లిసిటీ ఇచ్చి, బ్రహ్మరథం పట్టారు హాలీవుడ్ సినీ బేహార్లు మన మార్వాడీల్లా అర్థదాక్షులు కారు. వాళ్ళది చాలా నాజూకైన హై క్లాస్ బిజినెస్. ఎలాంటి ప్రేక్షకచేపలకూ, ఎలాంటి విమర్శక సొరచేపలకూ ఎలాంటి పబ్లిసిటీ గాలాలు వేయాలో వాళ్ళకు బాగా తెలుసు. ఇత్తడిముక్కను తెచ్చి తమ పబ్లిసిటీ హంగామాతో దాన్ని బంగారం కన్నా రెట్టింపు ధరకు అమ్మేయగల ఘనులు వాళ్ళు.

శత్రాజాలూ, పంచ రత్నాల కథలూ తెలుగు దేశంలోనేగాదు హాలీవుడ్‌లోనూ ఉన్నారు. పోతే ఇక్కడ పీకీకట్టకో పంచరత్నం, చిట్టిముక్కకో స్తోత్రం రాస్తే ఇక్కడ పెగ్గులూ, పిసాలూ, పోర్క్‌కూ ఆశపడి రాసారంతే. ఈ క్లియోపాత్రా ప్రొడ్యూసర్‌గారు అలాంటి మహాకవుల్ని ఓ మందని పోగుచేసి తన సిన్మా హీరోయిన్ లిజ్ టేలరమ్మగారి తలకాయ మీది పిగ్గు గిరజాలవుంచి కాలి గోళ్ళకు వేసిన రంగుదాకా గల అన్ని అవయవముల మీదా పంచ రత్నాలు రాయించి, వాటిని పంచరంగుల్లో అచ్చుగుద్దించి ప్రపంచాన్ని ఊదరగొట్టి పారేసి, అంతటి మహానటి నటించిన తన మహత్తర చిత్రాన్ని చూడమని అప్పీలు చేసుకున్నాడు.

దాంతో ఆసిన్మా సంగతేమోగాని ఈ టేలరమ్మగారు మాత్రం నిజంగానే మహానటిగా పేరు పొంది అయిపోయి అవిడ

సంపాదన అమెరికా వాడి అపోలో కన్నా ముందే చంద్ర మండలం దాకా వెళ్ళి తిష్ట వేసింది. ఆసినిమాలో హీరోగా వేసిన రిచర్డు బర్టన్‌ను మళ్ళీ పెళ్ళాడటం. ఇదరూ కలిసి కోట్లకు పడగలెత్తి గోడ పుల్లు చాలక ఇబ్బంది పడటం. అన్నీ హిట్లర్ మెరుపు దాడిలా చకచకా జరిగిపోయాయి. అప్పట్నించీ వాళ్లు తుమ్మినా, దగ్గినా అదో గొప్ప న్యూస్ అయిపోయింది.

ఇదిలా ఉండగా ఈ మధ్య ఆ పేలరమ్మ నలభయ్యోదో, ఏభయ్యోదో పుట్టిన రోజువస్తే ఆనాడు బర్టన్ సాబ్ భూదేవంత అరుగూ, ఆకాశమంత షామియానా వేయించి ఘనమైన విందుచేసి. మన బీడీ ఛత్రాజుల చుట్టపీక కవుల సమక్షంలో జేగేయమానంగా వెలిగిపోయే ఓ వజ్రాలు నెక్లెస్‌ను ప్రేమోపహారంగా లిజ్ టేలర్ మెళ్ళోవేసి ధన్యుడయాడట. దాని ఖరీదు నలభై కోట్లా? అరవై కోట్లా? అని ఎవరెంత ప్రశ్నించినా చెప్పలేదట.

సంగతేమంటే ఆనెక్లెస్ ప్రస్తుతం ఆగ్రాలో తాజ్‌మహల్లో సుఖంగా పవ్వళించి ఉన్న ముంతాజ్‌మహల్‌కు షాజహాన్ ప్రేమతో చేయించి పెట్టినదట. మన బర్టనుడు ప్రపంచంలోని వజ్రాల వ్యాపారుల్నందర్నీ గాలించి దాన్ని సంపాదించాడట. ఆహా! అమర ప్రేమికుడండీ ఆ పెరిష్టు బాబుకి.

ఆ పిడంలోనే సదరు ఆలీవుడ్డు బాబుగారు పెగ్గు కవులు పీపా ఛత్రాజుల సమక్షంలో మరో గొప్ప విషయాన్ని కూడా మన గిరీశం స్టైలులో బయటపెట్టాడు. ఏమంటే ఆయన నారిసలు తన హృదయరాణికి పుట్టింరోజు కానుకగా తాజ్‌మహల్‌ను కొనేసి బహూకరిద్దామనుకున్నాడట. దేశాన్నే తాకట్టు పెట్టగల ఘనులున్న చోట అదేమంత కష్టం కాదుగానీ ఆ తాజ్‌మహల్ని అక్కడ్నించి ఊడబీకి ఆలీవుడ్డు దాకా మోసుకురాగల అభినవ హనుమంతుడు దొరక్క ఊరుకున్నాట్ట. ఆ విధంగా హిట్లర్‌కు స్టాలిన్ గ్రాడ్‌లో జరిగి నట్టుగా జ్ఞానోదయమై ఈ నెక్లెస్‌తో సరిపెట్టుకున్నాట్ట.

ఇది చదివి మీరు ఆశ్చర్య పడనక్కరేదు ఆగ్రహం అంతకన్నా అనవసరం ''డబ్బుంటే చాలా! కూటికి పేదలమైతే మాత్రం కులానికి—శీలానికి కూడా పేదలమేనా?'' అని వాపోవాయేడు అభ్యుదయ కవుల కథల్లోని బీద హీరోయిన్లా పోజులు పెట్టకండి. అది మరీ ఓల్డు ఫ్యాషన్.

వెనకటికో ఆలీవుడ్డు తార బొంబాయి వస్తే విమానాశ్రయంలో మన బీడీకవులూ, చుట్టపీకెల ఛత్రాజులూ గుంపులుగా ఎగబడ్డారట. ఆవిడను కాస్త ఆ కూలింగ్‌గ్లాసెస్ తీసేయమంటే ''బోరా'' అంటూ హూంకరించిందిగానీ తీయలేదట. ఆ సంగతి చెప్పుకొని ఏడ్చారు వీళ్ళంతా తమ పత్రికల్లో. అప్పుడు మరి ఆవిడ ముఖం చూసేవాళ్ళు జన్మతరించిపోతుందనుకునే బీడీ ముక్క మేధావులూ, భూతాల స్వర్గం అమెరికాలో అయిదురోజులు చదివినా మహాజ్ఞానులమయిపోతామనుకొనే ఎమ్మేబుద్ధాయిలూ కలియుగ కాశీ అమెరికా దర్శిస్తే బొందితో కైలాసం పోవచ్చుననుకునే ఆధునిక సూటుధార్లూ ఉన్నప్పుడు మనం ఇలాంటివి చదివి ఏడ్చి లాభంలేదు.

యథా ప్రజా! తథా రాజా!

జ్యోతి

ఎన్నిక



నిభాష్యం రాజేశ్వరరావు

ఉవ్వెత్తున లేచి పరుగు పరుగున ఒడ్డుకు వచ్చిన కెరటం తెల్లని నురుగును మిగిల్చిలోనికి వెళ్ళిపోయింది. దాని తరువాత మళ్ళీ మరొకటి....ఇంకొకటి.... వరుసగ వచ్చి ఒడ్డును తడిపి లోనికి వెళ్ళిపోతున్నాయి.

'సమస్యలు కెరటాల్లాగే వస్తూంటాయ్! పోతూంటాయ్! ఎంత గడుద యినా. ఏ సమస్యా మనిషిని అట్టేకాలం అంటి పెట్టుకొని ఉండదు. ఇప్పుడు తనకు వచ్చిన సమస్య క్లిష్టమయినదే! ఈ నింద తన మీదనుండి పోయే దెప్పుడో?'.... ఆలోచిస్తున్నాడు శర్మ.

'ఏదో చెప్పాలని ఇటులాక్కొచ్చావు ఏమిటదీ?' సిగరెట్టు ముట్టిస్తూ అడిగేడు విశ్వం

చల్లనిగాలి సముద్రం మీద నుంచి

సుడులు తిరుగుతూవచ్చి ఒడలు తాకి పుల కింతలు కలుగ జేస్తోంది. సంధ్యారాగంతో ప్రకృతి శోభాయమానంగా ఉంది. హాయి గొలిపే ఈ సమయంలో వుల్లాసంగా వుండక శర్మ ఇంత మందకొడిగా ఎందుకున్నాడో, విశ్వానికి అంతుబట్టలేదు. ఎలాటి సమస్యలనయినా అతి తేలికగా నవ్వు ముఖంతో స్వీకరించే శర్మ ప్రవ ర్తన, తీరు ఈ దినం కాస్త వింతగానే కన్పించింది. అందుకే విశ్వానికి అసలు సంగతి తెలుసుకోవాలన్న ఆతృత అధిక మయింది. మళ్ళీ అడిగేడు. ' నీ సమస్య ఏమిటో చెప్పు?''

''చెబుతాను.... మా రూంమేటు కృష్ణ తెలుసును కదూ?''

''ఎవరు? మీ పెద్దనాన్నగారబ్బాయా?''

''అవును! వాడే! పెద్దనింద ఒకటి తెచ్చి నానెత్తి మీద పడేశాడు. నా మాట నమ్మక అనవసరంగా నా మీదకక్ష పెంచు కున్నాడు. ఆ కక్షతో మా ఇద్దరి మధ్యా ప్రతిక్షణాన్నీ ఒక భయంకరమైన యుగంగా మారుస్తున్నాడు! రూముకు వెళ్లాలంటేనే భయంగా ఉంది!''

"నీతో వచ్చిన చిక్కేయిది!'' విశ్వం విసుక్కున్నాడు ''అసలు సంగతి ఏమిటో చెప్పక ఈ గొడవంతా ఎందుకు?''

''కంగారు పడకుమరి .... విషయ మంతా సవిస్తరంగా చెప్తే కాని నీకు అర్థం కాదు! మా కోమలి లేదూ? ఎవరు? మా మరదలు.... ప్రస్తుతం కాకినాడలో వుందిలే! ఆమె తరచు కృష్ణకి ఉత్తరాలు రాస్తూంటుంది. ఆమె రాయక పోయినా వీడి ఉత్తరాల ప్రవాహానికి మాత్రం అంతుండదు. కృష్ణ ఎంత దురుసు మనిషి అయినా వాడిలో ఒక సుగుణం వుంది! ఏ విషయాన్నీ మనసులో దాచుకోలేడు! కోమలి వ్రాసే వుత్తరాలు కొంతకొంత భాగాలు మడచి నాకు చూపించేవాడు-ఒక అందమైన అమ్మాయి తనకు ఉత్తరం వ్రాసిందన్న గొప్పని నా ఎదట ప్రద ర్శించటానికి కావొచ్చు! లేదా ఆ మూసిన భాగంలో ఏవో రహస్య విషయాలు తనొక్కడికే వ్రాసిందని అనిపించుకోటాని కేనా అయివుండొచ్చు! మొత్తానికి ఉత్త రాలు అప్పుడప్పుడు నాకు చూపించేవాడు!

ఒకసారి కోమలి ఉత్తరం వ్రాయటం కాస్త ఆలస్యమయితే ''నీకు పాతిక ఎక రాలు వైశాల్యం గల మిత్రుడెవరయినా దొరికాడేమిటి? నన్ను మరచిపోయి నట్లున్నావ్...." అంటూ ఆమెకి ఉత్తరం వ్రాశాడట!

నాకు ఉత్తరం వ్రాస్తూ కోమలి ఈ విషయాన్ని వ్రాసింది. కోమలి నాకు ఉత్త రం వ్రాయటం అదే ప్రథమం. బావా! అభి మానం వుంటే వ్యక్త పరచుకునే విధా నాలు వుంటాయి. కాని మరీ ఏవో హక్కు ఉన్నట్లు కృష్ణ ఇలా సాధిస్తున్నాడేమిటి, అంటూ కృష్ణ వ్రాసిన ధోరణి తనకు నచ్చనట్లుగా వ్యక్త పరిచింది కోమలి ఆ ఉత్తరంలో!

''ఎది ఏమయినా వాళ్ల దగ్గర కాబోయే వ్యక్తులు. అభిమానాన్ని అధికారంగానే చూపించు కుంటారు.'' అనుకొని నేనేమీ సమాధానం వ్రాయకుండా ఊరుకున్నాను। ఇంతలోనే ఒక గొడవ వచ్చిపడింది। కోమలి వ్రాసిన ఒక ఉత్తరం కృష్ణకి అందలేదు. దానితో ప్రారంభమయింది రభస। ఒకరోజు రూములో కూర్చొని ఫైళ్లు తిరిగేస్తూ వుండే సుడిగాలిగా దూసు కొచ్చాడు కృష్ణ।

"ఇదిగో చూడు ఈ ఉత్తరంలో కోమలి ఏమని వ్రాసిందో? పది దినాల క్రితం తనో ఉత్తరం వ్రాసిందట। అది నాకు అందలేదు....ఏమయిందో? నువ్వు కాని తీశావేమిటి?'' అదోలా అనుమానంగా చూస్తూ అడిగాడు.

నేను తీయలేదని చెప్పాను। కాని నా మాట మీద అతనికి నమ్మకం కలిగినట్టు లేదు. రోజంతా ఏదో గొణుక్కుటూంనే వున్నాడు. ఇక మర్నాడు ఉగ్గబట్ట లేక పోయాడేమో। నేనే ఆ ఉత్తరాన్ని తీసి దాచేసినట్లు మాట్లాడాడు. తనకీ, కోమలకీ మధ్య ఉన్న అనురాగం చూసి ఈర్ష్యపడు తున్నానని నన్ను నిందించేడు। ఆఖరికి సాయంత్రం నా పెట్టె కూడా తీసి వెతి కాడు। అదే సమయంలో నేను రూము లోకి అడుగుపెట్టడం జరిగింది। అతని ప్రవర్తనకు విస్తుపోయాను. కృష్ణ ఇంతకు తెగిస్తాడను కోలేదు. తన దొంగపని బయటపడి నందుకు సిగ్గుపడాల్సింది పోయి ఆ ఉత్తరాన్ని నేను చదివి చించి అవతల పారేసి ఉంటానని మరోనింద వేశాడు, ఇది తట్టుకోవడం నాకు దుస్సహమయింది' ఆ రాత్రి కోమలికి నేను ఈ విషయాలన్నీ వివరిస్తూ ఉత్తరం వ్రాశాను ''కోమలీ। ఆ ఉత్తరంలో నువ్వేం వ్రాశావో మళ్ళీ మరో ఉత్తరంలో కృష్ణకి రాసి పడేయ్। నీకు పుణ్యం ఉంటుంది. లేదా మాటలతో. అనుమానంతో కృష్ణనా ప్రాణం తోడేస్తున్నాడు. అందుకు కోమలి సమాధానం వ్రాయనే లేదు. కృష్ణకి మాత్రం నా మీద ప్రతి దినానికీ కక్ష

ఎన్నిక....

స్త్రీ జీవితంలో ఎన్నిక సమస్య ఒకేఒక్కసారి ఎదురౌతుంది. ఎన్నిక జరిగేవరకు సమస్యలు ఒడ్డును తాకి సముద్రంలో కలిసిపోయే కెరటాల్లా మనసును చికాకు పరుస్తూనే వుంటాయి!

మాత్రం పెరుగుతోంది. అతడే మన్నా మౌనంగా వూరు కోవటం తప్ప మరేమీ చేయలేక పోతున్నాను'' కొంచెం పేపు ఆగి అన్నాడు శర్మ "విశ్వం....నాకు మతి పోతోంది ఈ నింద నా మీద నుండి ఎలా పోతుందో నాకు అర్ధం కావటం లేదు.''

విశ్వం సిగరెట్టు దమ్ము గట్టిగా పీల్చి పొగ గాలిలోకి వదుల్తూ విలాసంగా నవ్వేడు.

''చూడు శర్మా! నీ దృష్టిలో సహృదయుడు అయిన వ్యక్తి నీ మీద నింద వేస్తే బాధ పడినా అర్థముంది. కృష్ణ ఎలాటి మనిషో తెలిసి కూడా ఇలా బాధ పడడంలో అర్థం లేదు. అలాటి వాళ్ళ నిందలకీ, విష్టూరాలకీ విలువే వుండదు. ఇక పోతే నీ సమస్యకి ఒకటే పరిష్కారం. నువ్వు వెంటనే రూము మారిపో. రోజూ ఒకళ్ళకొకళ్ళు ఎదుట పడటం కూడా ఈ సమయంలో అంత మంచిది కాదు.'', ఇసుక దులుపుకుంటూ లేవాడు విశ్వం ''పద! ఒకసారి లైబ్రేరి కెళ్ళి పేపరు తిరగేసి పోదాం. ఇక ఈ విషయాన్ని అట్టే సీరియస్‌గా ఆలోచించకు''

శర్మ మౌనంగా లేచాడు. ఇద్దరూ ఇసుక లోంచి మెల్లిగా అడుగులేస్తూ రోడ్డు వైపు నడిచేరు.

* * *

విశాఖ పట్టణంలో అద్దెకు రూము దొరకటం ఏమంత సుఖవయిన పనికాదు. వారందినాలు కాళ్ళు అరిగేలా తిరిగి ప్రయత్నించినా శర్మకు రూము దొరకలేదు. ఆ రూములోనే కృష్ణతో ఎడ మొహం. పెడ మొహంగా ఉండడం తప్పలేదు.

ఇంతలో శర్మకు తండ్రిదగ్గరనుండి ఉత్తరం వచ్చింది. వెంటనే బయలుదేరి రమ్మని, వుద్యోగంలో ప్రవేశించాక ఇంత వరకు ఇంటికి వెళ్ళటం కుదరనే లేదు, ఆఫీసులో పని రద్దీవలన ఇంతకాలం శలవు తీసుకోటానికి వీలు చిక్కనేలేదు. తనవాళ్ళందర్నీ చూడాలనే ఉబలాటం ఒక

ఎంప్లాయ్ మెంటాలిటీ

మంత్రిగారు ఒక చిన్న పల్లెటూరు వచ్చి, అక్కడి పోలీస్ స్టేషన్‌కు వెళ్ళి ''ఈ స్టేషన్‌లో ఎంత మంది పని చేస్తున్నారు?'' అన్నాడు ఇన్‌స్పెక్టర్‌తో.

''ముగ్గురండీ!''

''ఇంత చిన్న ఊరికి ముగ్గురుకుసరిపడేంత పని ఏముందీ?'' అన్నాడు మంత్రిగారు.

''లేదనుకోండి....కాని మేమిక్కడ లేకపోతే ఆరుగురికి సరిపడే పని పడుతుందండీ!'' అన్నాడు ఇన్‌స్పెక్టర్.

వైపు-కృష్ణ ప్రవర్తన బావుండక మనసు.
స్థలం మార్చుకోటం మరోవైపు- కృష్ణ
తనమీద వేసిన అభాండాన్ని కోమలితో
చెప్పి కొంత ఉపశమనం పొందాలని
ఇంకొక వైపు- ఇన్ని కోరికలు మన
సులో ఉంచుకొని ఊరికి బయలుదేరాడు
శర్మ. వెళ్ళిన ఉదయం విశ్రాంతి తీసు
కొని సాయంకాలం ఇల్లు కదలబోతుంటే
తండ్రి అన్నాడు -"కోమలికి పెళ్ళి
చెయ్యటానికి అత్తయ్యా, మామయ్యా
తొందర పడుతున్నార్రా!"

"అలాగా!" అన్నాడు శర్మ బూటు
ముడివేసుకుంటూ.

"వయసొచ్చిన పిల్లని వాళ్ళు మాత్రం
ఎంతకాలం గుండెలమీద ఉంచుకుంటారు
చెప్పు? ఇంతకాలం పెళ్ళిమాట తలపెడి
తేనే వాయిదా వేసేది కోమలి. ఇప్పుడు
వివాహానికి సుముఖంగా వుందట. ఇంక
ఆలస్యం నీమీదే వుంది."

"ఏమిటి మీ రంటున్నది?" అన్నట్లు
తండ్రివైపు ఆశ్చర్యంగా చూశాడు శర్మ.

"ఔనురా- ఆపిల్ల నిన్నే చేసుకుంటా
నని పట్టుపట్టి కూర్చుందట. కోమలి మా
కోడలు కావటంకూడా అదృష్టమే. నువ్వు
కూడా ఆలోచించు' అంటూ పేపరులో
మునిగిపోయా డాయన.

శర్మ తన చెవుల్ని తనే నమ్మలేక
పోయాడు. నమ్మ శక్యంకానివార్త వింటు
న్నప్పుడు- మనసు పొరల్లో ఎక్కడో
మినుకుమినుకు మనే ఆశ నెరవేరుతుందని
హఠాత్తుగా తెలిసినపుడు- కలిగేసంభ్రమం
-పొందే గగుర్పాటు. ఏర్పడే విస్మ
యంతో శర్మ కొంతసేపు కనులు మూసు
కొని వుండిపోయాడు. కోమలి....కోమలి
ఏమన్నది? తననే చేసుకుంటానందా?-
అయితే. కోమలికి కృష్ణమీద ఏంలేదా?
నిజంగా?....వట్టి సానుభూతితో కూడిన
అభిమానమేనా? -శర్మ మనసు రంగుల
హరివిల్లే అయింది.

"నిజంగా.... నేను అదృష్టవంతుణ్ణి."

అనుకున్నాడు, శర్మ అత్తయ్యగారింటికి బయలుదేరుతూ.

*   *   *

"అదృష్టం నీదేకాదు బావా ...నాది కూడాను.. " అంది కోమలి.

శర్మ ప్రశ్నార్థకంగా చూశాడు.

"నీలాటి ఉత్తముణ్ణి భర్తగా పొందగలగటం నిజంగా పూర్వజన్మ సుకృతమే!" తలవంచుకొంది కోమలి. ఆమె చెంపలు సిగ్గుతో కెంపులే అయ్యాయి.

ఆ రాత్రి శర్మకు నిద్ర నిండా కమ్మని కలలే. కలలనిండా బుగ్గలు కెంపులయిన కోమలే!

*   *   *

కోమలి శర్మను పెళ్ళి చేసుకోబోతోందని తెలిసి కృష్ణ ఆఘమేఘాలమీద వచ్చేశాడు. సరాసరి కోమలిదగ్గరికే వెళ్ళాడు.

కృష్ణని చూస్తూనే నవ్వుతో ఆహ్వానించింది కోమలి. తనమీద కురవబోయే వడగళ్ళవానని ఎలా భరించాలా అని ఒక మూల భయంగానే వుంది ఆమెకు.

"నువ్వు రాయకపోయినా నాకు తెలిసిందిలే! శర్మను చేసుకుంటున్నావటగా!" అన్నాడు కృష్ణ.


సంభాషణ ఆరంభిస్తూనే "నువ్వెలా రాస్తావ్, రాయటానికేనా సిగ్గుండాలి.... నా మీద తృణీకారంతో ఊరుకున్నావు కాని సిగ్గుచేత అయివుండదులే....సిగ్గు కొంద రాడవాళ్ళకే సాధ్యం—నీ లాంటి వాళ్ళకి కాదు—లేకపోతే మానాభిమానాలు వున్నవాళ్లు ఇలా ఒకటి చెప్పి మరొకటి చేయరు ..."

"ఒకటి చెప్పి మరొకటి చేయటానికి, నీతో ఎప్పుడు, ఏది చెప్పాను?" అంది కోమలి పౌరుషపడి.

"వేరేగా చెప్పాలేమిటి? నిన్ను తప్ప నేను వేరొకణ్ణి చేసుకోనూ-అని నువ్వునా పట్లప్రవర్తించిన విధానం. చెప్పదా? నాకు ఉత్తరాలు వ్రాసి-నా మీద జాలిపడి-వెక్కిరింతలతో, వేళాకోళాలతో నన్ను ఎందుకు రెచ్చగొట్టావ్? నేను అసలే వెర్రివెధవనని నీకు తెలియదా? హుఁ? చిన్నతనం నుంచి నిన్ను ఎంతగా నా మనసులో ఆరాధించానో నీకేం తెలుసు?" కృష్ణ మాట్లాడటం ఆపి కోమలివంకచూశాడు.

ఆ ప్రశ్నకు తనదగ్గర జవాబు లేక ఖాళీ అయిన మనసుతో కూచుంది కోమలి.

"మెత్తని కత్తితో పీక కోయటం మీ జాతికే చేతనయింది. ఇష్టం లేకపోతే దూరంగా వుండాలి, మనసుల్తో ఆడుకోవటం మీకు సరదా కావచ్చు. కాని ఎదుటవాళ్ళకి అది ప్రాణాంతకమవిగుర్తించాలి కోమలీ! నన్ను పెట్టిన ఆరడికి ప్రతిఫలం అనుభవిస్తావ్! వాడూ మగవాడే! అహంకారం ఏ మగాడికయినా పుట్టుకలో వస్తుంది. ఇవాళ పిల్లిలా ఉన్నా



గేపు పుస్తకట్టాక నిన్ను మింగగలడు. జాగర్త!'' రొప్పుతూ ఆగాడు కృష్ణ.

కోమలి చిన్నగా నవ్వి అంది.

''కృష్ణా! నీ మాటలు వింటూంటే నవ్వొస్తోంది. పురుష సహజమయిన అహంభావంతో శర్మ ఎప్పటికయినా నన్ను బాధిస్తాడన్నావ్. అతను అహంకారి కాడు. కనీసం నీలా తొందరపాటు పడేమనిషయినా కాడు. అతనికీ తొందర స్వభావం వుంటే -ఒక ఉత్తరం విషయంలో నువ్వు మంచి చెడూ తెలియకుండా అతన్ని అనుమానించి, నిందించినందులకు- నీ మీద చేయిచేసుకొని వుండేవాడు. అతనికి అది పెద్ద కష్టమేం కాదు, ఎంతో ఓర్పుఉంటే తప్ప అటువంటి పరిస్థితుల్లో ఏ మగాడూ ఊరుకోడు. నువ్వు ఎంతో నీచంగా మాట్లాడినపుడు కూడా అతను నిన్ను తిరిగి ఒకమాటయినా అనలేదు. తనబాధ తనే పడ్డాడు. నాకు ఉత్తరం వ్రాసి తనమీదనుండి ఈ నింద తొలగించమన్నప్పుడే అతని ఉన్నతత్వం నాకు అర్థమయింది. ఇక పోతే నీ విషయము చెపుతున్నాను .... ఒక ఉత్తరం గురించి చిన్నప్పటినుంచీ ఎంతో దగ్గరగా ఉన్న మనిషిని_ అన్నని అయినా ఆలోచించకుండా- అనుమానించి అంత నీచంగా మాట్లాడావే! రేపు భార్యగా నన్ను ఎన్ని విషయాలలో అనుమానించి బాధిస్తావో? ఇవన్నీ ఆలోచించుకునే నేను

నా భర్తను ఎంచుకోవటం విషయంలో ఒక నిర్ణయానికి రాగలిగాను. ఇక పోతే నిన్ను పెళ్ళి చేసుకుంటానని నా ఉత్తరాల్లో నీ కెప్పుడూ వ్రాయలేదు. బావగా నీ మీద నాకు అభిమానముంది. అది ఇక మీదకూడా ఉంటుంది. కాని నీలాంటివాణ్ణి మాత్రం జీవితభాగస్వామిగా ఆహ్వానించ లేను. ఇలా మాట్లాడవలసి వచ్చినందుకు నన్ను క్షమించు....''

"ఆహా! అయితే శర్మవచ్చి నీ మనసును బాగా మార్చాడన్న మాట! వాడు ఇక్కడికివస్తూంటేనే అనుమానించానులే! నీ దగ్గర ఈ విషయం చెప్పుతని ఏడుస్తాడని నాకు తెలుసు. ఉత్తరం తీయలేదని వాడు చెపితే నమ్మేవు. నేను వాడే తీసి ఉంచాడని చెపితే నమ్మవన్నమాట!''

కోమలి అందంగా నవ్వింది.

''నేను నమ్మను బావా! ఎలా నమ్ముతాను?''

''ఏం? ఎందుకని నమ్మకూడదు? ఆ ఉత్తరం వాడు తీశాడో లేదో నువ్వు చూశావేమిటి?''

''ఆ ఉత్తరం శర్మ తీయలేదని నేను ఖచ్చితంగా చెప్పగలను. ఎందుకంటే-అసలు నేనా ఉత్తరాన్ని పోస్టు చెయ్యలేదు!''

''ఆ?''

''అవును! ఉత్తరం వ్రాసి ఆ కవరు తలగడ క్రిందనే పెట్టి మర్చిపోయాను. పోస్టుచేశాననే అనుకొని తరువాత 'నీకది అందలేదా' అని వ్రాశాను. ఇవాళే రోజుల తర్వాత చూస్తే తలగడక్రిందే కనబడింది ఆ ఉత్తరం. కావాలంటే చూపిస్తానుండు!'' అంటూ గదిలోకి వెళ్ళి తీసుకొని హాలులోకి వచ్చింది కోమలి. కృష్ణ హాలులో లేడు. వీధిగేటు విసురుగా పడ్డ చప్పుడుమాత్రం కోమలి చెవులకు వినిపించింది! *

ఎండింగ్ పాయింట్

''సుఖాంతము, దుఃఖాంతము, నిజమైన సోషలిజమూ అంటే ఏమిటి?''

"యుద్ధానికి ముందు నీకొక ప్రియురాలుండి, ఆమెను బైటికి తీసుకెళ్ళే ఖర్చు భరించలేని స్థితి సుఖాంతం. యుద్ధ సమయంలో నీ దగ్గర ఖర్చులు భరించే డబ్బు ఉండి - ప్రియురాలు కానీ, ఆమెను తీసుకొని వెళ్ళదగిన స్థలం కానీ దొరక్క బాధ పడే స్థితి దుఃఖాంతం. ప్రియురాలు ఉండి, ఆమెను బైటికి తీసుకొని వెళ్ళే తగిన స్థలమూ ఉండి కూడా, అందుకు తగిన వ్యవధి లేకపోవటం నిజమైన సోషలిజమే! ఎందుకంటే యీ నిజమైన సోషలిజమ్‌లో నీవు ఎప్పుడూ పార్టీ మీటింగుల్లోనే ఉండి తీరాలి గనుక!

చదరంగం

ఎంతో అర్థం వివిడీకృతం
ఆకారం (లో)
సోమేశ్వరుడు భీమేశ్వరుడు విలయం
"భీమవరం" —
వే రొకచోట గుండెల్లో మంటలు
గునపాల్లా గుచ్చుకుంటూంటే
మరోచోట వేట్ 69 [VAT 69] గ్లాసుల్లో
గలగల మంటూంటే
చిరునవ్వులు చిందుతున్నాయి కంఠాలు
జీవితాలు కొన్ని చిగురు తొడుగుతూ
ఉద్విలాసంగా లాస్యం చేస్తాయి
కొన్ని జీవితాలు ఎంత శ్రమించి
విజ్ఞానాన్ని ప్రవాసం చేసినా
హాస్యాలకు మేళవింపులో
వెకిలిగా ప్రదర్శింపబడ్తాయి।
ఎదుగూ బొదగూ లేనివారి కాంక్షలు
అక్షరమాలతో పరిమితం
మోసం. స్వార్థం రంగరింపబడేచోట
గుంపులు గుంపులు కలుస్తాయి
అది వారికి అభిమతం
అయినా సరే అది కలుషితం....
''దరిద్రుడు కొంపలో దారిద్ర్యం నిత్యప్రదోషిడి
బెదరింపు బాబుల మహల్లో మౌనం రాపిడి—''
నేస్తం
గూడుపుఠాణిలో గుణఘనం
వైట పెడ్తుంది "అంజనం"
అన్నిరోజులూ మనవి కావు సోదరా
స్వీకారాన్ని అనుసరించి నడవరా—
చక్కని సాయంకాల చదువు సమస్యలు
కక్కుర్తితో కాలుదువ్వి నిశీధిని చేరి
కలతపెట్టకు 'ఒడలు'.........

—కొప్పర్తి రామారావు

పెద్ద కథ



(గతసంచిక తరువాయి)

సాయంత్రం అమ్మ చూడకుండా వెళ్లాను నీలకాంత ఇంట్లోకి. వెక్కి వెక్కి ఏడుస్తోంది నీలకాంత. అడిగితే తెలిసిందేమిటంటే - రాజుతో ముందు సంబంధం ఏర్పడినా ఒకనాడు సినిమా థియేటర్‌లో తారస పడి, తన మోహంలో చిక్కిన రామేశ్వర్ అంటేనే తనకిష్టమని, అతడు తన కోసం రావడం రాజుకిష్టం లేదని చెప్పింది. ఆ రెండో రోజే నీలకాంత ఇంట్లో రామేశ్వర్‌ను రాజు హత్యచేశాడు. పిస్టల్ ధ్వని, రామేశ్వర్ ఆర్తనాదం, నీలకాంత భయంగా అరిచిన అరుపు మా వీధిలో అందరికీ వినిపించింది. మంది గుమిగూడారు. ఆలస్యమైతే నీలకాంతను కూడా చంపి వేసేవాడే! నలుగురూ.... ఇంట్లోకి ఉరికి అతడి చేతుల్లో నలుగుతూన్న నీలకాంత గొంతును తప్పించి ఆమెను పక్కకు తోసి పూనినట్టు కోపంతో

పోల్కంపల్లి శాంతాదేవి

ఊగిపోతున్న రాజును బలవంతంగా పట్టుకు ఆపారు. ఆ సందట్లో ఎప్పుడు జారిపోయిందో నీలకాంత, పోలీస్‌లకు కూడా దొరకలేదు. రాజా జెయిల్‌కు వెళ్ళినా బాగా ఉన్నవాడి కొడుకు గనుక డబ్బు వెదజల్లి విడుదలయ్యాడు కాని, కొంచెం మతి చలించిందని చెబుతారు. నీలకాంత మీద పగబట్టిన పాములా బుస కొడుతుంటాడట. తననా స్థితికి తెచ్చిన నీలకాంతను కనిపిస్తే నిలువునా ప్రాణం తీస్తానని అరుస్తుంటాడట! పోలీసులకూ, రాజుకూ భయపడి నీలకాంత ఇన్నాళ్ళూ ఇక్కడ అజ్ఞాతవాసం సాగించిందని తెలుస్తూంది ఇప్పుడు. కాని, ఇంత ఉత్తము రాలి పాత్రను ఎన్నుకొని నటించడమే చాలా అద్భుతమైన సంగతి.

హరనాథ్ కళ్ళు అగ్నిగోళాల్లా మండుతూంటే రాజ్యాన్ని ఒక తోపు తోశాడు "సావిత్రి మీద ఇంత అభాండం సృష్టించడానికి ఎంత సాహసం నీకు? నాతో ఇంత కథ అల్లి చెప్పడానికి ఎన్ని గుండెలు?.... నువ్వు నానుండి ఏమాశించి ఈ నైచ్యానికి ఒడిగట్టావు?"

నిర్లక్ష్యంగా పెదవి విరిచింది రాజ్యం. "భలేవారే! కథ అల్లి చెప్పడానికి నాకేం అవసరం? చూచిన సంగతి, తెలిసిన సంగతి చెప్పానే గాని, వ్యక్తిగతంగా మీ సావిత్రి మీద నాకు ద్వేషమా!"

ఆమె అంత బింకంగా చెబుతూంటే గట్టిగా దబాయించలేక పోతున్నాడు—హరనాథ్. "నిజమా? నువ్వు నీలకాంతను చూశావా? ఎలా ఉంటుంది ఆమె?"

"ఏనాటి పరిచయంలో ఆమె రూపురేఖలే వర్ణించ లేననుకొన్నారా? మనిషి తెల్లగా, గుండ్రని మొహం, కనుబొమలు ముక్కు మీద కలుసుకొని ఉంటాయి.... క్రింది పెదవి మధ్యలో బాగా పరిశీలిస్తే చిన్న పుట్టు మచ్చ...."

వివర్ణమైన హరనాథ్ వదనం.... "పరమ పావని ఎవరో తెలుసా?"

తల అడ్డంగా ఊచింది రాజ్యం. "ఉహూఁ."

"సావిత్రి తన అసలు పేరు పరమ పావని అని వ్రాసింది."

"ఆఁ. మరెక్కడో ఆ పేరుతో మరో పాత్రలో జీవించడానికి!"

అసహనంగా పచార్లు చేయసాగాడు హరనాథ్,

“నిజంగా నీలకాంత నటించిందా?”

సాయంత్రం పొలం నుండి వచ్చి తండ్రి గదిలో కూర్చొన్నాడు హరనాథ్.

తల్లి వెళ్ళడిపింది సావిత్రి సంగతి. “ఎంత నాటకం ఆడిపోయింది ఆ సాని పిల్ల? ఇన్నాళ్ళు ఇంపుగా దాని చేతికూడు తిన్నందుకు ప్రాయశ్చిత్తం చేసుకోవలసి వచ్చింది తెల్లనివన్నీ పాలని మోస పోయాంరా, హరీ! నువ్విక దాని సంగతి మరిచిపోవటం మంచిది!”

“అదంత సులువా? ..” అన్నట్టు దైన్యంగా చూశాడు హరనాథ్.

“ఏ సంగతీ నువ్వు మాట్లాడేదేం. ..” చింతగా అడిగారు ఉమాపతిరావుగారు.

“[illegible] మరిచాను రాజ్యలక్ష్మి చెప్పింది. .”

“అమ్మా!” గంభీరంగా, కటువుగా అడ్డుకొన్నాడు హరనాథ్.

“ఆ సంగతి అంత సంబరంగా చెప్పుకోవలసిన అవసరం లేదు. దయ చేసి ఆ ప్రసక్తి ఎవరి నోటా రాకూడదని నా ప్రార్థన!”

చర చరా వెళ్ళిపోతున్న కొడుకును నివ్వెరపాటుతో చూచి ఒక నిట్టూర్పు విడిచింది కళ్యాణి.

ఇంటికి పెద్దవాడు—ఇతడి పరిస్థితి ఇలా ఉందని కలవర పడుతూంటే విడ్డూర మైన పని చేసి కూర్చొన్నాడు సుధాకర్. హఠాత్తుగా ఒకరోజు ఓ చక్కని అమ్మాయితో ఊడిపడి—“రిజిస్టరు మేరేజ్ చేసుకొన్నాం. దంపతులను ఆశీర్వదించండి? ...” అంటూ చేతులు జోడించాడు

* * *

“అన్నయ్యా! ... ”

హరనాథ్ తలెత్తి చూచి, “రా. సుధా!” అని పిలిచాడు

“నన్ను క్షమించాలి. అన్నయ్యా! ఎవరికీ ముందు తెలుపకుండా, ఎవరి అనుజ్ఞా లేకుండా, పెద్దవాడిని - అవివా

డి ట్రూ... త్

- “ఇల్లంతా సర్ది బాగు చేసుకోనటంలో నా భార్యకు సహాయం పడాలి సార్! రెండు రోజులు సెలవిప్పించండి” అన్నాడు గుమాస్తా.
“ఇంటి దగ్గర నీవెందుకూ ఉపయోగ పడవని నీ భార్య నాకు ఉత్తరం రాసింది” అన్నాడు మేనేజర్.
“సరే సార్! ఒక్క విషయం - మన ఆఫీసులో సత్యమంటే బొత్తిగా గౌరవం లేని వ్యక్తులు ఇద్దరున్నారు. అందులో నే నొకణ్ణి ...నాకసలు పెళ్ళే కాలేదు సార్!” అన్నాడు గుమాస్తా.



హితుడిగా నువ్వుండగా ప్రభను పెళ్ళాడాను. విషయం నవ్వుల పాలయ్యే పరిస్థితిలో నమ్ముకొన్న ప్రభను లోకులు విసిరే రాళ్ళ నుండి తప్పించడం కోసం మరో ఆలోచన లేకుండా పెళ్ళి చేసుకొన్నాను.''

''ఎలాంటి పరిస్థితిలో?''

''ప్రేమించుకొన్నాం. ఆవేశంలో తప్పటడుగులేశాం. సాక్ష్యం లోకం ఎదుట నిలబడ బోతుంటే—మరో విధంగా ఆలోచించడానికి ఏముందీ?''

''ఓ?'' మందహాసం చేస్తూ లేచి తమ్ముడి భుజాల చుట్టూ చేతులు వేశాడు ''వంశోద్ధారకుడివి కూడా అవుతున్నావన్న మాట. నా జీవితం ఎలాగూ శూన్యంగా మిగిలిపోతుంది. నావల్ల ఈ ఇంట్లో శుభ కార్యాలు. సుఖ సంతోషాలనేవి ఉండబోవు! నీవల్లయినా అవి జరుగనీ!''

సుధాకర్‌కు చటుక్కున గుర్తువచ్చింది. ''సావిత్రి కోసం సాధ్యమైనంత మట్టుకు జాడ తీయడానికి ప్రయత్నిస్తున్నా నన్నయ్యా! కొంత తెలిసిందేమిటంటే— నీలకాంతే ఇక్కడ సావిత్రిగా మోసగించి పోయిందని. సరిగ్గా మనింటి నుండి పారి పోయిన రోజు నా స్నేహితుడొకడికి నీల కాంత రైల్లో కనిపించిందట. అన్నాసాగర్ జమిందారుగారి అబ్బాయితో. అతనొక ప్పుడు నీలకాంతకు లెక్చరర్‌గా ఉండే వాడట. ఆరోగ్యం చెడిపోయి చాలా నీరస పరిస్థితిలో ఉన్న అతడికి పరిచర్య చేస్తూ, అతడితో పాటే రైలు దిగిందట నిన్న మొన్నే తెలిసిన సంగతి ఇది. మా పెళ్ళి గొడవలో పడి వెళ్ళలేక పోయాను. ఈ రెండు మూడు రోజుల్లోనే అన్నాసాగర్ వెళ్ళి రూఢిగా ఏ సంగతీ తెలుసు కొంటాను.''

ఆవేశంగా తమ్ముడి చేయి పట్టు కొన్నాడు హరనాథ్. "రేపు వెళ్ళిరా. తమ్ముడూ. అమ్మా వాళ్ళు నిన్నేమీ అన కుండా నేను సర్ది చెబుతాగా!''

సుధాకర్ వెళ్ళక్కర్లేకుండా అసలు సావిత్రి ప్రసక్తే పరిసమాప్తమయ్యే సంగతి తెలిసింది ప్రభ వల్ల.

ప్రభ మధ్యతరగతి కుటుంబంలోని ఒక వితంతు కూతురు. పక్కింటి అమ్మాయి అయిన ప్రభ ప్రేమలో పడ్డాడు సుధాకర్. కాలు జారాక, కాలు యోచించి పారిపోగల మోసగాడు కాలేక పోయాడు. గప్‌చిప్‌గా రిజిష్టరు మేరేజ్ చేసుకొని పెద్దల ఆశీర్వాదం కావాలంటూ వచ్చిన కొడుకు పనిని ఏ విధంగానూ హర్షించలేక పోతూంది కళ్యాణి దొర బిడ్డను మామూలు మధ్యతరగతి కుటుంబానికి అల్లుడు కావడం ఆమె చాలా అవమానకరంగా భావిస్తూంది. ఆమె అసహనాన్ని, అయి ష్టతనూ ప్రకక్కడానికి కోడలు తప్ప కొడు కును అనడానికి అవకాశం లేదు.


''దురాశ దుఃఖానికి చేటు. ఇప్పుడు గొప్పింటి కోడలినయ్యానని మురుస్తున్నా వేమోగాని ఎప్పుడో అనుభవించకపోవు. వయసొచ్చిన మగబిడ్డ. వయసు సొగసులు ఏం ఒలక బోశావో లొంగిపోయాడు.''

భార్యను సమర్థిస్తూ ఏ విధంగానూ మాట్లాడలేక పోయాడు సుదాకర్.

హరనాథ్ వారించాడు తల్లిని ''అలా మాట్లాడం నీకు భావ్యం కాదమ్మా. ఆమె ఏ ఇంటినుండి వచ్చిందైనా ఇప్పుడు మనింటి కోడలు చవకబారు మాటలతో ఆమెను నొప్పించడం మన కుసంస్కా రాన్ని వెలడించుకోవడమే మన గౌర వమే. ఆమె గౌరవం''

''అన్నదమ్ములు ఒకే అకు చుసువు కొన్నారు కామా?' నిరసన వ్యక్తం చేసింది

సహనంగా ఒప్పించిటూ కూర్చొన్న ప్రభ నెమ్మదిగా తలెత్తింది. ''ఒకప్పుడు



మేమూ జమీందారీ ఫాయిలో వాళ్ళమే అత్తయ్యా! దాయాదుల మోసంతో ఏమీ లేని వాళ్ళమయ్యాం. మగ దిక్కులేని అమ్మ ఏమీ చెయ్యలేక అసహాయంగా ఆగిపోయింది"

''మా తాతలు నేతులుతాగారు మా మూతులు వాసన చూడమన్నారట!'' ఈ సడించి పారేసింది కళ్యాణి.

''అదృష్టం ఉంటే మేమూ నేతులు తాగుతాము దావా నెగ్గితే మా అమ్మ జమీందారిణీ అవుతుంది.''

చిన్నగా నవ్వింది ప్రభ. ''మా దాయాదికొడుకు ఈమధ్యే చనిపోయాడు- న్యాయంగా అతడి ఆస్తి మాకే రావాలి కాని మరణ సమయంలో దగ్గరైన ఒక అనాథ యువతికి వ్రాసిపోయాడు. ఆమెకు వ్రాసిన విల్లు చెల్లదని మా అమ్మతో దావా వేయించాడు మా మేనమామ. అదృష్టం ఉండి నెగ్గితే మీ ఆస్తికి రెట్టింపు ఆస్తి కలుస్తుంది. మాకు''

సుధాకర్ కూడా కొత్తగా వింటున్నాడు ఈ సంగతి. ప్రభ ఇంటి సంగతులేవీ ఇది వరకు తెలుసుకొనే అవకాశం అవసరం కలుగలేదు. ప్రభతల్లి గుంభనంగా సంసారం నడుపుకు పోయే సంస్కారపరురాలని మాత్రం తెలుసు నతడికి.

'ఎవరి ఆస్తి కలుస్తుంది? ఏ ఊరది?' అంటూ ప్రశ్నించాడు.

''అన్నా సాగర్ జమీందారు మా పెదనాన్న. అతడి కొడుకు రామ్మోహన్ రావు చదువుకొన్న వాడైనా వ్యసనాలకు

జానిస. చిత్తుగా తాగి,అది తిరుగని రోగం తెచ్చుకొన్నాడు. అతడి చావు కాలానికి పావని అనే ఆవిడతోపరిచయం ఏర్పడి ఇంట్లో తెచ్చిపెట్టు కొన్నాడు. తెగులు తప్పించుకొని తె ప్ప రి ల్లి ఆమెను పెళ్ళాడాలనికూడా అనుకొన్నాడు. చావు తథ్యమని తోచాక ఆస్తి ఆవిడ పేరుమీద వ్రాశాడు. ఆ విల్లు చెల్ల బోదని మా మేన మావ దావావేయించాడు. అసలు ఆదె వతో సావి దాని కూతురట చావ సిద్ధంగా ఉన్న అతడి మీద ఏం మందు చల్లిందో ఆస్తి రాయించుకొంది''

విసురుగా వెళ్ళిపోయిన హరనాథ్‌ను చూచి సుధాకర్ అనుసరించాడు.

''నేను వెళ్ళి నిజానిజాలు తెలుసు కొంటానన్నయ్యా. ఇన్ని కథలు వింటు న్నాం ఆమె గురించి నిజమైన కథేదో మరొకటి ఉంటుంది. సావిత్రి ఇంత నీచ మైన మనిషంటే నమ్మలేం.''

''నువ్వెళ్ళక్కర్లేదు'' ఖండితంగా చెప్పాడు. ''మరేదో కొత్తకథ తెలు స్తుంది ఈ అపవాదాలు మార్చే మనిషి గురించి మరచిపోవడమే ఆరోగ్యమను కొంటాను. ఏమైనా ఆమెకు నా మీద మనసులేదని తెలిపిపోతున్న సత్యం. అది కాదని ఆమె కోసం తపించి పోవడం చాలా మూర్ఖంగా తోస్తోంది నాకు. ఈ క్షణం నుండి సావిత్రి ఆలోచనకు గుడ్ బై!

''కాని ఈ షాక్ నుండి తేరుకోవా లంటే ఈ పరిసరాలకు కొన్నాళ్ళు దూరంగా పోవాలనుకొంటున్నాను. నువ్వు కొన్నాళ్ళు ఇంటి దగ్గరుంటే అలా అలా తిరిగి వస్తాను!''

''అన్నయ్యా!'' ఆర్ద్రంగా చూచాడు సుధాకర్.

13

మొట్టమొదట మిత్రుడు మురళి దగ్గర దిగాడు హరనాథ్. యోగక్షేమాలు ప్రశ్నించుకోవడమయ్యా ''ఎలా ఉంది నీ బిజినెస్?'' అని అడిగాడు హరనాథ్.

''ఫర్వాలేదు. నిన్నే కొత్త కారు కొన్నాను.''

డాక్టర్ ఉపన్యాసం

● ''ఈ ఆపరేషన్‌లో ప్రమాదం ఉండదు కదా?'' అన్నాడు రోగి.

''అదే మేము కనుక్కోబోతున్నాము!...'' అన్నాడు డాక్టర్.

''వ్యాపారంలో అడుగు పెట్టి ఆరు నెల్లయినా కాలేదు కారుకొన్నావు। అయితే పక్కా దోపిడీ వాడవయ్యావన్న మాట।''

సాధారణంగా శ్రీమంతపు గోడలు మోసం, దోపిడీల పునాదుల మీదే కదా లేచేది?''

''నేను సేద్యగాడిని అలాంటి మాటలు నా ముందు మాట్లాడ కూడదని గుర్తు పెట్టుకో.''

''ఓ!'' నవ్వాడు మురళి ''నీ లైఫ్‌లో సేద్యగాడివి కావడమన్న సంగతి వింటే నాకు చాలా అసహజంగా అసందర్భంగా తోస్తూ ఉంటుంది''

''నీకు అసహజంగానే కాదు. మహాశ్చర్యంగా తోచే విషయం మరొకటి ఉంది. నాలాంటి ఆడంబర పురుషుడు ఒక సాధారణ యువతికోసం బికారిలా తపించి చివరికి భగ్నజీవి కావడం।''

''వాట్?'' సోఫాలో నిటారుగా కూర్చున్నాడు. ''ఎవరామె?''

సావిత్రి కథ, హరనాథ్ స్థాన చలనం అంతా విని- ''సాధారణ యువతికాదు. అసాధారణ యువతే. కాకపోతే ఇన్ని వేషాలు మార్చి లక్షాధికారిణి కావడమేమిటి? నీలాంటి నిగ్రహపరుడని గడ్డిపోచలా ఊది వేయడమేమిటి?''

''గీత'' నుదురుతట్టి ఉదాశీనంగా నవ్వాడు హరనాథ్.

''నువ్వు విరక్తిచెంది వదిలేసి ఊరుకొన్నావేమోగాని. ఆ వేషగత్తె వేషం నేను బట్టబయలు చేస్తాను. ఇలా ఎందర్ని మోసగించిపోతుంది?'' మురళి కోపంగా. పట్టుదలగా అన్నాడు. ''నీ బదులు నేను ప్రతీకారం చేస్తాను.''

''తను కావాలని నన్ను మోసగించింది ఏంలేదు. అలాంటి ఆరోపణ నిరాధారం నాకైనేను ఒక భ్రమలో మోసపోయాను''

''మోసపోయావో, మోసగించిందో తరువాత తేలుస్తాను. రేపు మా శ్రీమతి

శ్రీశైలం ప్రోగ్రాం వేసింది. కొత్త కారులో తొలిత తన ఇష్టదైవం మల్లేశ్వరుడిని దర్శించుకురావాలట. ప్రోగ్రాం సెటిల్ చెయ్యకుండా అటు ఇటు ఊగుతున్నాను. నువ్వేలా దేశాటనానికి బయలుదేరావు కదా? శ్రీశైలం వెడదాం తరువాత ఎక్కడికైనా వెళ్లు!''

* * *

వేసవి ఎండలకు కృశాంగిలా వున్న కృష్ణవేణి శ్రీశైలంలో పాతాళగంగగా పిలవబడుతూ రెండు కొండల మధ్య నుండి జలజలా ప్రాకి పోతోంది.

కొద్దిదూరంలో దంపతులు నీటిలో మునకలు వేస్తుంటే హరనాథ్ నీళ్ళలో చేతులు ఆడిస్తూ నడుంలోతునాకా వెళ్ళి తల తడిసేట్టు ఒక మునకవేసి పైకిలేచి ఒళ్ళు రుద్దుకొంటూ అక్కడికి స్నానానికి వచ్చిన జనంకేసి చూపులు పోనిచ్చాడు. గుండె ఝులుమంది తడి ఒంటిమీద పొడి చీర ఆదరాబాదరాగా చుట్టుకొని, తడిచీర నీళ్ళలో పిండుతూ కనిపించింది నీలకాంత. నీళ్ళఅంచున తడిచీర భుజానవేసుకొని కూతురి కోసం నిలబడివుంది ప్రియంవద

ఒక్కక్షణంలో లక్ష ఆలోచనలతో సతమతమయ్యాడు హరనాథ్. ప్రేమావేశంలో ఒళ్లు పులకరెత్తగా ''సావిత్రీ!'' అని పిలవాలనుకొన్నాడు, లక్ష సందేహాలు పుట్టుకొచ్చి ఆ పనినుండి మళ్ళింపు జేశాయి. 'పిలిచినా నువ్వెవరివో పొమ్మనగల జాణ! ఇదివరకు జరిగిన అవమానం చాలమా!' అనుకొన్నాడు 'మురళి చెవిని వేయనా?' అనుకొన్నాడు. 'వాడేదో అల్లరిపెట్టి తీరుతాడు. వెనక శ్రీమతి ఉంది. అసహ్యంగా తయారవుతుందీ పుట్టం!' ఆఆలోచన విరమించుకున్నాడు. అటునుంచి చూపులు తిప్పుకున్నాడు బలవంతాన.

స్నానసంధ్యలు ముగించి కారెక్కినా, కాటేజి చేరినా అన్యమనస్కంగానే ఉన్నాడు హరనాథ్.

ఇంటిదగ్గరనుండి బయలుదేరినప్పటి నుండి కూడా మురళిదంపతులకు కొంచెం ఎడంగా ఉంటూనే ఉన్నాడు. హరనాథ్, స్నేహితుడి కోర్కెమీద వెంట బయలుదేరివచ్చినా దంపతులమధ్య పానకంలో పుడకలా తనెందుకన్నట్టు.

మురళివాళ్ళను ముందుపోనిచ్చి, తను నిదానంగా కాటేజికి తాళంపెట్టి బయలుదేరాడు హరనాథ్. ముఖద్వారంముందు పూజాద్రవ్యాల బుట్ట తీసుకుని ముందుకు ఒకఅడుగువేసి టక్కున ఆగిపోయాడు— ''హరనాథ బాబూ!''అన్న యించుకఆత్రుతతో కూడిన తీయనిపిలుపు విని.

''ఆగండి నేనూ వస్తున్నాను.''

పూజాద్రవ్యాల బుట్ట తీసుకొంటూ కనిపించింది నీలకాంత. తను మొట్టమొదటిసారిగా నీలకాంతను చూచిన అలంకరణలోనే దుస్తులు మాత్రం వేరుగా ఉన్నాయి. చాక్లెట్ కలర్ పట్టుచీరలో హుందాగా తయారైంది.

(సశేషము)

పనికిరాని పరిజ్ఞానం

1. ప్రపంచంలో ఇప్పటివరకు 20 వేల గులాబి మొక్కలున్నాయి. ఇటీవల భారత దేశం వ్యావసాయ శాస్త్రపరిశోధన సంస్థవారు కొత్తగా. చాకోలెట్ రంగు గులాబిని రూపొందించారు.

2. మొదటి నోబుల్ బహుమతి నార్వేకు చెందిన ప్రొఫెసర్స్. రగ్నల్ ప్రిష్ హెగ్‌కు చెందిన జానబెన్ బెర్గెన్‌లకు అర్థిక శాస్త్రములో లభించింది. ఆ బహుమతి విలువ 5,46,000.

3. డచ్చి దేశపు కోడిపెట్ట 164గ్రాములు గుడ్డుపెట్టి ప్రపంచ రికార్డును స్థాపించింది. సాదరణ కోడిగుడ్డు బరువు 64గ్రా॥ మాత్రమే.

4. జర్మనీ దేశంలో డబ్బుకు మార్కు అంటారు.

5. ఆవు సగటున రోజుకి 15గాలన్ల నీరు త్రాగుతుంది. పాలలో నీరు 87శాతం. ఎండ ఎక్కువున్నప్పుడు రెట్టింపు నీరు త్రాగుతుంది.

6. ప్రపంచంలో ప్రతిదినం 3,500 మిలియన్ల అగ్గిపుల్లలు గీయబడుతున్నాయి. అంటె 10లక్షల టన్నుల బరువుగల చెక్క కాలుతుంది అన్నమాట.


7. అగస్టస్ జూలియస్ సీజర్ క్రీ॥ము 27వ సం॥మున జనవరి 17 తేదిన రోమునగరమునకు చక్రవర్తి అయ్యెను అగస్టస్ అనగా గాంభీర్యము అని అర్థం.

8. లినో టైపు బాల్టిమర్ అను పట్టణపు నివాసియైన ఆట్మర్ మెర్గెంతాలర్ అనునతడు కనిపెట్టెను.

పేకరణ

జనమ్.

బరంపురం (గంజాం)



యస్. పురుషోత్తమాచార్య

శ్యామలరావులో ఓర్పు నశించి పోయింది.

అన్నపూర్ణ ప్రతిచర్యా అతనికి విసుగనిపిస్తోంది.

ఆమె మసకచీకటినే మేలుకొంది. ఇల్లూ వాకిలీ తుడిచి కళ్ళాపి చల్లింది. అంట్ల గిన్నెలన్నింటినీ పంపుక్రింద శుభ్రంగా కడిగి వంటింటికి చేరవేసింది. పొట్టుపొయ్యిక్రింద మంటవేసి వేణ్ణీళ్ళు కాచుకుంది. కుంకుడుకాయల్ని పొడుం చేసి కంచు

గిన్నెలో నానవేసింది. మొఖం నిండా పసుపు పట్టించింది. ఇదంతా పూర్తయ్యేసరికి ఏడు కావచ్చింది.

అప్పుడే లేచిన శ్యామలరావు కడుపులో ఎలుకలు పరుగులు తీయసాగేయి. భార్య ఎంతకీ వచ్చే సూచనలు కనిపించక పోయేసరికి గొంతు చించుకొన్నాడతను.

''పూర్ణా!''

''వస్తున్నానండీ!'' అంటూ లోనికేఅరపులు? పొద్దున్నే సుప్రభాతంలా!''

ఇక ఆ విషయాన్ని పొడిగిస్తే అన్నపూర్ణ రూపంలో దైవత్వం కనిపిస్తుందన్న భయంతో మాట మార్చాడు శ్యామలరావు.

''నిన్న సాయంకాలం మనప్రక్కింటి శంకరంగారి పనిమనిషిని మనింట్లోకూడా పనిచెయ్యమంటూ చెప్పాను. అదొస్తుంది కదా! మళ్ళీ పనులన్నీ నీవే చేసుకోక పోతే నేం?'' సిగరెట్ వెలిగించుకొంటూ అన్నాడతను.

> మనింటి పుల్లకూర పుల్లగా కాక పొరుగింటి పుల్లకూరలా తియ్యగా వుంటుందా? ఒక్కసారి పాత్రలు మార్పిడి చేస్తేసరి!

కొచ్చింది అన్నపూర్ణ. తలంటుకుందేమో ఆరబెట్టుకోవటానికి జుత్తును విరబోసుకుంది. మొహం నిండా పసుపూ, నుదుటిన కాసంత బొట్టూ, విరబోసుకున్న జుట్టూ. పూర్ణ నా రూపంతో చూచేసరికి మండుకొచ్చింది అతనికి.

''తల స్నానానికి షాంపూ వాడమనీ, మొహానికా పసుపును పులుముకోవద్దనీ చిలక్కి చెప్పినట్లు ఎన్నిసార్లు చెప్పావీ నీకు? మళ్ళీ ఏమిటీ అవతారం?'' అరిచాడతను.

''మరిచిపోయానండీ, అంత మాత్రా దేవుడిముందు పూజా సామగ్రిని సర్దుకుంటూ అంది అన్నపూర్ణ.

''ఆ పనిదాన్ని మనింట్లో పని చేయమంటానికి మీ మన సెలా వొప్పిందండీ? చింపిరి జుట్టూ, పాడువాసన అదీనూ! రోజూ అంటుగిన్నెల్ని సరిగ్గా తోమటం లేదనీ, ఇంటిని శుభ్రంగా తుడవటం లేదనీ శంకరంగారిభార్య నాతో అంటూనే ఉంది. అలాంటి అంట్లముండని మనింట్లో పనికి పెట్టుకోవట మేమిటి? అసలింతకీ మనకు పనిమనిషెందుకు? చేసేదాన్ని నాకు లేని శ్రమ మీ కెందుకు? అయినా రమ్మ

న్నారుగా! వచ్చివెళ్ళింది లెండి! ఇవాళ సరే శ్రావణ శుక్రవారం. దరిద్రపు మొహమూ ఆదీనూ. రేపట్నించి రమ్మనమని పంపించాను లెండి.''

శ్యామలరావుకు ఆదేవుడిపటం ముందు అన్నపూర్ణ చేస్తోన్న జాప్యం ఏమీ నచ్చలేదు. ఆవిడ వ్యవహారం అంతకన్నా నచ్చలేదు కోపాన్ని దిగమ్రింగుకొంటూ లేచి మొహం కడుక్కోవటానికి పంపుదగ్గరికెళ్ళేడు, పంపు ప్రక్కనే పిట్ట గోడపై అన్నపూర్ణ పళ్ళు తోముకొని పెట్టిన వేపపుల్ల కనిపించింది. ఆమెకోసం కొనుక్కొచ్చిన టూత్ బ్రష్ చాలాకాలంగా అలమెరాలో అలాగే అఘోరిస్తూంటం జ్ఞాపకం వచ్చిందతనికి.

దంతధావనం వగైరాల్ని తెముల్చుకొని లోనికొచ్చిన శ్యామలరావుకు అన్నపూర్ణ పూజ యింకా పూర్తవకపోటం చూచి అందాకా దిగమ్రింగిన కోపంకాస్తా వెలికి వచ్చింది. కాని ఆమెమీద తనకోపం ఎంతమాత్రమూ పని చేయదన్న నిజం తెలిసి ఆ కోపాన్ని విసుగులోకి మార్చుకున్నాడతను.

''ఆహా ఈ పూజా పునస్కారాలివాళ ముగిసేట్టులేవు నా కడుపు కాలిపోతోంది. ఎనిమిదయినా యిన్ని కాఫీ నీళ్లు కూడా నోచుకోలేదు నా బ్రతుకు!'' కుర్చీలో విసురుగా వాలిపోయాడతను. అయిదు నిమిషాల తర్వాత అన్నపూర్ణ పాలగ్లాసుని తీసుకునివచ్చి అతనిముందున్న బల్లపైన పెట్టింది.

''నాకు పాలొద్దు మొర్రో అన్నా వినిపించుకోవేం? ఒక కప్పు కాఫీని నా మొహాన కొడితే నీ ముల్లేం పోదు.''

''ఉదయాన్నే పాలు త్రాగటం వంటికి మంచిదండీ. మరో అరగంట పోయాక కాఫీ యిస్తాను కాని యిప్పటికివిమాత్రం తీసుకోరూ?'' అతనిప్రక్కనే కుర్చీచేతిపై చేరగిలబడి గోముగా అంది పూర్ణ. శ్యామలరావు చల్లబడిపోయాడు. వేడివేడి పాలను మంచినీళ్ళలా గటగటా త్రాగి గ్లాసును ఖాళీచేశాడు.

మరో పదినిమిషాలకు పొగలు కక్కుతోన్న ఉప్మా ప్లేటుని అతని ముందుంచింది పూర్ణ. ఉప్మాను చూస్తూనే అతని

లేస్సు

● ''మనిద్దరం ఒకళ్ళనొకళ్ళు మెచ్చుకునే సంఘంగా ఏర్పడుదాము. నీ కళ్ళు ఎంతో అందమైనవి....నాలో నీకు కనిపించే గొప్ప ఏమిటి?'' అన్నాడు ప్రియుడు.

''నీ ఉత్తమాభి రుచులు!'' అన్నదామె.

మొహంలో అమృతం త్రాగిన కళలు కదలివెళ్ళాయి.

"ఎప్పుడూ ఈ ఉప్మాయేనా? నిన్న తెచ్చిన బ్రెడ్ ఏమయింది? ఆ జామ్ అలా పాడవ్వాల్సిందేనా? బ్రెడ్‌ని తెచ్చినప్పుడల్లా అది బూజు పట్టిపోవాల్సిందే కాని తినేయోగం లేదు కదా? ఈ ఉప్మాను తీసుకెళ్ళి నీవు తినేసెయ్! ఆ బ్రెడ్ ముక్కల్నిలా పట్రా!" అన్నాడు శ్యామలరావు.

అన్నపూర్ణ అతన్ని వారించింది. ఆ రొట్టెని తింటే నిమిషంలో జీర్ణమయిపోతుందనీ, సాయంకాలం ఉపవచ్చనీ, ఉప్మా అయితే మధ్యాహ్నందాకా కడుపులో కాస్త ఆధారంగా వుంటుందనీ ఎంతో నచ్చచెప్పినా అతను వినిపించుకోలేదు. మలిన వదనంతో బ్రెడ్ ముక్కల్ని, జామ్‌సీసానీ అతని ముందుగా పడవేసి లోని కెళ్ళిపోయింది.

అదే తెల్లవారుఝామున....

పనిమనిషి తలుపుతట్టిన చప్పుడు విని విసుగ్గా లేచికూచుంది వసంత. చేతికున్న

వాకిలోకి చిన్నముల్లు నాలుగంకె పైన తిష్టవేసింది.

"ఇంత ఎర్లీగా రావాలా? దీందుంప తెగ!" అనుకుంటూ లేచివెళ్ళి తలుపు తీసింది. పనిమనిషి లోనికొచ్చి చీపురికట్ట తీసుకొని వాకిలి తుడవటానికి వెళ్ళింది. వసంత గబగబా వంటింట్లో కెళ్ళి అంట్ల గిన్నె లన్నింటినీ పంపుదగ్గర పడవేసి వెళ్ళి మళ్ళీ దుప్పటి కప్పుకొంది.

ఆవిడ భర్త శంకరానికి తెల్లవారు జామున్నే మసకచీకట్లో నిద్రలేవటం అల వాటు. అతను లేస్తూనే పెరట్లోకి వెళ్ళి వేప చెట్టునుంచో పుల్ల విరుచుకుని పండ్లు తోముకుంటూ పంపునీరుపారేచోట వేసిన వంగ పాదుల మళ్ళు తడపటం కద్దు. మొహం కడుక్కున్న కాసేపటికి కడిగిన గిన్నెలన్నీ వంటింట్లో పెట్టిన పనిమనిషే అతని కో కప్పు పాలు కాచియిస్తుంది. అవి తాగాక షేవింగూ, స్నానం వగయి రాలు ముగించుకునేప్పటికి దాదాపు ఏడవు తుంది. అప్పుడు లేస్తుంది వసంత.

పాచి మొహంతోనే లేచివెళ్ళి స్టవ్ ని వెలిగించి నాలుగు బ్రెడ్ ముక్కల్ని దోరగా కాల్చి, వెన్న పూసి ఓ ప్లేట్లో పెట్టి వెళ్ళి భర్త కందించి టూత్ బ్రష్ తోనూ, షాంపూసీసాతోనూ బాత్ రూంలో కెడుతూం దావిడ.


అసలే ఎలుక తోకలాగా వున్న ఆ జుత్తుకు షాంపూ వాడవద్దు మొర్రో! అంటూ శంకరం ఎంత మొరబెట్టుకున్నా ఆవిడ వినిపించుకోదు. కుంకుడుకాయల్నీ' సీకాయపొడుంనీ వాడటం తమ కలవాటు లేదనీ, తమ యింటావంటా ఎవరూ, ఎన్నడూ వాడిఎరగరని, తనకు వాడటం ఎంత మాత్రమూ యిష్టంలేదని నిర్మొహ మాటంగా భర్తకు చెప్పేసిందావిడ.

సన్నని దానిమ్మగింజల్లాంటి పళ్ళ చిగుర్లు గీరుకుని రక్తం వెలికి వచ్చేనాసరే బ్రష్ నలాగే వాడటమూ, వద్దంటే మొండికేయటమూ చేసే వసంత వ్యవ హారం శంకరానికి నచ్చదు. పళ్ళసందుల్లో ఉండిపోయిన పాచిని శుభ్రంచేయటానికి వేపపుల్ల పనికిరాదని వాదిస్తూందావిడ.

"వెంట్రుకలలా రాలిపోతున్నాయి కదా! ఏ మందార నూనెనో, గుంటకలిగ రాకు నూనెనో తలకు మర్దనా చేసుకోరా దటోయ్ అని శంకరం సలహాయిస్తే వసంత మొహంలో అసహ్యం నిండి పోతుంది.

పత్రికల్లో కేశ వృద్ధికని వెలువడిన ప్రతి ప్రకటన మేరకూ ఆవిడ ఆ ఔష ధాలకోసమూ, నూనెలకోసమూ తగలేసిన డబ్బు అంతా యింతా కాదు. కనీసం ఒక్కసారన్నా వాడి చూడమంటూ తాను ఏ తైలాన్ని తయారు చేయించుకొచ్చినా వినిపించుకోలే దావిడ.

"మనింట్లోనే గేదె వున్నపుడు కడుపు నిండా పాలు త్రాగక ఉదయంనుంచీ ఆ



కాఫీ లేందుకు?'' అంటాడు శంకరం.

ఆవిడ లేచింది మొదలు కనీసం అర డజను సార్లన్నా కాఫీ త్రాగుతుంది

''స్నానం చేశాక ఆ దేవుడి పటం ముందు అగరొత్తి వెలిగించకూడదా?'' అని అతనంటే ''ఆపని మీరేచెయ్యండి!'' అంటుం దావిడ.

స్టౌవ్, ప్రెషర్ కుక్కర్ల సాయంతో శంకరం ఆఫీసుకు వెళ్ళేలోగా నిమిషాల మీద వంట ముగించి వేస్తుంది.

ఆ చప్పిడికూడు శంకరానికి నచ్చదు.

ఉదయమనగా తిన్న ఆ నాలుగు రొట్టె ముక్కలకి బదులుగా ఎంతో బ్రతిమిలాడితే గాని ఎన్నడో ఓ సారి తెలుగు టిఫిన్ పెడుతుంది. ఇక వుదయం ఆ నాలుగు మెతుకుల్ని కాస్తా గొంతులో పడవేసుకుని వెడితే సాయంత్రం దాకా అతనికి కలిగే ఆకలికి అంతుండదు

ఆ రోజు భోంచేసే ముందు పళ్ళెం వంక చూచాడు శంకరం. రాత్రి భోజనంలో మిగిలిన అన్నం మెతుకులు ఎండిపోయి పళ్ళాన్ని అక్కడక్కడా కరిచి పట్టుకుని ఉన్నాయి.

''ఇదేంటి వసూ! యిది కడిగిన పళ్ళేమేనా?''

''కాక మరేమనుకున్నారు? పని మనిషి ఉదయాన్నే శుభ్రంగా కడిగిపెట్టి పోయింది.

''ఐతే యిదేంటి.'' పళ్ళాన్ని వసంతకు చూపాడతను అది చూస్తూనే దిగ్గునలేచి పెరట్లో కెళ్ళింది వసంత. ఆ తర్వాత పెరట్లో వసంతకీ, పనిమనిషికీ మధ్య

తగవు అరగంట దాగా ముగియదని శంకరానికి తెలుసు. ఆఫీసు టైమవుతుందన్న భయంతో మరో పళ్ళాన్నందుకుని తానే వడ్డించుకున్నాడు శంకరం.

ఎలాగో భోజనం ముగించుకుని శంకరం ఆఫీసు కెళ్ళిపోయాడు. వసంత వెంటనే వెళ్ళి పనిమనిషి విషయాన్ని అన్నపూర్ణ చెవిన వేసింది. ఆ మధ్యాహ్నం శ్యామలరావు భోజనానికి వచ్చినపుడతనికా విషయం చెప్పింది అన్నపూర్ణ.

“ఇంకేం దాన్ని కాస్తా మనింట్లో పని చెయ్యమని ఎలాగు చెప్పానుగా. అక్కడ లాంటి పొరపాటు పనులు చేసి చీవాట్లు తింది కాబట్టి మనింట్లో అలాంటి పనులు చేయక పోవచ్చును” అన్నాడు శ్యామలరావు

అన్నపూర్ణ అతన్ని కొరకొరా చూచింది.

ఆ మధ్యాహ్నం ఆఫీసు కెళ్ళగానే శంకరం వాళ్ళాఫీసుకు ఫోన్ చేశాడు. శ్యామలరావు. శ్యామలరావు ప్రపోజ్ చేసిన సినిమా ప్రోగ్రాం కనుగుణంగా శంకరం కూడా సాయంకాలం పెందరాళే యిల్లు చేరాడు.

అన్నపూర్ణ లేతాకు పచ్చరంగు వెంకటగిరి చేనేత చీరె నిండుగా కట్టుకుంది. మెళ్ళో వొంటి పేటగొలుసూ, నుదుట కాసంత బొట్టూ. కళ్ళనిండా కాటుకా, తలలో మల్లెలదండా, వాలు జడా, ఆకు చెప్పులూ వేసుకుని ఎంతో సింపుల్‌గా బయలుదేరింది.

శ్యామలరావు సూటూ, బూటూ వేసుకొన్నాడు.

శంకరం మామూలు నూలుపాంటూ షర్టూ ధరించాడు.

వసంత ఎలా వేసిందో ఏమో నడినెత్తిన చిన్నకొండలాంటి కొప్పు వేసింది. ఆ ముడికో ప్రక్కన వారగా ఓగులాబి మొగ్గని తురిమింది. కనకాంబరం రంగు నైలెక్సు కాంబినేషన్ చీరా, బ్లౌజుల్నీ, ఎత్తుమడమల జోళ్ళనీ ధరించింది, ముఖంలో ఉండీలేనట్టుగా పెట్టుకున్న నేచురల్ కలర్ బొట్టూ, నడుమంతా కనిపించేట్టుగా కట్టిన బిగుతు చీరకట్టూ, పెదా

ఎక్స్పీరియన్స్

● “నువ్వు అబద్ధాలు చెప్పావు. అబద్ధలాడే వాళ్ళకు యీ కంపెనీ ఎం చేస్తుందో తెలుసా?” అన్నాడు మేనేజర్.
“తెలుసు సార్! పెరిగి పెద్దయ్యాక వాళ్ళను సేల్స్‌మెన్స్‌గా పంపుతుంది!” అన్నాడు ఆఫీసు కుర్రాడు.



లకు రంగూ. హేండ్ బ్యాగూ అంతా అట్టహాసంగా బయలుదేరింది

వసంతను చూచిన శ్యామలరావు కళ్ళకి అన్నపూర్ణ ఆనటం లేదు. అన్నపూర్ణ విరాడంబరతకు శంకరం మనసులోనే జోహార్లు అర్పించాడు.

శ్యామలరావు వేసిన సూటుని చూచి వసంతకి శంకరం ఎందుకూ కొరగాని వాడిలా తోచాడు. ఆ భావం ఆమెలో కదలగానే ఎంతో ఉత్సాహంగా ఉండాల్సిన ఆవిడలో ఉదాసీనత ఏర్పడింది.

శంకరంలా తనభర్తకూడా సింపుల్‌గా

ఎందుకుండలేరోనన్న సమస్య అన్నపూర్ణని వేధించింది.

త్వరగా రిక్షాలు దొరక్క హాలుకాలస్యంగా చేరిన వీరికి టికట్లు దొరికే సూచన కనిపించలేదు. క్రొత్త సినిమా కావటంతో రద్దీ ఎక్కువగా ఉంది. చివరికి ఆట మొదలయాక, టికట్లు దొరక్క, మొహాలు వేలాడేసుకొని మర్నాడు పెందరాళే హాలు చేరుకోవాలని నిర్ణయించుకుని ఎవరింట్లోకి వారు చేరుకున్నారు.

ఆరాత్రే రెండిళ్ళలోనూ భార్యాభర్తల మధ్య మనస్పర్థలూ, ఉద్వేగాలూ తాండవం చేశాయి.

"ఏం నువ్వుకూడా ఆవిడలా నాజుగ్గా ఎందుకుండలేవేం టి? చీర అంత వదులుగా కట్టటం ఎందుకు? నువ్వుకూడా జుట్టు ముడివేసుకోరాదా?" అంటూ కూచున్నాడు శ్యామలరావు

"ఏం మీరూ ఆ శంకరం గారిలా సింపుల్‌గా ఎందుకుండ కూడదు? బోలెడు డబ్బు తగలేసి ఆ సూట్లు కుట్టించకపోతేనేం. అవి వైలూ, డబ్బులూ తగలేసి నాతో నైలెక్సు చీరలు కొనకపోతేనేం?" అంటూ వాదించింది అన్నపూర్ణ.

"ఆవిడ్ని చూడరాదూ. ఎంత సింపుల్‌గా ఉంటుందో? అలా ఉంటే ఎంత నిర్మలంగా కనిపిస్తారో తెలుసా? నీలా అధునాతనంగా, దాబుసరిగా మసలేనే గాని మనుషుల్లో అందం కనిపించదా ఏవిటి? షాంపులూ, హెరాయిల్సూ, లిప్‌స్టిక్కులూ నువ్వూనూ. ఇలాంటి కాస్మెటిక్స్‌కే డబ్బంతా తగలేస్తున్నావ్. నేనెంత ఖర్చు తగ్గించుకోవాలని నా మటుకు నేను సర్దుకుపోతున్నానో. నీ ఖర్చులంతకంతకూ ఘోరంగా పెరిగి పోతున్నాయ్." అన్నాడు శంకరం.


"అవును; అవున్లెండి. ఆడిపోసుకోడానికీ, మాటలు పడటానికీ నేను దప్ప మీ కింకెవరున్నారు? మీ సంపాదనంతా నా కాస్మెటిక్స్‌కే సరిపోతుంది. అంతే లెండి! సూట్లుకుట్టించుకొండో! అంటూ ఎన్నిసార్లు నేనరించింది మీకు జ్ఞాపకం ఎందుకుంటుంది లెండి!" అంటూ తలగడలో తలదాచుకుంది వసంత.

అలా ఆ రాత్రంతా అల్లకల్లోలంగానూ, ఆలోచనలతోనూ గడిచి రెండిళ్ళలోనూ ప్రశాంతంగా తెల్లవారింది.

ఏడింటికి నిద్రలేచిన శ్యామలరావు అన్నపూర్ణ యింకా ముసుగుదన్ని పడుకుని ఉంటం చూచి ఆశ్చర్యంతో కొయ్యబారి పోయాడు. పెరట్లో పనిమనిషి అంట్లు తోముతోన్న చప్పుడు వినవస్తోంది.

నాలుగింటికే లేచి పెరట్లోకి వచ్చిన శంకరం ఆ సమయంలోనే అంట్లు తోముతోన్న వసంతని పంపు దగ్గర చూచి రిచ్చవోయాడు.

"పూర్ణా! పూర్ణా! ఏమయింది నీకు! ఇంకా



లేవవేం? ఆ కలవుతోంది నాకు! నీవు లేచే దెప్పుడు? పాలు కాచేదెప్పుడు? నాకు యిచ్చేదెపుడు?'' అంటూ లేచాడు శ్యామల రావు.

''నన్ను డిస్టర్బ్ చేయకండి ప్లీజ్! పాలేంటి? పనిమనిషుందిగా? వెళ్ళి కాఫీ కాచివ్వ మనండి '' అంది అన్నపూర్ణ.

శ్యామలరావు మరింత ఆశ్చర్యంతో విలువు కళ్ళేశాడు. ఆమెలో నిన్నటి దాకా ఏ మార్పునయితే తాను కోరేడో అదే పొడసూపటం గమనించి ఆనందించే డతను. వెళ్ళి క్రొత్తగా పనిలో కొచ్చిన పనిమనిషి చేత కాఫీ పెట్టించుకుని కషాయంగా ఉన్నదాన్నే అమృతంలా సేవించాడు.

అంట్లు తోమడం పూర్తిచేసిన వసంత వేపపుల్లతో దంతధావనం చేసింది కుంకుడుకాయల పొడుంతోనూ, పసుపు ముద్దతోనూ బాత్‌రూంలో కెళుతోన్న వసంతను చూచీ చూడనట్లు నటించాడు శంకరం.

ఆ తర్వాత శ్యామలరావుకు అన్నపూర్ణలేచి ఎంతో కాలంగా దాచి ఉంచిన టూత్‌బ్రష్‌తో మొహం కడుక్కోవటమూ షాంపూతో, (నిన్నటి రోజునే తలంటు కున్నపటికినీ) మళ్ళీ తలస్నానం చేయటమూ చూచి ఎంతో సంతృప్తినందాడు. ఆతర్వాత అడక్కుండానే రొట్టెముక్కల్ని దోరగా కాల్చి దానికి కావల్సిన వరం జామతో టిఫినందించింది ఆఫీసుకెళ్ళే లోగా అరడజను సార్లు కాఫీలందించింది. తానూ త్రాగింది. పదింటిలోగా భోజనం పెట్టి భర్తను ఆఫీసుకు పంపించింది.

శంకరం మనస్సుదయం నుంచీ ఉల్లాసంగా ఉంది.

సింపుల్‌గా ఉంటంలోని మంచి తనం ప్రయత్న పూర్వకంగా వసంతకు బోధపడింది.

శ్యామలరావుకు అన్నపూర్ణలోని మార్పు ద్వారా కలిగిన ఆనందం అంతా యింతా కాదు.

ఎన్నడూ లేని ఈ క్రొత్త పద్ధతుల్ని వలంభించటం ద్వారా ఏర్పడిన ఎనలేని ఆయాసమూ, ఆత్మవంచనా అన్నపూర్ణని బాధించసాగాయి.

సాయంత్రం సినిమాకెళ్ళే వేళలో మాత్రమే అన్నపూర్ణలోని మార్పు ఎబ్బెట్టుగా తోచింది శ్యామలరావుకి

అన్నపూర్ణ పల్చని నైలాను చీరని కట్టింది. ఉల్లిపొరలాంటి చీరలోంచి పరికిణీ అంచులూ, మడతలూ కొట్టవచ్చినట్టు కన్పిస్తోన్నాయి. నెత్తిపై బుట్ట బోర్లించిన నట్టుగా ముడి వేసింది. ఎన్నడూ బయటికి తీయని హేండ్ బ్యాగ్‌నీ, ఏనాడో మూలబడవేసిన ఎత్తు మడమల చెప్పుల్నీ వెలికి తీసింది. మనస్సులో బాధగా ఉన్నా తెచ్చుకున్న ఓరిమితో పెదాలకు కొద్దిగా రంగుపూసింది.

శంకరం. వసంతలన్నపూర్ణని అదోలా చూడటం గమనించిన శ్యామలరావు వదనం ఖిన్నపోయింది. అందాకా అన్నపూర్ణలో ఎంతో సౌమ్యరూపాన్ని చవిచూచిన అతని క్రొత్త రూపంలో ఆవిణ్ని చూడటాని కతని మన సొప్పలేదు.

వెనుకంజె వేస్తూనే రిక్షాల్ని పిలువనున్న శంకరాన్ని వారించి ఓ క్షణం వెనక్కి రమ్మంటూ పూర్ణని యింట్లోకి తీసికెళ్ళాడు శ్యామలరావు.

అయిదు నిమిషాల తర్వాత అన్నపూర్ణా: శ్యామలరావు లిరువురూ బయటికొచ్చేరు. అన్నపూర్ణ ఎప్పటిలా నిన్న సాయంత్రం సినిమాకు బయల్దేరినపుడు ఎలా ఉందో అలాగే సింపుల్‌గా వెలికి వచ్చింది.

మార్పల్లా శ్యామలరావు లోనూ. వసంతల్లోనే కన్పించింది శంకరానికి.

శ్యామలరావు కూడా మామూలు నూలు గుడ్డల్లో తెల్లగా ధగధగా మెరిసిపోతున్నాడు.

వసంతకూ, అన్నపూర్ణకూ అలంకరణలో ఏ మాత్రం తారతమ్యమూ గోచరించలేదు.

విషయం అర్థం చేసుకున్న నలుగురూ నిష్కల్మషంగా నవ్వుకున్నారోసారి అందరి మనసుల్లోనూ ఉల్లాసం ఉరకలు వేసింది.

రిక్షాలు వచ్చాయి. వారితోబాటుగా సినిమాహాలు వైపు వెళ్ళాయి. •

మనసు మారితే

(కేంద్ర ప్రభుత్వ అవార్డు పొందిన నాటకం)

శారద: (మధు దగ్గరి కొచ్చి) అన్నయ్యా! నీ కోసం అమ్మ అక్కడ కాచుకుని వుంటుంది. నీ రాక కోసం ఎదురుచూస్తూ వుంటుంది. నువ్వొస్తే ఎంతో సంతోషిస్తుంది. ఆ సంతోషంలో అసలామె జబ్బే మాయమై మళ్ళీ మనిషై బ్రతికి బాగుపడవచ్చు, బయలుదేరు అన్నయ్యా.

మధు: చెల్లాయ్! దయచేసి మీరెవ్వరూ ఈ విషయంలో కలుగజేసుకోవద్దు, నన్ను వేధించవద్దు.

శార: నిన్ను వేధించాలని కాదన్నయ్యా. అమ్మ చావు బ్రతుకల్లో వుంది. నిన్నొక్కసారి చూస్తే బ్రతుకుతుంది. యిలాంటి సమయాల్లో పట్టింపులు పనికిరావు, అన్నయ్యా! నీ కాళ్లు పట్టుకుంటాను వెంటనే బయలుదేరు అన్నయ్యా.

మధు: (దూరంగా జరిగి) చెల్లాయ్!

మనో: ఆమె అంత ప్రాధేయపడి చెప్తున్నది. కనీసం ఆమె మాటైన వినరా.

మధు: నో. ఎవరేం చెప్పినా నా మనస్సు మారదు. వ్యర్థంగా ప్రయాసపడొద్దు.

శార: అన్నయ్యా! నువ్వు యింతగా ద్వేషిస్తున్న నీతల్లి నిన్ను ఎంత గాఢంగా ప్రేమిస్తున్నదో నీకు తెలీదు. ప్రతిరోజు, ప్రతిక్షణం, నిన్నే తలచుకుంటూ, నీ క్షేమాన్ని కోరుకుంటూ, ఎన్నో దేవుళ్ళకు మ్రొక్కుతూ వుంటుంది. అన్ని బంధాలూ తెంచుకొని నువ్వు దూరమైన, తనుకన్న మమత మార్చుకోలేక నీ శ్రేయస్సునే కోరుతూవుంటుంది.

మధు: ఆమెని బాగా ఎరుగునట్లు మాట్లాడేస్తున్నావే!

శార: తెలుసు. నీకోసం ఆమె ఎంత తపిస్తూవుందో నాకు బాగా తెలుసు. నిజం చెప్పాలంటే, నీమీద బెంగతోనే నీ దిగులుతోనే, రోజు రోజుకీ నీరసించి యిప్పుడు మంచం పట్టింది. ఆమెని శత్రువుగా చూస్తున్న నీ ప్రవర్తన చూసే క్రుంగిపోయి, యిప్పుడు చావుకు సిద్ధమైయుంది.

మధు: శారదా! ఏమిటి నువ్వు మాట్లాడుతున్నది! నాతల్లి సంగతి నీకేం తెలుసు?

శార: కన్నతల్లి సంగతీ కన్న కూతు

కూతురుకి తెలియక యింకెవరికి తెలుస్తుందనయ్యా!

మధు: (ఆశ్చర్యపోతూ) కన్న కూతురా!?

శార: అవునన్నయ్యా. నిజంగా నేను నీ చెల్లెల్నే. మన తండ్రులు వేరైనా మనిద్దరం ఒక్క తల్లిబిడ్డలమే. నువ్వు అమ్మని వదిలి వెళ్ళిన తరువాత నేను పుట్టాను. అమ్మ నా కన్ని సంగతులూ చెప్పింది.

మధు: మరిన్నాళ్లూ ఎందుకీ నాటకమాడావు?

శార: క్షమించన్నయ్యా. నీ మనస్సు మార్చాలని, అమ్మపైన నీకు సదభిప్రాయం కలిగించాలని, ముఖ్యంగా నిన్ను చూడాలని వచ్చాను. కానీ యిప్పుడు అమ్మ పరిస్థితి విన్న తర్వాత నిజం చెప్పక తప్పలేదు. అన్నయ్యా! అమ్మ తప్పుని మన్నించు, వెంటనే బయలుదేరు.

మధు: బయలుదేరవలసింది నేను కాదు, నువ్వు. యిన్నాళ్లూ నా స్వంత చెల్లెలికంటె ఎక్కువగా చూసుకున్నాను. యిప్పుడు నా తల్లి కూతురువని తెలిసి నిన్ను అసహ్యించుకుంటున్నాను. యికమీదట నువ్వు నా చెల్లెలివికావు, నేను నీ అన్నను కాను, వెళ్ళిపో. దయచేసి నా ఎదురుగా నిలవొద్దు. గో ఎవే!

మనో: ఒరేయ్ మధూ! ఏమిటిరా నీ ఉద్రేకం? ఆమె నీ స్వంత చెల్లెలని తెలిసి సంతోషించాల్సిందిపోయి, యిలా ప్రవర్తిస్తున్నావు.

మధు: (కోపంగా) మనూ! ఆఖరిసారి చెప్తున్నాను, నా పెర్సనల్ ఎఫైర్స్‌లో కలుగజేసుకోవద్దు. శారదా! యూ ప్లీజ్ గేటవుట్!

శార: అన్నయ్యా! నన్ను క్షమించన్నయ్యా. నువ్వు నన్ను కొట్టినా, తిట్టినా ఫర్వాలేదు. కానీ నీ కాళ్ళు పట్టుకుని ప్రాధేయపడ్తున్నాను, ఒక్కసారి యింటికిరా అన్నయ్యా!

మనో: మధూ! వెళ్ళరా.

శార: అన్నయ్యా!

మధు: నో. మీరెంత ప్రాధేయపడినా వెళ్ళను. వెళ్ళండి. అంతా వెళ్ళండి. గెటవుట్! శారదా! పో!

[రాజారావు, తూలుతూ వచ్చి, సంతోషంగా మధుని షేక్‌హాండ్ యిస్తూ-]

రాజా: థ్యాంక్యూ! థ్యాంక్యూ! ఎన్నాళ్ళకి ఒక మంచి పని చేశావురా. బ్రదర్ యిన్‌లా! ఈ సుముహూర్తం కోసమే కాచుకుని వున్నాను. (శారదతో) శారదా! రా! వాడు పొమ్మన్నా వుంటానని ఏడుస్తావేంటి. నేను రమ్మంటున్నాను, ఆనందంగా నవ్వుతూ వచ్చేయ్.

శార: (ఏడుస్తూవుంది.)

రాజా: పోనీ ఏడుస్తూ వచ్చినా ఫర్వాలేదు, రా, రా మరి. (శారదని పట్టుకో బోయాడు.)

మధు: రాజా!

రాజా: ఇంకా ఎందుకరా రంకెలు? నీకు పనికిరాని నీ చెల్లెలు నా కెంతో పనికొస్తుంది. అందుకే తీసు కెళ్తాను జాబీగా, ఖుషీగా!

మధు: యూ రాస్కెల్! (కొట్ట బోయాడు.)

మనో: మధూ! (అడ్డు వెళ్లాడు.)

రాజా: రాస్కెల్?! యిప్పుడే కదరా రాస్కెల్ దాన్ని "నువ్వు నా చెల్లెలివి కాదు, నేను నీఅన్నను కాదు" అని అన్నావు. అది ఎలా పోతే నీకేం, ఎవరితో పోతే నీకేం? యిన్నాళ్లూ మా యిద్దరికీ ఎడబాటు కలిగించి, యిప్పుడు పొమ్మంటున్నందుకు, నిన్నే నేను కన్నతల్లే అక్కరలేని వాడికి చెల్లెలిమీద ప్రేమవుంటుందా? నువ్వు వాణ్ణి చాలా తేలికగా మార్చేయాలనుకున్నావు. కానీ వాడిమనస్సు ఎలుగుబంటి తోలు లాంటిది. తెలుపుచేయడం నీ తాతతరం కాదు, పద.

శార: (ఏం మాట్లాడక నిలబడింది.)

రాజా: ఏం యిక్కడేవుండి వాడిని తెలుపు చేస్తూ సైనుంతా వేస్టు చేస్తావా, లేక నాతో వస్తావా?

శార: వస్తానండీ.

మధు: (కోపంగా) శా...రా!

శార: (లెక్క చెయ్యకుండాచే) వస్తానన్నయ్యా!

రచన: విజయబాబు

రాస్కెల్, స్కౌండ్రెల్, విలన్ అని తిట్టాలి.

మధు: నోర్ముయ్ త్రాగుబోతువెధవ! (రాజారావుని కొట్టబోయాడు.)

శార: (అడ్డం వచ్చి) అన్నయ్యా! వారిని కొడ్తే ఊరుకునేదిలేదు.

మధు: (ఆగిపోయి) శారదా!?

రాజా: ఊరుకుంటే కొట్ట కేం చేస్తాడు? కానీ, వాడు కొట్టినా, తిట్టినా ఊరుకున్నానంటే నీ కోసమే. యిప్పటి కయినా వాడి మనస్సు ఏలాంటిదో తెలుసుకున్నావు. అంతేచాలు. అయినా,

మనో: (శారదదగ్గరికొస్తూ) ఏమండీ!

రాజా: ఏమండీ? పిట్ట మనకి దక్కకుండా దూరంగా ఎగిరిపోతున్నదని బాధగా ఉందాండీ? ఈ త్రాగుబోతు వెధవ తీసుకుపోతున్నాడని ఈర్ష్యగా ఉందాండీ?

మనో: ఒరేయ్ రాజా! అసలే వాడు కోపంగా ఉన్నాడు. దయచేసి నువ్వు వెళ్ళి......

రాజా: వెళ్ళిపోతానురా. కానీ పిల్ల నాతోనే వస్తానంటూందే!

(శారదతో) ఏం పిల్లా! ఉంటావా యిక్కడ?

శార: ఉండను.

మధు: (కోపంగా చూశాడు ఆమె వైపు.)

మనో: ఏమండీ! మధు కోపంతో ఏదో అన్నాడని మీరుకూడా తొందర పడటం......

మధు: తల్లి బుద్ధులు ఎక్కడికి పోతాయ్!

రాజా: (కోపంగా) మధూ! నన్ను తిట్టినా ఊరుకుంటాను గాని, నా శారద మనసు నొప్పించే మాట ఒక్కటన్నా సహించను. ఆమెనేకాదు ఆమె తల్లిని కూడా!

మధు: ఓహో! ఎంత ప్రేమ పుట్టుకొచ్చింది. కూడావస్తానన్నంతమాత్రాన స్వంత పెళ్ళాన్ని వెనకేసుకొచ్చినట్లు దాన్ని, దానితల్లినీ కూడ వెనకేసుకొస్తున్నాడు మొనగాడు!

రాజా: ఏం? యిన్నాళ్ళూ నువ్వామెని స్వంత అన్నలాగ సపోర్టు చెయ్యలేదూ? యివ్వాళ నీ చెల్లెలని తెలిసేసరికి పరాయిదాన్ని చేశావు. కానీ. నిజం చెపుతున్నాను విను. యిన్నాళ్ళు ఆమెని పరాయిపిల్ల వెంటపడిన వాడిలా నటించిన నేను, ఆమెకి పరాయివాడిని కాను. స్వంత భర్తని.

మధు: ఏమిటీ!

మనో: భర్తా!!

రాజా: (మామూలుగా మాట్లాడుతూ) యస్. హజ్బెండ్! ఆమె నా భార్య, అగ్నిసాక్షిగా పెండ్లాడిన నా అర్ధాంగి. ఆమె నీ చెల్లెలని పెండ్లయిన తర్వాతే తెలిసింది. నీ కోసం నీ తల్లి పడుతున్న ఆవేదన, నీ చెల్లెలు నిన్ను చూడాలని పడుతున్న ఆరాటం తెలుసుకుని, నువ్వు మారితే సంతోషించే వాళ్ళలో మొదటివాణ్ని నేనే గనక, ఈ నాటకం ఆడాను. నేను నిజంగా త్రాగుతున్నానని మీకు నమ్మకం కలిగించి, నీతో వైరంగా నటించాను. నీ చెల్లెలు నీతో వుంటూ, నీలో మార్పు తేగలుగుతూ వుంటే సంతోషించాను. కానీ. యిప్పుడు నీ తల్లినీ, నీ చెల్లెల్ని

ఒబ్ యీడియన్స్

* గోల చేస్తున్న కుర్రాణ్ణి తండ్రి పిలిచి "కూర్చో!...." అన్నాడు,

"నేను కూర్చోను!" అన్నాడు కుర్రాడు.

"ఐతే నిలబడు....ఆ విధంగానన్నా నేను చెప్పింది చేసిన వాడివౌతావు!" అన్నాడు తండ్రి.

నిందిస్తూ ఆమె ఎంత ప్రాధేయపడినా నీలో మార్పు రానందుకు విచారిస్తూ వున్నాను. నాకూడా ఇంతకు మునుపే టెలిగ్రాం వచ్చింది. అక్కడ అత్తగారు చావుబ్రతుకుల్లో వుంటే, ఇక్కడ మేము నీతో నాటక మాడుతూ కూర్చుంటే, ఆమెని చివరిసారి చూడటానికి కూడా నోచుకోలేమనే భయంతో శారదను తీసుకువెళ్ళడానికే వచ్చాను మధూ! మనిద్దరం ఎంతో అన్యోన్యంగా ప్రాణస్నేహితులంగా మెలిగాం. మనకి తెలియకుండానే మన స్నేహం బంధుత్వంగా మారింది. బావా! మిత్రుడిగా, బావగానే నెప్పుడూ నీ శ్రేయస్సు కోరేవాడిననే నమ్మకంవుంటే, నా ప్రార్ధనకూడా విను. అత్తయ్యా అక్కడ నీ కోసం ఎదురుచూస్తూవుంది. నువ్వు లేకుండా మే మిద్దరమే వెళితే, నిరాశ చేసుకుని ఆమెగుండె ఆగి...(దుఃఖాన్ని దిగమ్రింగుకుని) మధూ! బావా! నీకు ప్రాణదానం చేసిన ఆ తల్లిప్రాణం కాపాడటం నీ కనీసధర్మం. అన్నీ తెలిసినవాడివి. ఇంతకంటే నేనేం చెప్పేది. దయచేసి బయలుదేరు. ప్లీజ్.

శార: అన్నయ్యా! ఆయన చెప్పింది నిజం అన్నయ్యా. నువ్వు లేకుండా మేం వెళితే చాల ఘోరం జరిగిపోతుం

దని భయంగా వుంది. బయలుదేరు అన్నయ్యా.

మనో: మధూ! వెళ్ళరా. యిందరు చెబుతూంటే కాదనడంభావ్యంకాదురా బయలుదేరరా.

శార: రా అన్నయ్యా! (చెయ్యి పట్టుకుంది.)

రాజా: పద బావా వెళదాం (మరో చెయ్యి పుచ్చుకున్నాడు.)

మనో: మధూ! వెళ్ళరా (వెనకనుంచి నెట్టుతున్నాడు.)

[మధు, తనకు తెలియకుండానే రెండడుగులు నడచి, గిరుక్కున తిరిగి చేతులు విదిలించుకుని]

మధు: నో. నో. నో.

[అంటూ. గబగబా టేబిలుదగ్గరి కెళ్ళి, సొరుగులోని పిస్టలుతీసి, సీరియస్‌గా వాళ్ళ ముగ్గురివైపు చూపించి, తర్వాత వెంటనే పిస్టల్‌ని తన తలకు ఆన్చి]

మధు: వెళ్ళండి. అందరూ ఇక్కడ నుంచి వెళ్ళిపోండి. యింకొక్క క్షణం మీరు నా ముందుంటే కాల్చుకుచస్తాను. నేను బ్రతకాలనుకుంటే వెంటనే యిక్కడనుంచి వెళ్ళిపోండి.

శార: (బెదిరిపోయి) అన్నయ్యా! అంతపని చెయ్యొద్దన్నయ్యా. మేం వెళ్ళిపోవడమే నీ కిష్టమయితే వెంటనే వెళ్ళిపోతాం. అంత ఘోరం తలపెట్టకు. (రాజారావుతో) ఏమండీ! పదండి.

రాజా: (అదిరిపడి) మధూ! వెళిపోతాంరా. దయచేసి నువ్వు మాత్రం ఏ అఘాయిత్యానికీ తలపెట్టకు. ముఖ్యంగా నీ తల్లి తరఫున నిన్ను ప్రార్థిస్తున్నాను. (నమస్కరించాడు) శారదా!


శార: అలాగే నండి. సూట్‌కేస్ తీసుకొస్తానుండండి (లోపలికి వెళ్ళింది.)

మనో: (మెల్ల మెల్లగా మధుదగ్గరికొస్తూ) మధూ! వెళ్ళిపోతె నంటున్నారుగా. పిస్టల్ తీసెయ్. అక్కడ దాన్ని నువ్వు పెట్టుకొని నిల్చుంటే మాకు భయంగావుంది. తీసెయ్‌రా, వెళ్ళిపోతున్నారుగా (అతని చేతిలోని పిస్టల్ మెల్లగా తీసుకుని, కుర్చీలో కూర్చోబెడుతూ) కూర్చోరా (రాజారావు దగ్గరికొచ్చి) రాజా! నీ మంచితనాన్ని అర్థం చేసుకోలేక నీపట్ల అసహ్యంగా ప్రవర్తించినందుకు మమ్మల్ని క్షమించు. ప్లీజ్ ఎక్స్‌క్యూజ్.

రాజా: మనలో మనకి ప్లీజులు, ఎక్స్‌క్యూజులు ఏమిటిరా? కానీ, మధుకే నా మీద కోపం తగ్గలేదు, అందుకే బాధపడ్తున్నాను.

మనో: యిప్పుడు వాడిమనస్సు బాగులేదు. వాడికి నువ్వంటే ఎంత గౌరవమో నీకు తెలీదూ? నువ్వు త్రాగుతున్నావని పాపం ఎంత బాధపడేవాడో నాకు బాగా తెలుసు. నీ మంచితన్నానే ఎప్పుడూ పొగుడుతూ వుండేవాడు.

(అంటూ తనచేతిలోని పిస్టలు రాజా



రావు కిచ్చి, దాన్ని దాచేయమని సైగ చేశాడు. రాజారావు దాన్ని జేబులో పెట్టుకొన్నాడు. శారద సూట్ కేస్ తో వస్తూ)

శార. వెళ్తాం పదండి.

రాజా: (మధు దగ్గరికికొచ్చి) వస్తాం బావా!

మధు: (జవాబు చెప్పడు.)

శారద: అన్నయ్యా. నేను చేసిన పొరపాట్లు మన్నించు. అమ్మతో_నువ్వు వస్తున్నావనే చెప్తాను. తర్వాతైనా, అమ్మమీద ప్రేమతో కాకపోయినా, ఆమెని ద్వేషిస్తూనే ఒక్క_సారి చూచి వెళ్ళు. నువ్వు కనిపిస్తేచాలు, అమ్మ బ్రతుకుతుంది. (కళ్ళనీళ్ళతో) వస్తా నన్నయ్యా! (అతని కాళ్ళకి మొక్కి_ కదలింది.)

మధు: (అచేతనంగా వుండి పోయాడు)

శార: (మనోహర్ తో) వస్తామండీ.

మనో: వెళ్ళిరామ్మా.

రాజా: వస్తారా మనూ!

మనో: అలాగేరా

(రాజారావు, ఏడుస్తున్న శారదని ఓ దార్చుతూ బయటికి తీసుకెళ్ళాడు. మనోహర్ కాస్సేపు వాళ్ళు వెళ్లినవైపే చూసి, తర్వాత మధు దగ్గరికొస్తూ)

మనో: పాపం రాజా ఎంత మంచి వాడురా! నీ చెల్లెన్ని పెళ్ళిచేసుకుని, యిన్నాళ్ళూ ఆమెకి ఎడంగా వుంటూ, నీ చేత తిట్లు, తన్నులూ తిన్నాడంటే వాడికి నీ చెల్లెలిమీద ఎంత ప్రేమో, మీ అమ్మపైన ఎంత గౌరవమో తెలుస్తోంది. మీ చెల్లెలు కూడా...

మధు: మనూ! ప్లీజ్ లీవ్ మి ఎలోన్ (అరిచాడు విసుగ్గా)

మనో: (దెబ్బతిని) ఎక్స్‌క్యూజ్ మీ. వస్తారా కానీ ఒక్క రిక్వెస్టు. నేను వెళ్లిన తర్వాత ఏకాంతంగా ఆలోచించు. సమయం మించిపోయినాక విచారించాల్సి వస్తుంది. తల్లి తప్పుచేస్తే సహించి, పెళ్ళాం తప్పుచేస్తే దండించాలి అంటారు. పోనీ, నీ చెల్లెలు చెప్పినట్లు, నీ మనస్సు మార్చుకోకుండానే, ఆమెని ద్వేషిస్తూనే ఒక్కసారి వెళ్ళొస్తే మంచిదని నా ఉద్దేశ్యం తర్వాత నీ యిష్టం. వస్తారా (గబగబా బయటికి వెళ్ళిపోయాడు బాధగా)

(నేపథ్యంలో పాట వినిపించింది)

ఎవరు పతితయో, ఎవరు పావనియో!
ఎవరి తండ్రి ఎవరో?!
ఎవరు అన్నయో, ఎవరు తమ్ముడో!
ఎవరి చెల్లెలెవరో?!
ఎవరికి **తెలుసు?**
ఎవరికి తెలుసు, ఏ నరునికి **తెలుసు?**
తెలిసిన వారెవరు?__బంధం__
తెలిపే వారెవరు?

(మధు పాట మధ్యలో ఆలోచిస్తూ లేచాడు. అటూయిటూ రెస్టులెస్‌గా తిరిగాడు. తర్వాత టెలిగ్రాం తీసి చదువుతూ)

మధు: మదర్ యిన్ డెత్ బెడ్_ డెత్ బెడ్ (కసిగా దాన్ని టేబిల్ పైన కొట్టాడు. అటూయిటూ తిరిగాడు. ఉత్తరం తీసి చూచాడు. శారదగొంతు వినిపించింది)

శారద గొంతు: నా ప్రాణ సమానమైన చిరంజీవి మధుకు, నీ తల్లి ప్రేమతో దీవించి వ్రాయు ఉత్తరం...

మధు: హుం, ప్రాణసమానం, ప్రేమ (ఉత్తరం మూడటం మానేసి కూర్చీ మీద కూలబడ్డాడు. మళ్ళీ ఉత్తరం వైపు చూచాడు. అందులోంచి మాటలు వినిపించినట్లు శారద గొంతు వినిపించింది.)

శారదగొంతు: ఆ పరిస్థితిలో నిజంగా చచ్చిపోయేదాన్నే, కానీ నీ కోసమే బ్రతికాను.

మధు: (ఉత్తరం తిప్పి చివర చూశాడు.)

శారదగొంతు: ఒక్కసారి వచ్చి 'అమ్మా'! అని అంటేచాలు మధూ! తప్ప

ఆర్ట్ ఆఫ్ లవ్

* క్రిస్మస్ కార్డులు పరిశీలిస్తూ "నా జీవితంలోని ఏకైక ప్రేయసికి...." అని వున్న కార్డులు ఆరు కొనుక్కున్నాడొక ప్రణయారాధకుడు.

కుండా వస్తావుకదూ? ఒక్కసారి 'అమ్మా'! అని పిలుస్తావు కదూ?

మధు: నో, రాను, నిన్ను అమ్మా అని పిలిచి ఆ పవిత్ర పదాన్ని కలుషితం చెయ్యను. రాను, (ఉత్తరాన్ని చించి పారేశాడు. యింతలో మనోహర్ గొంతు వినిపించింది)

మనో గొంతు: మధూ! తల్లి ఋణం ఎన్ని జన్మలెత్తినా తీర్చలేం కనీసం ఆమె చివరికోరికైనా తీర్చడం నీ ధర్మం రా.

శార గొంతు: అన్నయ్యా! నిజం చెప్పాలంటే నీ మీద బెంగతోనే, నీ దిగులుతోనే రోజు రోజుకీ నీరసించి యిప్పుడు మంచం పట్టింది.

రాజా గొంతు: మధూ! బావా! నువ్వు లేకుండా మేమిద్దరమే వెళ్తే, నిరాశ చేసుకుని, ఆమె గుండె ఆగి...

శార గొంతు: అన్నయ్యా! అమ్మ మీద ప్రేమతో కాకపోయినా, ఆమెని ద్వేషిస్తూనే ఒక్కసారి చూసి వెళ్ళు.

మనోగొంతు: సమయం మించిపోయి నాక విచారించాల్సి వస్తుంది. ఒక్కసారి వెళ్ళొస్తే మంచిదని నా ఉద్దేశ్యం

శార గొంతు: అన్నయ్యా!

మనో గొంతు: మధూ!

రాజాగొంతు: బావా!

శారగొంతు: అన్నయ్యా!

మనోగొంతు: మధూ!

రాజాగొంతు: బావా!

(తెరలు తెరలుగా వస్తున్న ఈ మాటలు విని మధు ఉక్కిరి బిక్కిరై చివరికి పెద్దగా అరుస్తూ)

మధు: నో రాను, వెళ్ళండి. అందరూ వెళ్ళిపోండి నేరాను వెళ్ళండి.

(అతని పిచ్చి అరుపుకు అన్ని గొంతుకలు ఆగిపోయాయి. యింతలో రఘురామయ్య "మధూ" అనిపిలుస్తూ హడావుడిగా వచ్చాడు. మధు అదేమూడ్ లో అతన్ని కూడా "వెళ్ళండి" అంటూ అరుస్తూన్నాడు)

రఘు: మధూ!

మధు: (తేరపారజూసి) బాబాయి! వచ్చావా? చూశావా బాబాయివీళ్ళంతా కలిసి ఎంత నాటకమాడారో, నన్నెంత ఫూల్ ని చేశారో?

రఘు: ఆ విషయాలన్నీ తర్వాత మాట్లాడుదాం. ముందు నువ్వు బయలు దేరు.

మధు: ఎక్కడికి బాబాయి?

రఘు: చెప్తాగా ఆ ఆ అమ్మా యెక్కడ?

మధు: యిప్పుడే వెళ్ళిపోయింది. బాబాయి! అది ఎవరో కాదు. నా తల్లి కూతురు. మన రాజారావు దాన్ని పెళ్ళి చేసుకున్నాడట. నన్ను మార్చాలని ప్లాను వేసుకుని యిక్కడి కొచ్చారు. ఈ విషయం యిప్పుడే తెలుసుకుని అందర్నీ తరిమాను. నీ మాట వినకుండా ఆమె నిక్కడ వుంచినందుకు బాధ పడుతున్నాను. క్షమించు బాబాయి.

రఘు: క్షమించాల్సింది నువ్వేబాబూ వాళ్ళాడిన నాటకంలో నాకూ పాత్ర వుంది.

మధు: (ఆశ్చర్యపోతూ) బాబాయ్!

(సశేషము)

పరమార్ధం లేనే లేదా?

యం. రామకోటి

అడవులలో ఆకులు మేపి
లోకాలకు మేలొనరించిన
మహనీయులు మానవులంతా
కనుమూసిరి కాలం ఒడిలో

వినిపించిన మానవ వాణి
కంపించెను బహు ముఖాలలో
ప్రసరించెను ఆయా స్వరాల
భావనలో వైవిధ్యంతో

చేసే ప్రతి పుణ్యం పాపం
శాస్త్రంలో సమ్మతి పొందును
చెప్పే ప్రతి అబద్ధానికీ
వుంటుందొక వేద ప్రమాణం

యాచించిన వామనవడుగు
లెక్కించెను బలివాసాలు
తనువిచ్చే రాధేయునికే
తలపెట్టెను ఘోరం సురపతి.

'క్షంతవ్యుడు పండిత దోషి'
కాదని నశియించెను భూపతి
ధర్మంలో సూక్ష్మం ఎరుగని
పాలకుడీ లోకానికి చెద

అందుకనే భార్గవ రాముడు
చెండాడెను నృపతుల శిరములు
దర్పంలో మించిన రాముడు
రాగానే స్తోత్రం చేసెను.

దౌర్జన్యం న్యాయసమ్మతం
గావించగ దేవుడు సైతం
ధరియించెను భూసుర వేషం
ఏమైనా ధర్మం కోసం.

దక్షిణాది అగ్రమనీషి
చరిత్రలో ప్రసిద్ధికెక్కెను
కౌటల్యస గోత్రజుడాతడు
అర్ధశాస్త్ర పారంగతుడు

నందులలో కలహం పెంచి
దాసిజునొక రాజును చేసెను
యవనులతో చేతులు కలిపి
పరపాలన పునాది వేసెను.

స్పేనిష్లూ. బుడత కీచులూ
దోపిడికై కొట్లాడగా
భూగోళం పంచి యిచ్చిరి
మత గురువులు ఫర్మానాలతో

భూపతులను బలి గావించి
భూభాగం దానం చేసెను
భూసురులకు జామదగ్ని
ధర్మానికి రక్షణ లేదని.

రామనామ మంత్ర జపంలో
సత్య వాక్కు సంస్కృతి జేసె
గాంధీజీ దేశం కోసం
నియమించెను దాయవారసుని

దేశం తమ పిత్రార్జితం
ప్రజలేమో పమిష్టి కుటుంబం
వారసులే నాయకులైతే
అడిగేందుకు నువ్వెవరంటూ?

ఏ నోములు నోచెనో భారతి
యీనాటికి పట్టెను యీగతి
సంతతిలో చాలా భాగం
యాచకులూ, స్తోత్ర పాఠకులు

కాకుంటే కపట లౌకికులు
లేకుంటే నటులూ, విటులు
సమయానికి కావలసొస్తే
తల్లినైన నారుస్తారు.

తమ ఆటలు చెల్లేదాకా
కుబేరులని కవితలు అల్లి
తమ బాటకు అడ్డు తగిలితే
దృగ్గాజిగ చిత్రించేరు

చరఖాతో బురఖాతోను
సాధించిరి ఘన విజయాలు
గిర గిరమని కళ్లు తిరగగా
మూర్ఛిల్లెను భారత జాతి

'ఎవరి కర్మ వారిది మనకేం
మన యింట్లో గాదులు నిండెను
పిల్లవాళ్ళు పరీక్ష తప్పరు
మన పశువులు వట్టి పోవవివి

కానంచే లొంగని దెవ్వరు?
ఓటిస్తే తప్పేముంది?
ఏమైనా వచ్చేదుందా?
ఎవడైతేం మనకేమండీ!'

దేశంలో జన వాక్యమ్మిది
వృషభాలకు మంచి రోజులు
కర్తవ్యం శాస్త్రఘోషితం
ఆజ్ఞలు, నిర్వీర్యులు, పౌరులు

లోకాలకు క్షేమం కోసం
ప్రభవించిన జ్ఞానమనీష
స్వార్థంతో లాభం కోసం
గైకొన్నది రాక్షస వేషం

జాతికి ఒక ప్రతిష్ఠ లేదా!
పౌరునకిక దిక్కే లేదా!
సాధించిన స్వాతంత్ర్యానికి
పరమార్థం లేనే లేదా?!....



అన్యాయం

డి. వారనాద్ రెడ్డి

ఆపరేషన్ థియేటరు సినిమా సెట్టింగులా అందంగా వుంది. తుడిచిన అద్దంలా శుభ్రంగా వుంది. కల్లాకపటం తెలీని మనసులా నీటుగా వుంది.

ఆ థియేటరు మధ్యలో కాళ్లూ చేతులేని స్టెయిన్‌లెస్ స్టీలు బల్ల వుంది. ఆ బల్ల మనిషి పడుకోడానికి సరిపోతుంది. ఆ బల్ల నడుం లేని పిల్ల సర్కసు చేసేటట్టుగా కావల్సిన ఏంగిల్లో తిరుగుతుంది. కావల్సిన ఏంగిల్లో ముడుచుకుంటుంది.

ఆ పక్కనే అద్దాల బల్ల వుంది ఆ బల్లకు నాఉగు కాళ్ళూ, నాలుగు చక్రాలు వున్నాయి ఆ బల్ల మీద తెల్లటి గుడ్డ పరిచి వుంది. ఆ గుడ్డ మీద కలవాళ్ళ

అధికారంలా కత్తులూ, కటారులూ వున్నాయి. అవి జిగ్‌జిగ్‌మని అధికారుల జులుంలా మెరుస్తున్నాయి.

థియేటర్లోకి కొండయ్యను స్ట్రెచ్చర్ మీద తీసుకు రాలేదు. మోసుకొని కూడా తీసుకు రాలేదు. నడిపించే తీసుకు వచ్చేరు

కాని కొండయ్య ద్వారం దగ్గరే నిలుచుండి పోయేడు.

కొండయ్య ముప్పై అయిదు ఏళ్ళ వయసుతో, అరవై కేజీల ఒళ్లుతో, తెల్లటి పంచిలో నల్లటి ఒళ్ళుతో, గజగజ ఒణుకుతో చేతులు కట్టుకొని నరక ద్వారం దగ్గర నించున్నట్టుగా నిలుచుండి పోయేడు

అతనికి తొడల దగ్గర చిన్న ఆపరేషను చేయాల్సి వుంది. కాని అదేదో పెద్ద ఆపరేషనను కొని, పెద్ద భయపడి పోతున్నాడు కొండయ్య.

భయపడ్తున్న కొండయ్యను నవ్వుతూ బల్ల మీదకు ఆహ్వానించేడు రామారావు.

రామారావు డాక్టరు.

ఆ డాక్టరే సర్జను. ఆ డాక్టరిదే ఆపరేషను థియేటరు దానికి ఆ కొని వున్న ఆసుపత్రంతా అతనిదే! పేషంట్లు యిచ్చే ఫీజులు అతనికే! కంపౌండరు, నర్సులు, పాకీవాళ్లు అంతా అతని దగ్గర పనిచేస్తున్న వాళ్ళే!

డాక్టరు ఆహ్వానాన్ని తిరస్కరించలేక, తిరస్కరిస్తే రోగం కుదర్దు గనక ఆ బల్ల దగ్గర కెళ్ళేడు. వెళ్ళి ఆ బల్లను చూసి శవపేటికను చూసినట్టుగా జడుసుకున్నాడు

ఆ బల్ల ఎంత మందికి ప్రాణాలు పోసిందో ...? ఎంత మంది ప్రాణాలు తీసిందో. ...!!

బల్ల చుట్టూ డాక్టరూ, కంపౌండరూ, ఒక తెల నర్సూ, ఒక నల్ల నర్సూ వున్నారు వాళ్ళ బట్టలు తెల్లగా వున్నాయి. వాళ్ళ మూతులకు తెల్లటి గుడ్డలున్నాయి. వాళ్ళ చేతులకు తెల్లటి గ్లౌజులున్నాయి.

''పడుకొండి'' అంది తెల్ల నర్సు.

పడుకున్నాడు కొండయ్య.

''భయపడకండి'' అంది నల్ల నర్సు.

భయపడుతున్నాడు కొండయ్య.

కొండయ్యకు ఆపరేషను చేయాల్సిన భాగం మీదకు కంపౌండరు చక్రాల మీద పోజుగా నించున్న లైటుని తీసుకొచ్చి, ఫోకస్ చేశాడు. ఆ లైటు ఎటు బడితే అటు తిరగ్గలదు. ఆ లైటు డయామీటరు అడుగున్నర వుంటుంది.

నల్లనర్సు అతని నల్లటి కాళ్ళమీదున్న ఆ ఒక్క తెల్ల పంచినీ విప్పేసింది.

కొండయ్యకు చచ్చినంత సిగ్గేసింది. థియేటరు చీకటిగా వుంటే సిగ్గు తగ్గుతుందేమోనని కళ్ళు రెండు చేతుల్తో మూసేసుకున్నాడు.

కంపౌండరు ఆ రెండు చేతుల్నీ కళ్ళ మీంచి తీసేసి గుండెల మీద వేసేడు.

నర్సు గుండెల మీద కాదు—

కొండయ్య గుండెల మీదే!

కొండయ్య గుండె అదురుకు. గుండె మీదున్న కొండయ్య చేతులు బెదురుతున్నాయి.

అతని చేతులు మీద తెల్లటి గుడ్డ కప్పింది తెల్లనర్సు.

"నీకేమైనా బాధగా వున్నా. ఏమైనా చెప్పాలనిపించినా నోటితో చెప్పు. కాని

తెరచి చూశాడు. డాక్టరు తలకాయ. తెల్ల నర్సుజుట్టు ముడి తప్ప మరేం కనిపించ లేదు.

"ఇప్పుడు నెమ్మదిగా, తిరుము ఇంజక్షన్ ఇస్తాను. కంగారు పడకండి" అన్నాడు డాక్టరు.

"అబ్బే! కంగారెందుకు పడతానండీ" —కంగారు పడిపోతున్నాడు కొండయ్య కళ్ళు గట్టిగా మూసేసుకున్నాడు.

తియ్యని మాటలతో మోసాన్ని నిజంగా సృష్టించే మహానీయుల కబంధహస్తాలలోనే నలిగి, నశించిపోతారు—ఎప్పుడూ అన్యాయాలను ఖండిస్తూ మనుగడ సాగించే అమాయకులు.

చేతుల్తో చెప్పకు. చేతులు గుండె మీంచి తీయకు పొరపాటున లేవకు జాగ్రత్తగా వుండాలి. అర్ధమయిందా?" అన్నాడు డాక్టరు.

కాని ఏ క్షణంలో చేతులు 'పొజిషన్ నుంచి తీసేస్తానేమో యని, గభాల్న లేచి పోతానేమో యని భయపడుతున్నాడు కొండయ్య.

జరిగే ఆపరేషన్ కనిపించకుండా కొండయ్య నడుందగ్గర చిన్నతెర ఎరేంజ్ చేశాడు కంపౌండరు. కొండయ్య కళ్లు

ఇంజక్షన్ ఇస్తుంటే కొండయ్యకు అంత బాధ కలగలేదు గాని, కల్గుతున్నది 'భయం'.

"నీ పేరు కొండయ్య కదూ!"—అతని పేరు కొండయ్యని తెలిసే అడిగేడు డాక్టరు రామారావు.

"అవునండి"

"ఏంపని చేస్తుంటావు?"

"నా పనేటా? సూడండి! మీరు డాక్టర్లు మనుషుల్ని కోస్తారు. కోసి మరామత్తు సేత్తారు. సేసి కోసిన చరీరాన్ని అతికిం

చేస్తారు. నానూ అంతేనండి. మీలాగే కొ సేత్తాను అతికించేత్తాను. ఏటి? మను షుల్ని కాదండీ ప్లేట్లుని. పై పుల్నిని'' అని అందామనుకొని అనలేక 'వెల్దరునండి' అన్నాడు.

''కొండయ్యా: మీ కంపెనీలో మెడి కల్ ఫెసిలిటీసు — అంటే వైద్య సదు పాయాలు బాగుంటాయి కదూ?'

''అవునండి కాని డాట్రు బాబూ అది మూన్నాళ్ళ ముచ్చటమాత్రవేఁనండీ.''

''అదేం?''

''అదేనండి. వచ్చేనెల కానించి వెధవ 'ఇయ్యెన్సయ్య అస్పత్రే'మాకు గతండి''

ఇ. యస్ ఐ (ఎంప్లాయీస్ స్టేట్ ఇన్సూరెన్సు కార్పొరేషన్)పారిశ్రామిక ఉద్యోగుల సౌకర్యార్థం ఉద్దేశించబడిన చట్టబద్ధమైన సాంఘిక భద్రతా పథకమని ఇ యస్ ఐ, రీజనల్ డైరక్టరు డైర క్టుగా హైదరాబాదునుంచి కొండయ్య దగ్గ రొచ్చి నచ్చజెప్పినా' నా నమ్మను' అని ముఖంమీదే అనేస్తాడు కొండయ్య.

''అలాగా. అయితే ఇ. యస్. ఐ. అస్పత్రి మంచిదికాదా?''

''ఎటీ డాట్రూ! తెల్చేఅడుగుతూండా! తెలవక అడుగుతూండా?'' చేతుల్తో బుర్ర గోక్కుందా మనిపించింది కొండయ్యకి. కాని చేతులు కదపగూడదుగా! అంచేత ఆ ఉద్దేశం విరమించుకొన్నాడు.

''అదేటండీ' అలాగంతారు! ఇంత వర్కూ మా కిష్టవొచ్చిన డాట్రుకాడ వచ్చినట్టుగా వైజ్జిం తీసుకుంటున్నానండి. మా డాట్రు వరమగారు కూడా మా రాజండి. ఆ బాబుకి చేతులెత్తి మొక్కాల. ఆ బాబు రొగవొచ్చి నోళ్ళందర్నీ ఎం చక్కా సూస్తాడు. ఆబాబుకి చేతగాకపోతే ఫెసలిష్టులు ఏదో అంటారు సూశేరా అదే మీ లాంటోళ్ళకాడికిపంపుతాడు సూడండీ తమరు నాప్రీసన్‌కి రెండొందలఖాతా దన్నాడు. నాను సరేనన్నాను. మీరు మూ డొంద లవుతాదన్నా నాను సరేనంతాను. ఎందుకెరికాండి. తవఁరు డబ్బు ముట్టి నట్టు రచీదు ఇచ్చేత్తారు కదేటి! ఆ రచీదు మావుఁ కంపెనీకి సూపిస్తే మావుఁ రోగా నికి ఖర్చు ఎట్టిన డబ్బంతా-ఎంతయినా- ఇచ్చేత్తాదండి కంపెనీ. అంటే ఏటన్నా మాటా మంచి వైజ్జం దొరికేనాది. ఖర్చె ట్టిన డబ్బొచ్చేసినాది కాదండీ .. డాట్రు బాబూ మీ కిదంతా తెలవదంటే నా నమ్మ నండి.''

డాక్టరు పైకి నవ్వేరు గాబట్టి కొండ య్యకు నవ్వు వినిపించింది.

నర్సులు నవ్వగూడదు కాబట్టి కొండ య్యకు వాళ్ళనవ్వులు వినిపించలేదు

'డాట్రు బాబుగారి ముఖం సూత్తేనే మాటాడ్డానికి భయవేసింది- అలాంటిది నాతో డాట్రు డాట్రుతోనే నాను ఎన్నాళ్లో ఎరుగున మను సుల్లాగా మాటాదేసు కుం తున్నావేటి? ఇపుడు నాకంత భయంవేయ దం లేదేటి?... అసలందుకనే వోఁ డాట్రు

బాబు నన్ను మాటల్లో పెడ్తూంటః.... అరె తన్పదియ్యా. అందుకే అళ్లని డాచేర్ల న్నారు మరి.'

"అదంతే నా క్కొద్దిగా తెల్పనుకో. కాని యీ. యస్. ఐ. మంచిది కాదని మాత్రం తెలీదు."

"అదేం ఈ యన్పయ్యండి దరిద్రం. దానిమీద మన దరమానుపత్రి నయం."

"ఆహా!"

"ఔనండి. దానిసంగతి నాకు బాగెరిక. నాకు ఇంతకుముందు ఏంజేసిన ప్రయివేటు కంపెనిలో యీ యస్పయ్యి ఆసుపత్రం చేటో మా బాగా అనుబవండి. అక్కడ ఎలాంటి జబ్బుకైనా రంగునీళ్ళూ ఏ పీసీ మాత్రలూవండి అదీ నీ ఆటికొసం దూటీకి పెంపెట్టి పొద్దల్లా లైనులో విల బొవి ఏడిగా పులుకాయల పగోడికైనా వద్దండి ఆ పెధ వాసుపత్రి"

"ఛఛ! మరంత ఘోరంగా వుంటాద టయ్యా బాబూ"

"మరేటండి. ఆ రంగునీళ్లు ఆ మాత్రలూ మింగి జబ్బు మీద జబ్బు తెచ్చుకోడవేం నండి అంతోటి భాగ్యానికీ మా జీతంలో నూటికి నాల్రూపాయలు చొప్పున కోసేతారండి అంటే నాకాడ పది రూపాయల్దాక కోసేత్తారన్నమాటః (తవరు నన్ను కోపేత్తున్నారు) ఘోరవే కదండే."

"ఘోరవేఁమరి"

"దాంట్లు బాబూ! ఇందులోన మరో పెద్ద లిటిగేషనుందండి '

"లిటిగేషనా!"

"అవునండి కనీసం అయిసొందలు జీతం తెచ్చుకుంటున్నోళ్ళూ. ఆఫీసర్లూ. యీ యస్యయ్యి ఆసుపత్రి కెళ్ళనక్కర్లేదటండి. అళ్లు మామూలుగానే తవఁరు లాంటోళ్ళు కాడకొచ్చి మంచి వైజం తీసుకోవచ్చు నటండి. సూడండి తేడా ఆపీసేర్లే మనుసుల మావుఁమనుసులం కాదు. కూలాడుకో నాయం ఆపీసర్కో

అన్‌నోన్ సైడ్

* "నిజం చెప్పండి....మీ మొగవాళ్ళు ఎక్కువ మాట్లాడే స్త్రీలనే ప్రేమిస్తారా?....లేక రెండో రకం స్త్రీలను కూడా ప్రేమిస్తారా?" అన్నది భార్య.

"రెండో రకమా? వాళ్ళెవరో నేను ఎరగను. ఎప్పుడు విన లేదు కూడాను!" అన్నాడు భర్త.

నాయం. చిన్న జీతగాడికో నాయం. పెద్ద జీతగాడికో నాయం అసలాళ్లు మా మీదే టండి ఎక్కువ పొడి చేసేది? డిజైను ఇంజినీరు బాబు ఏవిటో నాలుగు పుత్తరాలు ముందును పడేసుకొని డిజైను సేసేసి డ్రాయింగులు గీయించేసి మా ప్రోడక్సను డిపార్టుమెంటు మెడకిసిరేత్తాడు. ఆట్నా మా ఫోరుమేన్ అందుకొని మాకాడ కొట్టుకొని పారొత్తాడు. ఆ డ్రాయింగుల్లో నున్నట్టు సేసేయమంటాడు. నేసేయమని పూర్తిగా చెప్పగుండానే మరెక్కడికో పరుగులెత్తాడు. ఆదేటోగానండి డ్రాటు బాబో మా ఫోరుమెన్ డూటీలోవున్నంత సేపూ అలా కొంపలు మునిగి పోతున్నట్టు ఒకటే పరుగులు లెత్తుంటాడండి. ఇక ఆ పడేసిన డ్రాయింగులు మాకర్థం కావండి. అసలాళ్ళకి అర్థమైతేకదేటి! నాలుగ్గజాలు పొడవు. రెండంగుళాల డయామీటరున్న పైపు మద్దెలో ప్లేటుపెట్టి ఎల్డింగు చేశేయాలట? ఎలా సేత్తావండి చెప్పండి. పైపుకన్నం పెద్దదికాదు. పైపు సయిజు చిన్నదికాదు. అలాటప్పుడు ఎల్డింగు ఎలా వీలవుద్దో చెప్పండి. మా కేమైనా మాయలూ మంత్రాలొచ్చను కుంతున్నారేటో ఆఫీసరు బాబుల మరి ఆలోచ్చిసేస్తే తెలుద్ది దాన్ని సంగతి ఇలా ఒకటె కాదండీ. ప్రతీ దినూ. అన్ని ఎందుకూ పనికిరాని డ్రాయింగులునూ, పనికిరాని సూప్రవయిజింగులునూ గమ్మత్తు చూడండి డ్రాటు గారూ! ఆకరికి మావేం చెబుతావండి. ప్లేటుని ఎల్డు చేయాలంటే పైపునుకోయాలనో, అదనో ఇదనో''

''భలే వాడివయ్యా కొండయ్యా.'' నవ్వేరు రామారావు.

రామారావు నవ్వేటప్పుడుకూడా రామారావు చేతిలోని కత్తులు కదుల్తునేవున్నాయి.

''ఇంతకీ అసలువిషయం వదిలేశావు. అవి చెప్పు మరి''

''ఏటి చెప్పాలండి మా కుక్కపాట్లు! సూడండి. ఆఫీసర్లకీ మాకూ దర్జాల్లో, జీతంలో తేడా వుండొచ్చుగానండీ కళ్లు కాళ్ళు ఆళ్ళకున్నట్టే మాకు వుంటాయి. బతుకు మీద ఆశ ఆళ్ళకున్నట్టే మాకూ వుంటుంది. ఆళ్ల రక్తం ఎర్రగున్నట్టే మా రక్తం ఎర్రగుంటాంది. ఆళ్ల కొచ్చే రోగాలు మాకొచ్చేరోగాలు ఒకే లాగుంటాయి. కావి వైజ్జం ఆళ్లకోలాగుండాల! ఆళ్ళకి ఖరీదైన వయిజ్జం మాకు దిక్కుమాలిన యియస్సయ్యియ్యి వయిజ్జం, అదటండీ నాయం?''


''న్యాయం కాదు''

''మాకు నాయం చూశేవాళ్లు ఒవులున్నారు చెప్పండి.''

''ఎవరో ఎందుకూ, మీరంతా కలిసి కట్టుగా ఈ, యస్, ఐ, లో చేరమని చెప్పండి''

''ఎవల్తోటి? సూడండి డ్రాటు బాబు.

నేను మాత్రం ఏం చెయ్యను చెప్పండి! బావ పత్రికాఎడిటరు కదా అని మా తమ్ముళ్ళు, చెల్లెళ్ళు తలా ఒక కథ రాసిచ్చారు మా పత్రికలో ప్రచురించమని.



మేం సదువుకోనేదు. మాకు ఒళ్లొంచి రక్తం కక్కడం తెల్సు. మాకు గొడ్డులా బాదలు పడ్డం తెల్సు. కాని ఆ బాదల్నించి తప్పుకోడం మాకుతెల్దు. అందుకే ఎవుడో సదువుకున్నోన్ని. అన్నీ తెల్సినోన్ని. 'మా కన్నెయం జరిగేటప్పుడు ఆదుకోరా కొడకా' అని మావుం పిలబెడ్తాం నీవే మాకు పెసిడెంటువీ. దేవుడివీ అంటాం''

''అంటే యూనియన్ లీడరేనా?''

''అవునండీ''

''అయితే ఈ విషయంలో ఆతనే వంటాడు?''

''ఆడేటంటాడండి. ఆడొక జిత్తుల మారి లంజకొడుకు-ఛమించండి డాట్రు బాబూ నాకావేశరం వత్తే నోరుశిన్న గెల్దు''

''పర్లేదు. చెప్పు-చెప్పు ఆ 'లంజ కొడుకు' నకజిత్తులు''

కొండయ్యకు డాక్టరు 'లంజ కొడుకు' అనడం ముచ్చటేసింది.

''ప్రసిడెంటుగాడిది వూరు ఇక్కడ కాదు. ఉద్యోగం మా కంపినీలో కాదు.''

''సరి!''

"ఇనండి మరి. ఆదికాొ వూరూ, వుద్యోగవంటూ ఏవీఁ లేవండి. ఇలాగే మన ఆంధ్ర దేశంలో రెండు మూడు కంపెనీల్లో పెసిడెంటు గిరి ఎలగబెడ్తున్నా డండి. అదు మొట్టమొదట కమ్యూనిష్టట. ఆ యెనక నాలుగు పార్టీలు మారి నాలుగు మేడలు కట్టేడట. ఇపుడు ఇందిరమ్మ కాంగిరేసు బలంగా వున్నాది గనక ఇపుడు ఇందిరమ్మ కాంగిరేసట .. డాట్రు బాబూ! ఆడి రుబ్బురోలు మొహం సూడగానే తెలుత్తావండి ఆడు మాయదారి లంజ కొడుకని. నాలుగు కంపెనీల్లో అనుబవం, మాయా వున్నాయి గదాన్జెప్పి మావుఁ పెసిడెంటుగా ఎట్టుకుంటే ఆ లంజకొడుకు ఆ అనుబవాలు, మాయలూ మా మీద గుమ్మరిత్తున్నాడండి...."

డాక్టరు నవ్వేడు.

"....సూడండి డాట్రు బాబూ! యూనియను తప్పుకోవాలే గాని—తప్పుకుంటే యూనియనేటి, మేనేజిమెంటు సేసే అన్నేయాలేటి —ఏదీ మమ్మల్నేటీ సేయ లేవు. యూనియను పేరు సెబితే మామీద ఈగలు, దోమలు కూడా వాల్నివు. ఎన్నో కంపెనీల్లో ఆ కంపెనీ యూనియన్లు కోర్టు కెక్కి స్ట్రైకు మీద స్ట్రేలు తెచ్చి ఆకరికి నెగ్గేయంట. కొన్ని మంచి కంపెనీల్లోనైతే యూనియను, మానేజిమంటు కల్సి బాయప్సఖ్య వవ్వని పోరాడి నెగ్గేమండి. అయితే మిరెందుకు కోర్టుకెక్కి సాధించ గూడదంటారు? నా కెరిక! కాని డాట్రు బాబూ! మావొక అతుక్కు తిన్న కంపినీ మా కంపెనీ మానేజిమంటు పెద్ద దొంగల ముటా. ఆ దొంగల ముటాకు మా యూనియను వంత పాట."

"దొంగల ముటా! వంత పాట!.... ఏఁవిటయ్యా పాట? నాకర్థం కావడం లేదు?"

"మీకర్థం కాదండి. మీకర్థం కావా లంటే జరిగిన బాగోతం సెప్పాలండి."

"చెప్పు-చెప్పు. ఆ 'బాగోతం'.

కొండయ్యకు ఏదో ఆపరేషను చేస్తున్నట్టు తెల్సు గాబట్టి ఏదో చేస్తున్నట్టు వుండిగాని అతనికి బాధ, భయం అనిపించడం లేదు. అయినా కళ్లు తెరవలేదు. కళ్లు తెరవదల్సుకోలేదు.

"సూడండి! ఆ మద్దెన ఏ గోడల మీద సూసినా ఏ రోడ్ల మీద సూసినా 'కార్మికుల్ని గాడిదలన్న మానేజింగు డవిరెట్రు హరిహరన్ నశించాలి! క్షమాపణ చెప్పుకోవాలి!' అని ఇంతేసి అచ్చరాలు-(అని చేతులెత్తి చూపించబోతుంటే కంపౌండరు హెచ్చరించేడు) తమరు సూళ్ళేదా?"

"అవునౌను. చూసేను. దాని గురించి మీరు సమ్మె చేసేరు గదూ? అప్పుడు ఆ సమ్మె ఏమయ్యిందీ? హరిహరన్ క్షమాపణ చెప్పుకున్నాడా?"

"అయితే తమరుకి ఆ సమ్మె గురించి బొత్తిగా ఏటీ తెల్దన్న మాట! యం. డి. గాడు (మేనేజింగు డైరక్టరు) ఆడెక్కడ

చ్చేమావన సెప్పుకుంతాడండి. ఇలా టాటిల్లో ఆడి తల తెల్లగా పండిపోయి నుదురు పెరిగి పోనాదండి.''

''ఇంతకీ యం. డీ. మిమ్మల్ని గాడిద లెందుకన్నాడు?''

''ఏ లంజకొడుకనగల్లండి మమ్మల్ని గాడిదలని''

"మరి?''

''ఇనండి మరి! ఇదంతా రాజకీయల బాగోతవండి. యమ్‌డీకి పర్సనలాఫీసరు రామన్‌కి బొత్తిగా పడదండి. ఎందుకు పడదంటే ఆడూ దొంగే! సూడండి ఇంగిలీసు సినిమాల్లోను....''

''ఇంగ్లీషు సినిమాలు చూస్తావేంటి?''

''నాకు తెలుగు సిన్మాలంటే తల నొప్పండి ఇందీ అంటే బోరండి.... అంసేత ఒక్క ఇంగిలీసు సినిమాలే సూత్తానండి. నాకు సోఫియాలారనన్నా, గెగరీ పెక్కు అన్నా సెద్ద ఇష్టవండి— అదలా ఒగ్గండి. సూడండీ ఈ మద్దె నొచ్చిన ఇంగిలీసు సినిమాల్లోను నల్లురైదు గురు కలిసి డబ్బునో, బంగారాన్నో దొంగలించి ఆ కారున-అదంతా ఒక్కడే కొట్టేద్దామని ఆళ్ళోను ఆళ్ళు కొట్టేసు కుంతారు. అలాంటి కీచులాటేనండీ ఆళ్ళిద్ద ర్దీను. అంసేత యమ్‌డీని ఎలాగైనా దెబ్బ తీయాలంట్జెప్పి రామన్‌గాడు మా యూని యను పెసిడెంటుని వాడుకున్నాడండి.... పది వేలు లంచం గూడా ఇచ్చేడటండి! ఆణ్ణి గద్దె దింపిస్తే మరో పదివేలు లంచం ఇత్తానన్నాడటండి. లంచగొండి లంజ కొడుకు "

''ఏంవిటీ? రామన్ లంచగొండా?''

''అయ్యో! మీకు తెల్దేటండి. ఆడు లంచం గుంజడంలో నెంబరు వన్ను... మా కంపెనీలో సగం మందికి పైగా ఆడికి లంచం గట్టి ఉద్దోగాలు తెచ్చుకున్నోళ్ళే నండి. ఇంత సెప్పేక మీకాడ దాపరిక వెందుకండి. నాను కూడా ఆ పట్టు బుర్ర లంజకొడుక్కి లంచం గట్టనిదే పనవ్వ లేదండి."

''అలాగా.''

ప్రాస్...క్వేషన్

● "భార్యను హత్య చేశావనే నీమీది అభియోగం విషయంలో ఏం చెప్తావు?" అన్నాడు జడ్జి.

"ఆ అభియోగం సర్వాబద్ధం సార్! ఆమె నా భార్య కానే కాదు!" అన్నాడు అపరాధి.

''మరేటండి. ఇంతకీ అసలు సంగతి ఒగ్గేసాం. ఎంతవరక్కు సెప్పానండీ?''

''రామన్ లంచం తినిపించి మీ ప్రెసిడెంటుని బుట్టలో వేసుకున్నాడనీ.''


''ఆఁ! బుట్టలో ఏసుకున్నాడా? ఈ సంగతంతా పచ్చులం మాకు తెల్దండి. ఇక పెసిడెంటు లంజకొడుకు ఆంబోతులా మా మీద పడ్డాడండి. ఏవో పది డిమాండ్లు అని జెప్పి—అవి మానేజిమెంటు ఇవ్వకపోతే సమ్మె సేద్దామని తలొక్కాడ ఐదేసి రూపాయలు వసూలు సేసేడండి. వసూలు సేసిన సొమ్ము పదులు కాదు, వందలు కాదు. వేలండి. రెండు వేలు. ఆ పది డిమాండుల్లోనూ సచ్చి గింజుకున్నా ఒక్కటీ కూడా ఇవ్వనసేలిందండి మానేజిమెంటు. దాంతో పెసిడెంటు మాకు క్రిరెక్కించేడండి.... మానేజిమెంటు మీద కసి, సమ్మె మీద సర్దా కల్గించేడండి. నిజవు డాక్ట్రు బాబూ! అపుడు సమ్మె సేసే వరక్కు కాళ్ళు నిలబడేవి కావనుకోండి. అదలా ఒగ్గండి ఓ రోజు ఏటయ్యిందెరికాండీ—'ఒక వర్కరు యమ్డీ కారుకడ్డంగా వచ్చేడనీ, ఆ వర్కర్ని యమ్డీ కళ్ళు కనబడవురా గాడిదా' అనన్నాడనీ, పక్కనే వున్న మరో ముగ్గురు వర్కర్లు 'అదేటండీ అలా గంతారంటే, 'అవున్రా మీకంతా గాడిదలంటాను, ఏటి సేత్రారిస్' అన్నాడనీ, కంపెనీ-కంపెనీ అంతా పెసిడెంటుగాడి పాపంలా పొక్కి పోనాదండి ''

''అలాగా.''

''అవునండి. అప్పటికే మా నేజిమెంటు మీద కసిగా, కోపంగా వుడికి పోతున్నావేమో—దాంతో మాకు అరికాలి మంటలు నెత్తికెక్కేయండి. మా కార్మికులంతా నాగుల్లా బుసలు కొట్టేరండి. నిప్పుకవ్వల్లా రుసరుసలాడి పోయేరండి. ఆ రోజు ఒవులుపీ పనిసేయడం మానేసి పైకొచ్చేసినావండి. మహా అరిజంటుగా జనరలుబాడీ మీటింగు ఎట్టి 'యమ్డీ గాడు అంధ్రుల్ని గాడిదలన్నందుకు చ్ఛెమాపణ సెప్పుకోవాలనీ, అప్పటిదాకా ఆపకుండా సమ్మె సేత్తావఁనీ - మా సేత చప్పట్లు కొట్టించుకొని సమ్మెను 'డికిలేరు' సేశేసినాడండి పెసిడెంటు లంజకొడుకు. గమత్తేటంటే డాక్ట్రు బాబూ! యమ్డీ ఒవుర్ని ఇంతకీ గాడిదలన్నదీ మాకు తెల్దు. తెల్సుకుందామన్న అయిడియా కూడా తట్టనేదు.... అభిమానం, ఆవేసాలూ వుంటాయి. కాని ఆలోసించడం, అడుగు ఎనక్కెయ్యడం మాకు తెల్దు. అణ్ని సంపేద్దావంటే సంపేయడవేఁ! అణ్ని పూజిద్దావంటే ఆకాశాని కెత్తేయడవేఁ! అదండి మా తంతు. అందుకే గదండీ కల్లా కపటం లేని మమ్మల్ని తోలుబొమ్మల్ని సేసి నాయకులనోళ్ళు మమ్మల్ని ఆళ్ళ సోర్దాలకు బలి సేత్తున్నారు.''

''ఆ మాట నిజవేఁ.''

''ఆఁ మావుఁ సమ్మె మొదలెట్టేవని



సెప్పేను గదండీ! వర్కర్లనంతా నూటికి నూరుపాళ్ళు డూటీ కెళ్ళడం మానేశావండి. ఆడోళ్ళ సమ్మెలో దూర్లేదు గానండీ తక్కినోళ్ళంతా ఒక మాట మీద-ఒక తాటి మీద నిలబడ్డావండి."

"మీ కంపెనీలో ఆడపిల్లలున్నారటయ్యా?"

"అయ్య బాబోయ్! ఆళ్ళు లేకపోడవేటండి. ఆళ్ళు లేకుండా ఏ కంపెనీ వుంది సెప్పండి. మా కంపెనీలో కనీసం ముప్పై మందుంటారండి. అంతా వయస్సులో కొవ్వెక్కిన ఆడపిల్లలేనండి. అంతా అప్పుడే పెళ్ళయినోళ్ళూ, ఇంకా పెళ్ళి కావల్సినోళ్ళూనండి! పెళ్ళి కావల్సినోళ్ళే బోల్డు మందున్నారండి."

"అబ్బ! అంత మంది ఉద్యోగాలు చేస్తున్నారన్న మాట?"

"సేయక ఏటి సేత్తారు సెప్పండి? ఆడపిల్లలు ఏ ముగ్గురో నల్గురో వూసుపోక ఉద్యోగాలు సేతున్నారేమో గాని తక్కినోళ్ళంతా ఇంటిలో సరిగా గడవకే ఉద్యోగాలు సేత్తున్నారంటానండి .. లేకుంటే ఏ అమ్మా బాబూ ఆడపిల్లల్ని ఇంట్లోంచి ఎందుకు పైకి పంపిత్తారు?.... నన్నడిగితే పంపనీయగూడదంటానండి."

"అదేంటయ్యా! అలాగంటావ్ ఈ ఇరవయ్యో శతాబ్దంలో కూడాను."

"డాట్రు బాబూ! ఎన్ని శతాబ్దాలు కానీవ్వండి మగాడి ఇనప్పాదాల కింద పువ్వులా పిప్పయి పోవలసిందేనండి - ఆడది అం!"

''ఏవిఁటోయ్—కవిత్వం చెబుతున్నావు?''

''నాబోటి ముండాకొడుక్కి కవిత్తాలేటిగాని—నాను సెప్పింది అచ్చరాలా నిజవండి. అలా కాపోతే ఏ ఆడపిల్ల శీలం దాచుకోగల్గింది సెప్పండి మా కంపెనీలో? ఆకరికి అరవయ్యేళ్ళ ముసలిడొక్కు ఆపీసరు లంజాకొడుకిల్ని కూడానూ-ఉద్దోగాని కొచ్చే పరాయి ఆడది విలాసినండి. ఆ లఁజకొడుకుల్కి అంతేపి కూతుర్లున్నారసీ-అళ్ళు కూడా తన కూతుళ్ళాఁటోళ్లనసీ గ్నానం ఎందుకుండదోనండి! మా కంపినీలో ఆడపిల్లల్కి ఉజ్జోగం ఎలాటిదంటే—పెద్ద పెద్ద మొసళ్ళున్న చెఱువులోకి త్నానానికి ఎల్లడం లాంటిదండి.... డాట్రు బాబూ! సర్కానోడు రెండు పేతుల్తోనూ బోల్డు బంతుల్ని అందిచేటట్టు మాటమాటకీ ఆడపిల్లల్ని డిపార్టుమంటులు మార్సేత్తుంటారండి. ఎందుకు మార్సేత్తుంటారనేది రకరకాల రుచులు కోసవఁనీ తవఁరుకి ఏరే సెప్పక్కర్లేదనుకుంతాను. ఇక ముండల కంపినీలో ఆడగుఁటక్కి, మా కంపినీలో ఆడగుంటక్కి ఇఁక తేడా ఏటి? సెప్పండి. అంసేత ఆ బొమ్మలు సమ్మెతో తల దూర్చలేదండి. పోనీ అలు తెలదూరుద్దావఁన్నా ఆ లంజ కొడుకులు దూరనిత్తారేటి? తిన్నగా అమ్మాయిల ఇళ్ళకి జీపుల్ని, రిజరు పోలీసుల్ని పంపి మరి కంపినీకిరప్పించుకొని కామ.... సెసె-! ఆకరికి గమత్తేటంటే డాట్రు బాబూ! ఆడగుంటల్కి ఏం 'వస' తినిపించేరో గాని లంజకొడుకులూ—ఆళ్ళంతా మానేజుమంటుకే వంత పాటే ఇదిన్నారు గాదు మావుఁ విజంగే గాడిదలవనోరండి ఆడగుంటలు. సూడండి ఎలాగుందో!''

''భలేగుందే!''

''భలేగుండడవేఁటి? మమ్మల్ని గాడిదలండమూ!'' అనిపించింది కొండయ్యకి.

కొండయ్యకు అపరేషను థియేటర్లో వున్నట్టు లేదు. ఇంట్లో మంచం మీద పడుకొని కళ్ళు తెరవకుండానే—పెళ్ళాన్ని పక్కన పెట్టుకొని-పెళ్ళాంతో ముచ్చటిస్తున్నట్టుగా వుంది.

''ఏటో చెప్తావుగాని అసలు విషయం-సమ్మె ఏటయ్యిందో చెప్పేవు గాదు కొండయ్యా.''

''ఔనఁడి అసల సంగతే ఒగ్గేసినాం' సమ్మె సేత్తున్నాం అని సెప్పేను గదండి' ఇక ఇనండి సమ్మె వారం రోజులు జరిగినా యమ్‌డీ గాడు 'నేను గాడీదలన్లేదు మొర్రో' అని నెత్తి కొట్టుకున్నాడు. మా కంపినీ వాళ్ళు నా కొడుకుల్లాంటోళ్ళు. అళ్ళనెందుకంటా నన్నాడు. అని దానికి ఎందుకు చ్ఛెమాపణ చెప్పాలన్నాడు. చ్ఛెమాపణ చెప్పనూ అన్నాడు ఆఖరికి ఈ కేసు డిల్లీ వర్కూ పోనాదండి.... సూడండి! ఒవులుకుండే దన్ను ఆళ్ళకుంటాది—ఆడు యమ్ డీ అన్నాక ఆడికి బోల్డు దన్నుండక పోద్దా? ఆ తరువాత

అక్కణ్ణించి పనీ పాట లేని మంత్రి ఒకడొచ్చేడండి. వచ్చి గొడవని 'కామఫ్' చేస్పేడండి. సమ్మె సడన్బ్రేకు ఏపినట్టు సడనుగా ఆగిపోనాదండి. ఎందుకాగి పోనాదంటే....''

''ఎందుకు?''

''ఇనండి మరి. మా పెసిడెంటు ఎదవ యమ్ డీ ఎదవకాడ కూడా లంచం తిన్నాటండి. ఎందుకు తిండండి ఎదవ లంజకొడుకు: యమ్ డీని, రావన్ని పిల్లిల్ని సేసి—ఆళ్ళ దగ్గర రొొట్టెల్లాంటి డబ్బుని తినేసుంటాడండి కోతి లంజకొడుకు.... అపుడు మాతో ఏటన్నాడెరికాండి 'మన ఇనయం ఢిల్లీదాక ఎల్లింది. ఢిల్లీ మంత్రి ఇనయామంతా అర్థం చేసుకుండు.... యమ్ డీ సంగతి తప్పక అంతు సూత్తానన్నాడు. వారం రోజులు యమ్ డీ ని గజగజ లాడించేవు. ఇక మీదట ఆడు గాని, మరెవుడు గాని నోరు పారేసుకోలేడు. మీ అంద దండలు వల్లే సమ్మె ఇజయం సాదించింది. ఇజయం సాదించేం గనకే వారం రోజుల జీతం కంపినీ ఇచ్చేస్తుందన్నాడండి డాక్టరు బాబూ! జీతం ఇచ్చేయడవంటే ఏ౦టెరుకాండి? మా 'ఎర్న్డ లీవు'ని కోసుకొని! అదండి ఆ లంజకొడుకు సేసిన వుపకారం! మావుం ఇంకా గొడవెత్తే ఏటన్నాడెరికాండి.... నెల్రోజుల్లో యమ్ డీ కంపినీ నుంచి ఎల్లిపోతాడు. ఆడెళ్ళకపోతే నానెళ్ళిపోతానన్నాడు-చప్పట్లు మద్దెన. ఏదీ? నెలయ్యి ఆర్నెల్లయింది. ఆడూ ఎళ్ళేదు. ఈడూ ఎళ్ళేదు. పెసిడెంటుగాడు అంత మాయ లంజకొడుకండీ!''

''అలాంటప్పుడు వాణ్ని దించేసి మరోణ్ని ఎన్నుకోండయ్యా!''


''అలాగే అనుకున్నావండి. కాని డాక్టరు బాబూ! అకుల్నాకే పెసిడెంటు లంజకొడుక్కి—ఆడి మూతుల్నాకే

షైలాక్ సిస్టర్

● సంతానం లేని ఐశ్వర్యవంతురాలైన ఒక విధవ బ్యాంకులోంచి డబ్బు తీసుకొని బైటికి వచ్చింది. వర్షం బాగా కురుస్తోంది. టాక్సీలో వెళ్తే ఖర్చవుతుందేమోనని ఒక నిమిషం ఆలోచించింది. ఆ తరువాత 'నేను చచ్చాక నా వారసులు ఎలాగూ కార్లల్లో తిరుగుతారు. మరి నాకేం ఖర్మ?' అనుకొని వెంటనే టాక్సీని పిలిచింది.

కక్కుర్తి లంజకొడుకులు కొంత మంది న్నారండి. ఆళ్ళు కుక్కలకన్నా అద్దోన్న వండి ఆళ్ల యూనియను జన్రలు సెక్రట్రీ కమిటీ మెంబర్లూ. కొంత మంది వర్కర్లూనూ. కమిటీ మెంబరుల్లో ఇద్దరు పెసిడెంటుని తిట్టి యూనియన్నుంచి రాజినామా చేసేరండి. మరి ఆలు రాజినామా సేస్సే యడం సరిగా డబ్బులు అందకో, ఆళ్ల మాయలు నచ్చకో మనకు తెల్దండి. కాని అప్పుడేనండి అన్నీ బయటకొచ్చినాయి. ఇదంతా రామన్‌గాడు నడిపిన నాటకమనీ, యమ్ డీ అసలు గాడిద్దనలేదనీ, గాడిద్దనక పోయినా యమ్ డీ కాడ ఆడు లంచం కొట్టేసాడనీ... మొత్తాని కేటంటే మాలో మాకు తగాదాలూ, గ్రూపులూ వచ్చేసినాయండి. కమ్మోలంతా ఒక పార్టీ. రెడ్డోలంతా ఒక పార్టీ. బాపనోలంతా ఒక పార్టీ.. ఇలా కులాలు పారిటీలండి — అందులో మళ్లా పార్టీలు! కిష్టాజిల్లా పార్టీ. గోదారిజిల్లా పార్టీ. సికాకజిల్లా పార్టీ.... ఇలా జిల్లాలు పార్టీలు! సూడండి ఎలాగుందో! కొన్ని పార్టీలు ఎలక్సను కావాలంటే మరికొన్ని పార్టీలు కానంటుకు ఈల్లేదంటున్నాయి. అందుసేత మాలో మావు తిట్టుకోడాలు, కొట్టుకోడాలు సాగిస్తున్నావండి. ఇదే అదననుకొని మా నేజిమెంటు లంజకొడుకులు ఎన్ని ఇబ్బందులు పెట్టాలో అన్ని ఇబ్బందులు పెడుతున్నారండి. ఆకరికి కొంత మంది పెసిడెంటు గాడి కాడకెళ్ళి - ఆడికి రెండు సేతుల్తో దండం ఎట్టి 'రచ్చించు రామా ప్రెభో!' అన్నాం. కనీసం 'స్టే' తీసుకు రమ్మన్నామ్ 'ఓ తప్పకుండ' అన్నాడు మాయలోడు కాని 'స్టే' తేవాలంటే డబ్బుతో పసన్నాడు. మరి డబ్బు ఏదీ అన్నాడు. ఎంత డబ్బు తిన్నా డబ్బు డబ్బు.... అంటాడు ఎధవ లంజకొడుకు. ఆలమ్మ ముందు డబ్బుని కని, ఆ యెనక ఆణ్ణి కన్నాదిలాగుంది. అపుడు సమ్మెకు వసులు సేసిన రెండు వేలు [illegible] సేశేవురా కొడకా అంటే ఆ సొమ్మంతా సమ్మెకే అయిపోనా దంటున్నాడు. ఐతే లెక్కలు సూపించమ్ అంటే సెక్రట్రీ నడుక్కోమంటున్నాడు. సూడండి ఆడి గడుసుతనం ...సెక్రట్రీ నడిగితే లెక్కలు సూపించేదాక ఆగమంటున్నాడు. [illegible] అలాగే అంటున్నాడు కక్కుర్తి లంజకొడుకు. మా పెద్దోళ్లు ఇలాగుంటారని నెత్తులు బాదుకొని - పాకిత్తాన్ మీద యుద్దానికి అన్ని పారిటీలు కలిసి నెట్టినట్టు-మా కులాల పారిటీలు, జిల్లాల పారిటీలు ఏకమయ్యి ఒకొక్కళ్ళవి రెండేసి రూపాయలు చందా మళ్ళీ ఇవ్వటానికీ, ఆడు కోర్టుకెక్కి 'స్టే' తీసుకు రాటానికి నిర్నయం సేసుకున్నామండి. ఆ లంజకొడుకు గోతులో సిన్న ముమ్మల్ని మట్టేసి కప్పేయకుండా, పైకి లాగి రచ్చిస్తాడనే నమ్మకత నప్పదండి. కాని డాక్టరు బాబూ! ఇది సూ శేరు గారు. అసలాడు...."

"ఎస్....అపరేషన్ ఈజ్ ఓవర్ ...




సింహాచలం (కంపౌండ్రు)! కొండయ్యని బెడ్డు మీదకు తీసుకెళ్ళు ఆఁ మేరీ (తెల్ల నర్స్)! మరో ఆపరేషన్ కేసు వుంది గదూ? పేషంటు రెడీగా వున్నాడా?.... తీసుకురా! క్విక్... పరవాలేదు - లెగు కొండయ్యా! నడవగలవు. సింహాలచలం! ఇతన్ని తీసుకెళ్లు....'' అని డాక్టరు రామారావు చేతులు కడుక్కోడానికి బేసిన్ దగ్గర కెళ్ళి పోయేడు.

సడెన్‌గా కొండయ్య కళ్లు తెరుచుకొని రెప్ప వేయడం మర్చిపోయేయి. నిరాటంకంగా వాగుతున్న నోరు వాగుడు ఆపేసినా - నోరు మూసుకోకుండా పెద్దగా సాగిపోయి పెద్ద సున్నాలా గుండి పోయిం?.

ఆ రాత్రి—ప్రతీ రాత్రి లాగే ఆ పెద్ద హోటల్లో—ఎయిర్ కండిషన్ గదిలో డాక్టరు రామారావు, చైర్మన్, ప్రెసిడెంటు, మరో ముగ్గురు ఆఫీసర్లు చుట్టూ కూర్చొని ..ంపీ ..చేసుకున్నారు. వాళ్ళమధ్య రంగరకాల రూపాయల నోట్లు, కోడి గుడ్డులూ, మూడు బుడ్డులూ, ఆరు గ్లాసులూ వున్నాయి

కొండయ్య సంగతి రామారావు అక్కడేమి చెప్పలేదు. రామారావులో గొప్ప గుణం ఏమిటంటే—అదే ... ఎక్కడ విషయం అక్కడే మరిచి పోతాడు. *

మాదిరెడ్డి సులోచన



(గత సంచిక తరువాయి)

"అదిగో అక్కడ మా ఆవిడుంది యిచ్చెయ్యి" అన్నాడు శశిని చూపుతూ.

ఒకమ్మాయి గుడ్లు వెళ్ళబెట్టి ఎవరికీ? మీ అమ్మాయికా?" అని అడిగినది.

"కాదు. మాఆవిశకు మీకేంచెవుడా?" కంయ్‌మని లేచాడు.

ఈ లోపల శశివచ్చి చీటీ అందుకుంది. పదహారుకళ్లు తనను వింతగా చూడటం భరించలేక తల వంచుకొన్నది. ఆమె వాలకాన్ని చూచి విద్యావతి అని ఎవరూ అనుకోరు, థర్డుఫారమ్‌చదివినా. ఎక్కడో పనిచేసి పొట్ట పోషించుకుంటోంది. వారి మాటలు సూదుల్లా గ్రుచ్చుకున్నాయి.

"తల్లి తండ్రులుఎంత కఠినాత్ములో?" ఇంగ్లీషులో జరుగుతోంది సంభాషణ.

"లేకుండొచ్చు. తల్లి తండ్రులుంటే. ఈ కాటికి కాళ్లుచాపిన ముసలాడికి ఎలా యిచ్చి చేస్తారు?" యింకొకరు అంటు న్నారు.

"ఉన్నా. యివ్వాళ రేపు కట్నాలబాధ భరించలేక యెవడికో యిచ్చి చేతులు దులుపుకుంటున్నారు. అలాంటి వివాహమే ఉండవచ్చు" యింకొకరి అభిప్రాయం.

"ఈ అమ్మాయి ఏం చిన్నదా చిత కదా? వారించవద్దు. కూలిచేసి అయినా బ్రతుకొచ్చు."

"చెప్పడం, తేలికే చదువుకున్నదో లేదో, అదీగాక చిన్నప్పుడే పెళ్ళి అయిందేమో!"

"ఏమయినా అంటే అందాల స్త్రీకి ఈ వృద్ధుడా భర్త?" వారు దూరమయిపోయారు. వే రొక మంచమువద్ద ఆగినారు. ప్రక్క మంచముపై నున్నాయన తేలికగా ఊపిరి పీల్చాడు

"వీళ్ళ అమ్మకడుపు చల్లగా ఉండని. యిటు రాలేదు. లేకుంటే ఒకరు నోరు అంటే, రెండో మనిషి ఊపిరిపీల్చుఅంటాడాయె మరొకరు పొట్టనొక్కితే. వేరొకరు కండ్లు తీసిచూస్తారు...." అంతబాధలోను నవ్వుకుంది శశి. మధ్యాహ్నము అబ్బాయిగారు వచ్చి టిఫిన్ యిచ్చాడు. తండ్రిని పలుకరించి మందుల చీటీ తీసుకొని వెళ్ళాడు. వెనుకాలే శశి వెళ్ళింది! అతను తిరిగిచూచి ఆగిపోయాడు.

"ఏం పిన్నీ? ఏమన్నా చెబుతావా? పాప బావుంది. వస్తానని గోలచేసింది."

"నాకు అన్నం యే పనిమనిషి చేతితో పంపండి. మీరు రావటం దేనికి .. ?ఇంకెలా చెప్పాలో తెలియలేదు. అతను తేలికగా నవ్వాడు.

"నాకేం కష్టంలేదు పిన్నీ దారి యిదే కదా. అన్నం యిచ్చినట్లు ఉంటుంది నాన్నను చూచినట్లూ ఉంటుంది"అన్నాడు.

శశికి నిజంచెప్పక తప్పలేదు. రోజూ అతనే వస్తాడు. అందుకే రెండుముక్కల్లో చెప్పింది.

"చూడండి అబ్బాయి గారూ! మీరు అమృత హృదయులు. అందరినీ అలాగే భావిస్తారు. మీ సానుభూతిని అపార్థం చేసుకుంటుంది లోకం."

"ఓ! ఐసీ! మంచిది పిన్నీ. నాకీవిషయము తోచనేలేదు" అని త్వరగా వెళ్ళిపోయి. ప్యూన్‌చేత మందులు పంపాడు. ఆమెకు యెంతో బాధగా ఉంది. అన్నము సహించటంలేదు . సాయంత్రం వరకు చలపతి అదిలింపులు, బెదిరింపులు విని. చీకటిపడ్డాక ఇల్లు చేరుకుంది. టిఫిన్ కారియర్ పంపుదగ్గర పడవేసి. చల్లని నీళ్ళతో ముఖం కడుక్కుని. పాపను దగ్గర తీసుకొని అన్నీ మరచిపోయింది. పాపచెప్పే కబుర్లు వింటున్న ఆమెకు కోడలిగొంతు కంచులా వినిపిస్తోంది

"... ఇంట్లో యజమానుల దగ్గర నుండి, పనివారివరకు సానుభూతి చూపేవారే, తేరగా తిని కబుర్లు చెపుతారు..."

సీరియల్

''నేనేం అన్నానమ్మా! శశమ్మ అన్నమే ముట్టనట్టుంది అన్నాను. ప్రొద్దున కాఫీ తాగి వెళ్ళింది.''

''ఆమెకు అన్నం యెందుకు? ఇంటి నుండి అన్నం మోసుకుపోయినవారు. బజారునుండి చిరుతిండ్లు మోసుకుపోరా?''

కుదురుకుంటున్న మనసులో మరో దెబ్బ పడింది. అక్కడుండలేక తనగది లోకి వెళ్ళింది. దుర్గమ్మ ముఖం మాడ్చుకుని కూర్చుంది.

''ఏమోనే తల్లీ! అగమ్య పక్షిలా ప్రొద్దుట వెళతావు కదా? పిల్లను యెవరు చూస్తారని ఉన్నాను. నాకేం లేకనా! పిల్లవాని పరీక్షలుకూడా దగ్గరికొస్తున్నాయి మీ కోడలు గతిలేక పడివున్నట్టు ఈసడిస్తుందేం మనుష్యులను? నువ్వు మరీ మెత్తన అందుకే ఆమె ఆగడం సాగుతోంది....''

''అమ్మా! నా రాతే బావుండలేదు' యెవరిని అని యేం లాభం? అన్నీ ఉన్న వారు అంటారు, 'మాటకు మాటని బజారున పడనా?''అసహనంగా అరిచింది శశి.

"మాటకు ఘాటుగా సమాధానము చెప్పడము బజారునపడట మెలా అవుతుంది? నీలో ఏదో తప్పుంది అందుకే నోరు మూసుకుని పడివుంటావు''కూతుర్ని రెచ్చగొట్టాలని చూచింది.

''అవునమ్మా. నాలో అన్నీ లోపాలే.

జరిగిన కథ

సుశీల చిన్నతనంలోనే తల్లి-తండ్రులను పోగొట్టుకొని మేనత్త కనకదుర్గమ్మ దగ్గర పెరుగుతుంది. విధివశాత్తు అరవై ఏళ్ళ చలపతితో వివాహం నిర్ణయమవటంతో యింట్లోంచి పారిపోతుంది సుశీల. కారు యాక్సిడెంట్లో సుధీర్‌తో పరిచయమేర్పడుతుంది. శీలాన్ని పోగొట్టుకున్న శశితో చలపతి వివాహమవుతుంది. సుధీర్ ఆదరణలో చదవటమే గాక అతన్ని వివాహం చేసుకుంటుంది సుశీల. దుర్గమ్మ కుటుంబ పరిస్థితి తారుమారైంది. శంకర్ శశికి మానసికశత్రువైనాడు. కుమారుడు రాజా పెంపకంలో జాగ్రత్త తీసుకుంటోంది సుశీల. భర్త పూర్వ వృత్తాంతం అర్థం కాక సతమతమవుతుంది సుశీల. వర్షంలో తడుస్తున్న ఉమాపతి దంపతులను యింటికి తీసుకు వస్తాడు సుధీర్. కోడలి జీవితాన్ని చూపి సంతోషించి కన్ను మూస్తాడు ఉమాపతి. సుధీర్‌పై పోలీసులు నిఘా వేశారు గత జీవితాన్ని గురించిన ప్రశ్నలకు సుధీర్ సరైన సమాధానం యివ్వలేదు. తన పుట్టిక వృత్తాంతం చెబుతాడు నిజం తెలుసుకొని బాధ పడుతుంది సుశీల.

సుశీల యిప్పుడు గర్భవతి. ప్రసన్న రెండో పెండ్లివాడిని వివాహమాడేందుకు ఒప్పుకుంది శశి. చిన్నన్నయ్య వస్తున్నట్లు ఉత్తరం చూచి అందరూ సంతోషించారు. సుధీర్‌ను పోలీసులు అరెస్టు చేశారు. శశి పరిస్థితి అధ్వానంగా తయారైంది.

—ఇక చదవండి.



''కోలువాలని కోరుకుంటున్నావా అక్కా? యిలాగే పెద్ద జబ్బు చేసి చచ్చిపోతే బావుండుననిపిస్తుంది. నిజం." వేదాంతిలా మాట్లాడినది శశి.

"యెందుకమ్మా అంత కోర్కె! తిని తిరుగ లేకనా? నాల్గు అంటిస్తే, దస్తుందిట వస్తుంది"

నీకు తెలియదు సుశీ, నా బాధ యెవరికీ తెలియదు నాకు పెద్ద బంగళావుంది అంతకంటే పెద్ద భర్త ఉన్నాడు. ఎక్కి తిరగడానికి కార్లున్నాయి. బీరువాలనిండా చీరెలున్నాయి. మోయలేనన్ని నగలున్నాయి. సుఖపడటానికింతకన్నా యేం కావాలి? కాని...కాని నాలో ప్రాణము లేదు సుశీ! జీవచ్ఛవాన్ని.'' అన్నది బొంగురు గొంతుకతో.

దానికి మధ్య అట్లాంటి మాటలు బాగా అలవాటు అయ్యాయి. మీఅన్నయ్య వదలిపెడతాడురా సుశీ.'' సుశీల అందరి వద్ద సెలవు తీసుకొని వెళ్ళిపోయింది.

''అమ్మాయి ప్రసన్నా? దీని మొగడి విషయము ఏమయిందే?'' దుర్గమ్మ అడిగింది.

''ఏం కాలేదమ్మా. ఇంకా కేసు నడుస్తూనే ఉంది'' ప్రసన్న జవాబు చెప్పింది. ఆ జవాబు ఆమెకు తృప్తిగా లేదు. నిలదీసి అడిగే ధైర్యము లేదు.

''అవునే....నిజంగా దాని కూతురిని మీ అబ్బాయికి చేసుకుంటారుటే?'' కళ్ళు పెద్దవిచేసి ప్రశ్నించింది.

ప్రసన్న ఫక్కున నవ్వింది. ''బావుందమ్మా నీ అనుమానం. అది మూడు నెలల పిల్ల. వాడు మూడు సంవత్సరాల పసివాడు. సరదాకు అనుకుంటాం గాని, నిజమవుతాయా? అనుకున్నవన్నీ అయి తీరుతాయా? కాలం మారుతుంది. ఇంకా యిరవై ఏళ్ళ మాట. అప్పటివరకు ఎన్ని మార్పులో .. మన పిల్లలు మన మాట వింటామటే? సరదాకు అనుకున్నాం గాని . ''

''ఏం సరదానో! మీయాయన దాన్ని చేసుకుంటానని మనసు పెట్టిన మనిషి ఎవడికి తెలుసు? రాత్రిం బవళ్ళు వెళ్తాడు. జాగ్రత్తగా ఉండమ్మా!'' కూతుర్ని హెచ్చరించింది.

''నీ అనుమానాలు బావున్నాయమ్మా అది యిద్దరు బిడ్డల తల్లి. ఇంకా....''

ప్రసన్న మాటలను మధ్యలోనే త్రుంచి వేసింది దుర్గమ్మ. ''పిల్లలదేం ఉందే సింగినాదం; మన వెంకట్‌తో లేచి వచ్చిన దానికి ముగ్గురు పిల్లలున్నారట!'' గొంతు తగ్గించి చెప్పింది.

''ఆ బజారు దానికి, మన సుశీలకు పోలిక తెస్తావెందుకమ్మా?'' శశి అడ్డు వచ్చింది.

''అవునే అది మీ సుశీల అయింది. తోడబుట్టిన వాడు పరాయి వాడయినాడు. కాలమే తల్లీ కాలం. ఒసేయి ప్రసూ! ఇది పిలువటానికి వచ్చి చిన్నాడిని పిలిచింది ఆ ప్రక్కనే పాకలో ఉంటున్నాడు కదా. పెద్దవాడిని పిలిచిందా? పిల్లికూనలా బిడ్డను పెట్టి 'శశి వచ్చి వెళ్ళిందా అమ్మా?'

పీజింగ్ థాట్

''డాక్టర్ గారూ! నాకు వేసింది. ఒక పన్నయితే మూడు రెట్లుకు బిల్లు పంపారు!'' అన్నాడు రోగి.

''బౌనయ్యా! నీ పన్ను వేసేప్పుడు నీవు వేసిన కేకలకు బైట కూర్చున్న ఇద్దరు రోగులు పారిపోయారు. నీమూలాన జరిగిన కష్టానికి నీవునష్టపరిహారం ఇవ్వక్కర్లేదా?'' అన్నాడు దంత వైద్యుడు.

అని అడిగినాడే నా కడుపు తరుక్కుపోయిందే!" అన్నది దీర్ఘాలు తీస్తూ.

"పిలిచి అవమానం పొందే కన్నా పిలవకపోవటమే మంచిదమ్మా! ఆయనకు అన్నయ్య పేరు ఎత్తితే మంట. ఏం చెయ్యమంటావు?" శశి తన అసహాయతను వెల్లడించింది.

"అంతా దీనివాద స్తమే. మీనాన్నగారు పోయినప్పుడు వచ్చి పేకాడలేదా? ఇరవై నాల్గు గంటలు చలపతి మామా వెంకట్ ఒక చోటే ఉన్నారు" అన్నది బుగ్గలు నొక్కుకుంటూ.

"ఇంకా నీకు మనుష్యుల మనస్తత్వాలు తెలియవమ్మా! అక్కడ ఆయనకు పొద్దుపోకకు అన్నయ్యతో పేక ఆడినాడు. ఈ ఇంటికి వస్తే అట్లాగే ఆడుతాడనుకోవడం కల్ల. నాకు అన్నయ్య అంటే పగా. అమ్మా?"

"ప్రాణం ...పంచ ప్రాణం!....ఐనా బంధువులు, మంచి, చెడూ - అన్నీ పోయాయి. డబ్బుతో మాటే తల్లి-దాని మొగుడు దోచో, కొంపలు కూల్చి ఇంత డబ్బు కూడేసినాడు. మీరు 'ఓహో' 'ఆహా' అంటున్నారు. నా పిల్లలు ఎప్పటికి

ఒక్క తీరే ఉంటారా?" అన్నది మెటికలు విరుస్తూ.

చలపతి పిలుస్తున్నాడని పిలుపు రాగానే బట్టలు దులుపుకుని వెళ్ళింది దుర్గమ్మ.

"అక్కా! అమ్మ యిక మారనే మారదా? ఇన్ని అఘాయిత్యాలు జరిగినా అన్నయ్యనే వెనుకేసుకొస్తుంది నువ్వు చూడలేదు. బావి నుండి నీళ్ళు తీసుకు వెళ్తుంది. అన్నయ్య కంటే మూరెడు పొడవు అస్థి పంజరంలా ఉంటుంది.... పగలు చూస్తే రాత్రి కలలోకి వస్తుందక్కా!"

"మీ బావ చెప్పినారు శశీ! ఆయన ఒకటే బాధ పడ్డారు."

"అంతేనా? అది అన్నయ్య కంటే ఎంత లేదన్నా పదేళ్ళు పెద్ద అయుంటది. అది మాట్లాడితే చిన్న పిల్లలు జడుసుకుంటారు. అన్నయ్యకెంత నచ్చిందో.... దాని మొగుడు వచ్చి ఒకటే గోలట. పిల్లలున్నారట. కావల్సివస్తే పిల్లలను తెస్తాడట దాన్ని విడువడట."


"అందుకే ప్రేమ గుడ్డిది అన్నారు. చూచి సిట్టూర్చడం తప్ప ఏమీ చెయ్యలేము."

"అంతే! బావను ప్రయత్నించి ప్రేమకు ఎక్కడన్నా చూచి ముడి పెట్టమనక్కా! అమ్మ మారదు. దాని బ్రతుకు నవ్వుల పాలు కావద్దు. స్కూలు వాళ్ళు ఎల్లోరా, అజంతా వెళ్తున్నారు. నేనూ వెళ్తానని మారాం చేస్తే నానుతాడు తాకట్టు పెట్టి, డబ్బు తెచ్చి యిచ్చిందట. వెళ్ళొద్దని అనటం లేదు. మరీ పరిస్థితులు గమనించకుంటానా! అదిప్పుడే ఎదిరిస్తుంది. '....మీరంతా అనుభవించి నాకు నీతులు చెప్తారా?' అంటుంది. వేణుగాడిని మెచ్చుకోవాల. నాన్న పోలిక. ఏదీ అడగడు. ఉన్నది తిని తన చదువేదో చదువుకుంటాడు." అన్నది.

ప్రసన్న మౌనంగా విన్నది. వచ్చిన బంధువులను సాగనంపి మంచం పట్టింది శశి. రోజూ జ్వరం రావటం, తగ్గటం, మందు తీసుకోవటం లేదు. వారం రోజులు గడిచినాక పాప ద్వారా కబురు విని,

హాప్పీ.... హాప్పీ....

క్షేత్రం పక్కనుంచి చాలా కార్లు చాలా వేగంగా పోతూ, రైతు బిడ్డలకూ, పశువులకూ ప్రమాదకరంగా ఉంటున్నవి. కార్ల వేగాన్ని తగ్గించేందుకు రైతు ఒక ఉపాయం కనిపెట్టాడు! క్షేత్రానికి మైలు ఇవతల ఒక పెద్దబోర్డుదానిమీద "నెమ్మది–నెమ్మది– దిగంబరులకాలనీ క్రాసింగ్ ముందున్నది!" అనిరాశాడు. అంతే కార్లు బహు నెమ్మదిగా కార్లలోని జనం ఆతృతతో అటూఇటూ చూసుకుంటూ పోనారంభించాయి.



డాక్టరును పిలిపించాడు అబ్బాయి. జబ్బు చేసి బాగయినప్పటినుండి తన పనికి తానే పశ్చాత్తాప పడ్డాడు చలపతి. అతనా వయసులో ఎందుకు పెళ్ళి చేసుకున్నాడో అతనికే అర్థం కాలేదు. కళ్ళకు కప్పబడిన పొరలు చీల్చుకొని చూచినా అంతా అయోమయంగా కనిపించింది. తన కూతురు కన్నా చిన్నదైన అమ్మాయిని చేసుకున్నాడు. ఎందుకు? దుర్గమ్మతో మాట వరసకన్నాడు. 'ఈ పనివారితో విసుగు పుడుతుందే! ఎక్కడన్నా దిక్కు మొక్కు లేని దాన్ని ఉంచుకోవడమో. పెళ్ళో చేసుకుంటేనో పోతుంది' అన్నాడు.

అంతే. మెడలు వంచి ఈ పెళ్ళి చేసినారు. ఫలితం యిప్పుడిప్పుడే విచ్చుకుంటున్న మొగ్గలాంటి శశి జీవితం నలిగిపోయింది. ఇంత ధైర్యంగా మాట్లాడే పిల్ల ఈ పెళ్ళికి ఎలా ఒప్పుకుంది? అతని ముందు ఆ ప్రశ్న నిలిచి పోయింది. నెమ్మదిగా శశి గదిలోకి వెళ్ళినాడు. "ఎలా ఉంది?"

"ఈ పూట నయమే! జ్వరం రాలేదు. నీరసంగా ఉంది." అన్నది.

ఆమె ప్రక్కన కూర్చున్న పాపను పిలిచినాడు. "పాపా, రా తల్లీ! అమ్మను విసిగించకూడదు." పిలుచుకున్నాడు.

"నాన్నగారూ! అమ్మకు పళ్ళు కావాలండీ!" అతని చేతులు పట్టుకుని మంచం దిగింది.

శశి ముఖం త్రిప్పుకుంది. అతను ఆమె వీపు నిమురుతూ. "మీ అమ్మకు కబురు చెయ్యనా?"

"వద్దు....ఇప్పుడేం మునిగిపోయిందీ?"

"చూడు, నీ తల ఎంతలా రేగిపోయిందో! నీకు వంట్లో సత్తువ ఉంది. నాకు సేవ చేశావు నీకు నేను ఏం చెయ్యలేను. పనవ్వతో తల దువ్వించుకో;" అన్నాడు.

"అలాగే." అంది కళ్లు మూసుకుంటూ అతని తిట్లూ, దీవెనలూ, విదిలింపులూ, భరించలేనంత సుఖవుగా అతని అభిమానమూ, ఆదరమూ, జాలి భరించలేక పోతున్నది. అందరి శ్రద్ధవలన రెండు మూడు రోజులలో కోలుకుంది.

ఆ దినం సుధీర్ కేసు పూర్తి ఐనది. ఆఫీసుకు సెలవు పెట్టి కోర్టుకు వెళ్ళిన అబ్బాయిగారు ఆదుర్దాగా పరిగెత్తుకు వచ్చాడు 'పిన్నీ-పిన్నీ' అంటూ. అతను ఆమె గదిలోకి వెళ్ళేసరికి, ఆమె ఆదుర్దాగా లేచి కూర్చుంది.

"నీరసంగా ఉంటే పడుకో. సుధీర్ కేసు ఈ రోజు పూర్తి ఐనది. సుధీర్ నిర్దోషిగా నిరూపింపబడినాడు...."

ఆమె నిటారుగా కూర్చున్నది. సంతోషం పట్టలేక పోయింది.

"నిజమా!....అబ్బాయిగారూ! ఎంత మంచి వార్త తెచ్చినారు...."

"పూర్తిగా వినండి. దోషులని తెలిసి నారాయణ బృందాన్ని పట్టి ఇవ్వనందుకు చట్టం ప్రకారం నేరస్తుడుగా పరిగణింపబడినాడు అతనికి ఒక సంవత్సరం జైలు శిక్ష వేశారు. అది కూడా అతని బాబాయి పట్టు బట్టి వేయించాడని తెలుస్తుంది.... అతని ఆర్భాటం చూచిన వారెవరూ, సుధీర్‌కు విముక్తి లభిస్తుందని అనుకోలేదు." అన్నాడు.

"అవును. సుశీల రాత్రిం బవళ్ళు అదే ధ్యాసతో చిక్కి-శల్యమయిపోయింది. దానిని చూచి రావాలి. అతని ఆస్తి అతనికివ్వడానికి ఎంత నాటకం ఆడించినాడు."


ఇన్‌డస్ట్రియల్

※ హృద్రోగం ఉన్న రోగిని రోజూ పరిశ్రమ అవసరమని డాక్టర్ చెప్పాడు.

ఒక నాడు డాక్టర్ స్విమ్మింగ్ పూల్‌కు వెళ్తే, అక్కడ ఆరోగి కుర్చీలో కూర్చొని బేతింగ్ డ్రెస్‌లో యీదులాడుతున్న యువతుల్ని తిలకిస్తున్నాడు.

"ఇదేమిటి ఇలాఐతే నీకు పరిశ్రమ ఏ ముంటుందీ?" అన్నాడు డాక్టర్.

"అక్కడే మీరు పొరబడుతున్నారు. ఈ సుందర దృశ్యాలు చూసేందుకు రోజూ నేనూ మూడు మైళ్ళు నడిచి వస్తున్నాను. తిరిగి వెళ్ళేప్పుడు మరో మూడు మైళ్ళు నడక సాగిస్తున్నాను. అంతకన్నా పరిశ్రమ ఏం కావాలీ?" అన్నాడు రోగి.



"మీ నాటకమేమిటో నేను తెల్సుకో వచ్చునా?....మామగారూ! చూచారుగా - ఆఫీసునుండి నేరుగా ఆవిడ గదిలోకే వచ్చారు."

శశి, అతను ఉలిక్కి పడి చూచారు. ద్వారాని కిరువైపులా చలపతి, కోడలు నిల్చుని ఉన్నారు.

"అబ్బాయ్! నీకిక్కడేం పనిరా?" లేని బలం తెచ్చుకుని అడిగినాడు చలపతి.

అతను లేచి నిల్చున్నాడు. "నాన్నా!" తండ్రికూడా తనను తప్పుగా అర్థం చేసుకోవడమా?

"చాలించరా నటన! ఈ రోజులలో స్వంత తల్లులనె చూడటం లేదు....పిన్ని అంటే పవిత్రమైన భావన అంటావు.... అంతేనా?"

"నాన్నగారూ! ఏమిటీ పిచ్చి....పిన్ని అంటే పవిత్రమైన భావన ఉందో లేదో అపవిత్రమైన మనస్సులు—మీకెలా తెలుస్తుంది? సుధీర్ కేసు విషయం చెప్పాలని వచ్చినాను. మనుష్యులు ముందంజ వేస్తున్నామని, తెగ గర్వపడతారు - వేషం వెయ్యటంలోనే! ఛీ-ఛీ!" అసహ్యంగా భార్య వంక చూచాడు అతను.

"అవును. కట్టుకున్న పెళ్లామెప్పుడూ అసహ్యంగానే కనిపిస్తుంది. అది....ఆ వగలాడి అందంగా ఉంది కదూ? దాంతోనే ఉండండి...." విసురుగా ఉంది భార్య వాలకం.

"చదువు-సంస్కారం నేర్పుతుందనుకోవడం అబద్ధం! అవసరమైతే ఆధునిక యువతీ యువకులు అధమాధముల కంటే

అసహ్యంగా మాటలు విసరగలరు. ఆమె వగలాడి కాదు. విధి బలీయమువలన ఈ యింటికి వచ్చింది. ఆమెవద్ద చాకచక్యమే ఉంటే ఈ యింటితాళాలు కొంగున ముడి వేసుకుని, మనకు చిప్ప చేతికిచ్చేది పిచ్చి....''

బొమ్మలా నిలబడి ఉన్న శశి వైపు చూచినాడు. ''పిచ్చీ! ఎవరెన్ని అన్నా మీరు పట్టించుకోవద్దు. నాలుక తిప్పడానికేం ఖర్చు ఉంది? ఇష్టమొచ్చినట్లు మాట్లాడతారు. ఉమా! నువ్విలా రా!'' భార్యను పిలుచుకొని అతను వెళ్ళిపోయినాడు.

శశి తల ఎత్తి చలపతి వంక చూచింది అతను దిగులుగా చూస్తున్నాడు.

"అంతా నాదే తప్పు ఈ వయసులో వివాహం చేసుకుని యింటి మర్యాద మంట గలిపినాను. ఎవరిని అని ఏం లాభం? వచ్చిన బంధువులు యిదివరకే చెప్పినారు. నీ నడవడిక మంచిది కాదని... పాప విషయం కూడా అనుమానమే!'' తలా డిస్తూ అతను వెళ్ళిపోయినాడు.


శశి నెమ్మదిగా బయటికి వచ్చింది. కోడలి గొంతు వినిపిస్తుంది. అప్రయత్నంగా కాళ్ళు అటు దారి తీసినాయి

''మీరు లక్ష చెప్పండి. ఈ యింట్లో ఉండలేను. కోటి కోర్కెలతో, అంతులేని ఆశయాలతో ఈ యింట్లో అడుగు పెట్టినాను. అన్నీ కల్లలే అయ్యాయి.... నా కంటే ముందే శనిదేవత ఈ యింట్లో ప్రవేశించింది." అన్నది ఆమె గొంతు దుఃఖంచే వణుకుతుంది

"ఉమా! భర్తను కీలుబొమ్మలా ఆడించడమే ఆశయమైతే నేనేం చెయ్యలేను మనిషి, మమత, సానుభూతి లేక జడ పదార్థంలా బ్రతకడమే నీ కోర్కె అయితే నేను సహాయం చెయ్యలేను. ఆమెతో వివాహం కాకమునుపు పరిచయం లేదు. వగరుబోతు కనకదుర్గమ్మ వాగిన మాటలు నిజమని నమ్మి, లేని అనుమానాలు పెంచుకుంటున్నావు. మాకు 'పెళ్ళి' అని పెళ్ళి అయిన మర్నాడు తెలిసింది. మేము నాల్గు సంవత్సరాలు అలహాబాద్‌లో ఉన్నాం. మాకీ పెళ్ళి యిష్టం కూడా లేదు. పాప

ఛేంజ్ ఎబిలిటీ

* కొత్తగా పార్టీ మార్చిన రాజకీయ వాదిని అభినందిస్తూ "ఇప్పటికైనా నీకు వెలుగు కనిపించింది!" అన్నాడొక మిత్రుడు.
"వెలుగు కాదు. వేడితట్టుకోలేక పార్టీ ఫిరాయించాను!" అన్నాడు రాజకీయవాది.



విషయంలో కూడా అంతే! మనిషి అన్న వారెవరూ చిన్నపిల్లలను దూరం కొట్టరు. పాప చెప్పే మాటలంటే నాకిష్టం. ఇది వరకు నువ్వూ తనతో ఆడేదానివిగా?" అతని గొంతు మృదువుగానే వుంది.


"మీరెన్ని చెప్పినా నేను ప్రత్యక్షంగా చూచిన దానికంటే ఎక్కువ కాదు. నేను కొన్నాళ్ళు మా యింటికి వెళ్ళిపోతాను.... నా మనస్సుకు నచ్చ చెప్పుకుని, భర్త పరాయి స్త్రీల వెంబడి తిరిగేవాడయినా భరించే శక్తి తెచ్చుకుని మరీ వస్తాను." ఈసారి హేళనగా వచ్చాయి మాటలు.

"అది నీ యిష్టం. నేను చెప్పవల్సినది చెప్పాను. అర్ధం చేసుకోక అనుమానాలు పెంచుకుంటే ఎవరూ ఏం చెయ్యలేరు." అతను నిదానంగా చెప్పినాడు.

"అంతేగాని ఆమెను మాత్రం ఇంట్లో నుండి పంపించి వెయ్యమన్న మాట.

"అది అసాధ్యం. నీలా ఆమె ఈ యింటి కోడలు. నేడు అన్నం, గుడ్డా యిచ్చి వేరే ఉంచితే ఎవరు ఎన్ని అను కుంటారు? అశుభం-శుభం ఎరగని పసిది. దాని జీవితం నాశనం కాదూ?"

—[సశేషం]



శ్రుతి తప్పిన మనిషి

శ్రీకంఠమూర్తి

"జగన్నాథం.... జగన్నాథం...."

"జగన్నాథం.....నిన్నే...."

పిలుపు మరీ నా వెనుకనుంచే వినబడింది. వెనుతిరిగి చూశాను. ఎవరో ఒకతను నన్నే ఆ పేరుతో పిలుస్తున్నాడు.

"ఎవరు నువ్వు?" అనడిగాను.

"నన్నే ఎవరివని అడుగుతున్నావా? బావుంది. నన్నెరగవూ?"

ఆతని మాటలకు తెల్లబోయాను.

"ఎవరయ్యా నువ్వు?...." మళ్ళీ అడిగాను.

"ఈ గోపాలాన్నే ఎరగనట్టు నటి

స్తావేం జగన్నాథం....'' అన్నాడు నా చొక్కా పట్టుకుంటూ.

''నా చొక్కా పట్టుకుంటావెందుకు? ఇంతకూ నీ జగన్నాథాన్ని కాను తెలిసిందా?'' అన్నాను కోపంతో.

''అవున్లే....నువ్వే కాదు, ఈ ప్రపంచంలో ఎవరూ నా వాళ్లు కారు. అమ్మ పోయింది. నాన్న పోయాడు. చివరికి నా పార్వతి కూడా నాకన్యాయం చేసి వెళ్ళిపోయింది. ఇహ నా కూతురు వసుంధర వుండీ కూడా నన్ను గుర్తించలేని స్థితిలో వుంది. అలా జరగడానికి కారణం నేనే!''

అతను ఏడుస్తున్నాడు. ఏడుస్తూనే నా చెయ్యి పట్టుకున్నాడు.

"ముందు నా చెయ్యొదలు. నే వెళ్ళాలి.'' అన్నాను.

"నేనొదల్ను. నువ్వు నన్ను అపార్థం చేసుకున్నావు. నీ మనసులో వున్న సందేహాలన్నీ తీర్చేదాకా నేను నీచెయ్యొదల్ను." అన్నాడు.

వీడెక్కడో నాకు శనిలా దాపురించాడనుకుని ''అబ్బబ్బ! ఏమిటయ్యా నీ సొద....నాకు నీ మీద సందేహాలూ లేవు. నువ్వు నాకేమీ చెప్పనూ అక్కర్లేదు. ముందు నా చెయ్యొదలు.'' అన్నాను.

అప్పటికీ అతను నా చెయ్యొదల్లేదు.

"అంత కోపమెందుకు జగన్నాథం? నీ బావమరిదిని నువ్విలాగేనా దులపరించుకునేది?''

నాకు కోపం, ఆశ్చర్యం ఏకకాలంలో కలిగేయి.

''ఎవరికయ్యా నువ్వు బావమరిదివి? ముందు నా చెయ్యొదలు'' అన్నాను విసుగ్గా.

''ఏమయినా సరే నేనొదలను. ఒక వేళ నువ్వు దులుపుకుని వెళ్ళిపోలవాని

మరువలేని గతస్మృతుల గనిగా మానవుని మేధస్సు రూపొందిన నాడు ఆవ్యక్తి మనుష్యుల మధ్య మసిలే మతిచలించిన వానిగా పిలవబడుతాడు. కాని, ఆస్మృతులలోని బాధ ఎందరికర్థమవుతుంది?

చూసినా నేను నీ వెనకాలే అరుస్తూ వస్తాను. 'జగన్నాథం! ఆగు ...జగన్నాథం! ఆగు.' అంటూ. అప్పుడు రోడ్డు మీద పోయేవాళ్ళందరూ నిన్నే కేకలేస్తారు 'పాపం! అతనలా పిలుస్తూంటే వెళ్ళిపోతావేమిటయ్యా? కాస్త ఆగి అతను చెప్పేది వినగూడదూ?' అని. అప్పుడు నీ పరువేమవుతుందీ? అప్పుడయినా వింటావా నేను చెప్పేది? ఇదిగో రెండు నిముషాల్లో చెప్పేస్తా....'' అన్నాడు.

అతని మాటలు వింటూంటే అతనన్నంతా చేసేటీరతాడనిపించింది నాకు.... విధిలేక నిలబడ్డాను.

''ఊఁ....కానీ. అయితే ఒక మాట. నువ్వన్నట్లు రెండు నిముషాల్లో ముగించేయాలి మరి.''

''అలాగే జగన్నాథం....''

'అదిగో, అదే వద్దనేది. నా పేరు జగన్నాథం కాదు, నీ బావమరిదినీ కాను. నువ్వు చెప్పేదేదో త్వరగా చెప్పేసేయ్. వినేసి నా దోవన నేను పోతాను.'' అన్నాను.

''అది కాదు జగన్నాథం....''

''మళ్ళీ అదే మాట!''

''నీ పేరు చెప్పందే నాకు మాట రాదు జగన్నాథం... నువ్వు మొదట్నించీ ఒట్టి తొందర మనిషివి. ఊఁ....అది సరేగాని మా వసుంధర ఇప్పుడు బాగా పెద్దదయి వుంటుంది కదూ! ఇప్పుడెలా వుంది జగన్నాథం, వసూ? అందంగా వుందా?.... అచ్చం పార్వతిలాగే కనిపిస్తుందేమో కదూ?''

నాకతని మాటలొక్కటీ అర్థం కాలేదు.

''ఏమో నాకు తెలీదు. అయిందా నువ్వు చెప్పడం! నేను వెళ్ళాలి.'' అన్నాను. ఎలాగైనా వదలించుకోవాలి

''నేనింకా మొదలెట్టందే! అయినా జగన్నాథం, నిన్ను చూస్తే నాకు జాలేస్తోంది. ఏదో సాయంకాలం పూట చల్లగా షికారు బయలుదేరిన నిన్ను పాత సంగతులన్నీ కెలికి బాధ పెడుతున్నాను గదూ! హుఁ....ఏం చేస్తాం చెప్పు నా గోడు చెప్పుకోడానికి నువ్వు తప్ప నాకింకెవరున్నారు? ఆఁ అన్నట్టు వసుంధర ఇప్పుడెలా వుంది జగన్నాథం. అచ్చం పార్వతిలాగే వుంది కదూ?''

''పార్వతి అంటే ఎవరు? నీ ఇంకో కూతురా?''

''రామ రామ! ఇదేమన్యాయం జగన్నాథం. వాటీస్ దిస్? నీ కోపం నాకు అర్థమయింది నీ స్థానంలో నేనున్నా ఇలాగే కోపంగా మాట్లాడే వాణ్నేమోగాని మరీ ఇంత అన్యాయంగానా? నీ చెల్లెల్ని, నా భార్యని పట్టుకుని కూతురంటావా?.... ఎంత చచ్చిపోతే మాత్రం ఆమెను మరీ ఇంతగా మర్చిపోతావా?''

''ఏమిటీ....పార్వతి నా చెల్లెలా?

బావుంది....చాలా బావుంది. ముఖ్యం. మొహం ఎరగని నీ భార్య నాకు చెల్లెలెలా అవుతుంది?''

''అవు జగన్నాథం, అవు....నా మనసు విలా తూట్లు పొడిచేలా మాట్లాడకు. ఇంత కఠినంగా మాట్లాడడం నీకు తగదు. పోనీ ఇదొక్కటి చెప్పు. నా వసూ బాగుందా?''

''నేనేం చెప్పేది? ఆ వసూ ఎవరో నేను చూస్తే గదా నాకు తెలిసేది?''

''చెప్పు జగన్నాథం....వసూ బాగుందా?''

''ఆఁ....బాగుంది బాగుంది. ఇహ నేను వెళతా ...''

''నేనింకా చెప్పందే....రెండు నిముషాల్లో చెప్పేస్తా. నీ సందేహాలన్నిటినీ తీర్చేస్తా... ''

''నా సందేహాలన్నీ ఎప్పుడో తీరిపోయాయి. బాబూ! నా దారిన నన్ను పోనియ్యి అంతే చాలు.''

''కావాలంటే నీ చెప్పు తీసి నా మొహాన కొట్టు జగన్నాథం, భరిస్తాను. నా బావమరిది నన్ను కొట్టాడని సమాధాన పడతాను. కాని నువ్విలా మాట్లాడితే మాత్రం నేను చాలా బాధ పడతాను ''
అతనిలా దైన్యంగా అంటూంటే నా మనసెలాగో అయిపోయింది. అంతకు ముందున్న కోపం కూడా తగ్గిపోయింది ''పాపం? మతి సరిగ్గా లేదల్లే వుంది.... నన్ను తన బావమరిది అనుకుని ఏమేమో చెబుతున్నాడు. పోనీ అతను చెప్పేది వింటే మాత్రం నాకు వచ్చే నష్టమేముంది'' అని నాలో నేనే ఆలోచించుకున్నాను

నేను మౌనంగా వుండడం చూసి అతను నాకు కోపం వచ్చిందనుకున్నాడేమో!

''నువ్వు నన్ను ఎన్నో సార్లు కోప్పడ్డావు జగన్నాథం! కాని నేను ఎప్పుడైనా నీ చెల్లెల్ని కోప్పడ్డానా? ఒక్కసారి .. కనీసం ఒక్కసారేనా ఆమెను నేనేమన్నా అన్నానా? ...అదసలే మతిలేని మనిషి.

''ఆఁ....మతిలేని మనిషా? '

''ఏం? నీకు తెలీదా నీ చెల్లెలెలాంటిదని నీకు తెలీదా? ఎందుకలా నటిస్తావు? చెప్పు. మా పెళ్ళికి ముందే ఆమెకు పిచ్చట! మా పెళ్ళి కాగానే మా బంధువర్గమంతా నిన్నూ, నీ వాళ్ళనూ ఎంతగా ఆడిపోసుకున్నారో మర్చిపోయావా? పిచ్చి చెల్లెల్ని గోపాలం లాంటి అమాయకుడి మెడకు కట్టి ఆమె బాధ విరగడ చేసుకున్నాడు జగన్నాథం. ఒట్టి మోసగాడు!' అని ఇంకా ఏమేమో అన్నారు నిన్ను.... అదంతా మర్చిపోయావా? కాని నేనోమాట చెప్పనా జగన్నాథం. మోసగించడానికీ, మోసగింపబడడానికీ మనమెవరం చెప్పు. ఆ బ్రహ్మదేవుడు ఎవరికి ఎవరితో ముడి వేశాడో వారితోటే జరుగుతుంది వివాహం. నువ్వు నన్ను మోసగించావనేది ఉట్టి

భ్రమ. పార్వతి నాభార్య. నేనామె భర్తని. ఇదే నిజం. అంతే!''

అంత కంతకూ అకవిమీద సాను భూతి అధికమవసాగింది నాకు.

''అలా పార్కులో కెళ్ళి బెంచీమీద కూర్చొని మాట్లాడుకుందాం పద'' అంటూ పార్కువైపు నడిచాను. అతనూ నన్ను నుసరించాడు ఇద్దరూ బెంచీ మీద కూర్చున్నాం

''ఆ తరువాత నాకు ఎంతోమంది సలహా ఇచ్చారు జగన్నాథం. నువ్వు అన్యాయంగా మోసపోయావు గోపాలం. ఆమెను వదిలేసి హాయిగా మరొకఅమ్మా యిని పెళ్ళిచేసుకో. చట్టరీత్యా ఆమెనుంచి విడాకులు తీసుకుని ఆమెను పుట్టింటికి పంపించేయి'' అని. కాని నేనుమాత్రం వాళ్ళమాటలు వినలేదు. నాకు ఆమె భార్య కావాలనే వ్రాసిపెట్టి వుంది కాబోలు. అలాగేఅయింది ఇప్పు డందరూ ఆమెను 'పిచ్చిది' అన్నంత మాత్రాన నే నామెను వదిలెయ్యాలా?''

''అయితే అందరూ అనడమే గాని నీ భార్య నిజంగా పిచ్చిది కాదన్నమాట! మరి నువ్వింతకు ముందే అన్నావుగా ఆమెకు పెళ్ళికిముందే పిచ్చి వుండేదని!'' అరె....ఆమెను తల్చుకుని ఏడుస్తున్నావా?

''ఏడవకుండా ఎలా వుండగలను జగ న్నాథం. నువ్వు ఆమెను 'నీ భార్య ... నీ భార్య' అనే అంటున్నావుగాని, పార్వతి నీ కేమీ కాదా? ఆమె నీ స్వంత చెల్లెలు కాదా? చెప్పు... ''


అప్పటికి నా పొరపాటును గ్రహిం చాను. అతన్నెలాగయినా ఊరడించాలనే ఉద్దేశంతో ''నా చెల్లెలే గాని ఆమె నా కన్నా నీ కెక్కువ ప్రియమైనది. గనుక అలా అంటున్నాను గోపాలం. మరేం లేదు. ఆమెను నువ్వు మనసారా ప్రేమిం చావు కదా మరి?''

నాన్ ఫాక్ట్

ఒకావిడ ఒక బట్టల షాపులోకి వెళ్లి రకరకాల గుడ్డలు చాలాసేపు చూడసాగింది.

''నేను మీకో పెద్ద న్యూసెన్స్‌గా ఉన్నానుకదూ!'' అన్నదావిడ.

షాపువాడు ''నా షాపులో కాతాదారులే ఎప్పుడూ రైటు సుమండీ!'' అన్నాడు.



"ఈ లోకులు కాకులు జగన్నాథం. ఆమె నందరూ 'పిచ్చిదీ....పిచ్చిదీ' అనే ఆడిపోసుకున్నారు గాని నా పార్వతి ఒక్కరోజూకూడా కోపగించుకోలేదు. విసుక్కోలేదు. అసలు నా మాట జవదాట లేదు ఎప్పుడూ. నేను చెప్పినట్టు వినేది. ఎవరయినా పలకరిస్తేనే కాని తనంతట తాను ఎవరితోనూ మాట్లాడేది కాదు. కాని కొంచెం మొద్దు అంతే! నా పిచ్చిగాని ఇవన్నీ నువ్వెరగనివా? ఏదయినా పని చేస్తుంటే అలాగే చేస్తూనేఉండేది. మళ్ళీ పిలిచేదాకా. రోటి ముందు కూర్చుని మారడం మొదలెట్టిందంటే ఎన్నిగంటల సేపైనా అలా నూరుతూనే వుండేది. 'చాలు ఇహ లేచిరా!' అంటేనే లేచొచ్చేది. ఇవే ఆమె చేసే పిచ్చిపనులు. ఇది చూసి 'ఆమెకు పిచ్చి' అని ఎలా అంటాం చెప్పు? అసలు ఈ లోకంలో అందరూ మంచివాళ్ళే వుంటారా జగన్నాథం? అత నింకా ఏదో చెబుతున్నాడు. అంతలో నేను లేవబోయాను.

"అరె ...లేస్తున్నా వేమిటి కూర్చో ...." అన్నాడు.

నా కెందుకో మాటలు తడబడ్డాయి.

' లే.... లేదు నాకు ఆలస్య మవుతుంది వెళ్ళాలి'' అన్నాను.

''అలా గాభరాపడతావేం జగన్నాధం? అప్పుడు నీ మీద కోపం వచ్చిందిగాని ఇప్పుడు లేదుగా, కూర్చో .... కూర్చో ' అన్నాడు.

''కూర్చుంటాను గాని నువ్విలా గట్టిగా అరచి మాట్లాడకూడదు. చూసినవాళ్ళు ఏమనుకుంటారు?'' అంటూ లేచినవాణ్ని మళ్ళీ చతికిలపడ్డాను.

''ఆ రోజు మా వసుంధరను నీ కప్ప చెప్పడానికి వచ్చినప్పుడు దాని వయసు రెండేళ్ళు మంటింట్లో సిఖార్య గొణగడం విన్నాను ఇప్పటికీ గుర్తుంది ఆ మాట. 'ఏదో నాలుగురోజులంటె ఉంచుకోవచ్చు గాని జన్మంతా మనమే భరించాలంటె ఎలా? అందులోనూఆడపిల్ల. పెద్దయ్యాక పెళ్ళి పెటాకలూ చెయ్యాలి' అప్పుడు నువ్వేమన్నావో జ్ఞాపకముందా? వసుంధర పరాయిదికాదు. నా స్వంత చెల్లెలికూతురు. మనకూ ఉన్నారుగా ఇద్దరు ఆడపిల్లలు. వాళ్ళతోబాటు అదీ వుంటుంది' అన్నావు. ఆ తరువాత ఆవిడ నోరెత్తలేదు, ఆరోజు నాకు కలిగిన సంతోషం అంతా ఇంతా కాదు....''

అతనింకా ఏదోచెబుతుండగామధ్యలో కుతూహలం పట్టలేక అడిగాను. 'మరి మీ అమ్మాయిని మా ఇంట్లో ఎందుకు వొదిలిపెట్టావ్? అదంటె నీ కిష్టంలేదా? ప్రస్తుతం అతని దృష్టిలో నేనేకదా జగన్నాథం!

'ఆఁ... ఏమిటీ? ఏమన్నావ్? మా అమ్మాయంటె నాకు ఇష్టంలేదా? ఆమాట మరోసారి అన్నావంటె చూడు!''

అతను ఆవేశంతో ఊగిపోతూ లేచి విలబడ్డాడు, నే నతన్ని పట్టుకొని కూర్చో బెట్టి ''కూర్చో గోపాలం....కూర్చో.... అంత కోపమెందుకు?'' అన్నాను.

''నా ఒక్కగా నొక్క కూతురే నా కిష్టంలేక పోతే ఇంకెవరిమీద ఇష్టముంటుం దనుకున్నావ్? నీ కూతుళ్ళమీదా? ముందు వసుంధరను మీ ఇంట్లో వదలిపెట్టడానికి గల కారణం నీతో చెప్పాను. నువ్వు సరేనన్న తరువాతే తీసుకొచ్చి వదలి పెట్టాను మీ ఇంటిలో....''

నేను నాలిక్కరుచుకొని సర్దుకుంటూ ''మరచిపోయాను గోపాలం' అన్నాను.

కుక్కాలాజి

''మీ యింట్లో భోజనం చేసేముందు ప్రార్థన చేస్తారా?'' అన్నాడు సుబ్బారావు.

''అబ్బే! అదేం లేదు! మా ఆవిడ వంటబాగానే వండు తుంది'' అన్నాడు బుచ్చారావు.

—కె. రమాదేవి.

అతను మళ్ళీ చ(్రు)మని లేచాడు నా మీదికి.

"మరచిపోయావా? ఎలా మరచిపో గలిగావ్?''

''నువ్విలా గట్టిగా అరిచావంటె నే వెళ్ళిపోతా నంతే!'' మళ్ళీ బెదరించా నతన్ని.

"నేనేం గట్టిగా అరవడంలేదు. నీ కలా వినిపిస్తోందేమో అంతే. నీకు తెలీదు జగన్నాథం....పార్వతి నెలకోసారి నాలుగురోజులపాటు మామూలు మనిషి అయ్యేది. అలాంటి సమయంలో చాలా తెలివిగా ప్రవర్తించేది. అప్పుడు ఆమె ఏ పని చేసినా సవ్యంగా చేసేది పెళ్ళికి ముందు కూడా ఆమె అప్పుడప్పుడు అలాగే ప్రవర్తించే టగా? నీకు తెలీదా? లేక ఇదీ మర్చిపోయావా?''

''ఆఁ.. అవునవును ఇప్పుడు జ్ఞాపకం వస్తోంది'' అన్నాను.

నా పరిస్థితి నాకే నవ్వొచ్చిందప్పుడు.

''అలాంటప్పుడే ఓసారి పార్వతి ఏం చెప్పిందో తెలుసా? 'వసూ ఆడపిల్ల, అది ఇక్కడే వుంటె పెద్ద దవుతున్న కొద్దీ నా ప్రభావం దానిమీద పడకపోదు. పరి ణామం ఎలావుంటుందో చెప్పలేం. అందు కని దాన్ని మా అన్నయ్యదగ్గర ఉంచు దాము. అక్కడే పెరగని అది. అన్నయ్యా నడిగితే కాదనడు. మీరు వెళ్ళి అడగండి' అని. ఇంత తెలివి మంచివాళ్ళకయినా వుంటుందంటావా జగన్నాథం?''

''ఎలా వుంటుంది... ఉండదు. అతని మాటలను సమర్థించాను.

"అలా మధ్య మధ్యలో అద్భుతగలకు జగన్నాథం. నన్ను చెప్పనీ ....నేను ముందే నీకు అంతా వివరంగాచెప్పి,తరు వాత వసూను తీసుకొచ్చి మీ ఇంటిలో దిగబెట్టాను అప్పుడు మీ చెల్లెలి ఆలోచన చాలా బాగుందని మెచ్చుకున్నావు. ఇప్పు డేమో మరచిపోయా నంటున్నావు...."

''ఇక చాలిద్దాం గోపాలం. ఇంటికి వెళ్ళాలి. అన్నట్టు మీ ఇల్లెక్కడ?'' అనడిగాను.

అతను ఉన్నట్టుండి పెద్దగానవ్వాడు.

"ఇల్లు....పెళ్ళాం పోయాక కూడా ఇల్లుంటుందా ఎవరికయినా? ఇల్లూ, వాకిలీ ఏనాడో వదిలేశాను. హాయిగాఇష్టంవచ్చిన చోట తిరగడమే నా పని ఇప్పుడు...."

''ఓహో! అలాగా!'' అన్నాను.

''నా పార్వతి చచ్చిపోయిన కొన్నా ళ్ళకే నన్ను ఉద్యోగంలోంచి తీసేశారు. ఎందుకని అడిగితే పెళ్ళాం చచ్చిపోగానే నీకు మతి పోయిందన్నారు. 'గోపాలం పిచ్చివాడు 'అని సర్టిఫికేట్ కూడా ఇచ్చారు. ఈ జనానికేమన్నా బుద్ధుందా జగన్నాథం? పెళ్ళాం చనిపోగానే మొగుడికి పిచ్చిపట్టాలని రూలేమయినా ఉందా ఏమిటి?''

"ఛ! .... ఛ .... అలా అని ఎవరం టారు?''

"అయితే పెళ్ళాంమీద ప్రేమవుండడం పిచ్చికాదంటావు అవునా?"

"ముమ్మాటికీ కాదు. పెళ్ళాం మీద ప్రేమ అందరికీ వుంటుంది. దాన్ని పిచ్చి అన్నవాళ్ళకు బుద్ధిలేదు అంతే! ఆఁ.... ఇహ అయిందా నీ రెండు నిముషాల టైం? నువ్వు చెప్పవలసింది కూడా పూర్తయిందనుకుంటా .... వస్తా!" అంటూ లేవబోయాను.

"ఆఁ .... ఆఁ ... ఆగు జగన్నాథం ఇంకా పూర్తికాలేదు, నా కోరిక ఒక్కటే నీతో మొరబెట్టుకోనివ్వు"

"సరే అయితే ఆకోరికేమిటో చెప్పు" అని మళ్లీ కూర్చున్నాను.

"నాకున్నది ఒక్కటే కోరిక. అదేమిటంటె మా వసూను నువ్వు పెంచిపెద్ద చేశావు. ఆమెకు మంచి వరుణ్ణి చూసి పెళ్ళి చేసెయ్యి. ఈ ఉపకారం నా జన్మలో మరచిపోను. ఇంకోమాట జగన్నాథం....ఆమె పెళ్ళికి నన్ను తప్పక పిలవాలి. నేనెక్కడున్నా, ఏ ఊళ్లోవున్నా వెతికించి మరీ పిలవాలి. నా వసూ పెళ్ళికి నేను తప్పకుండా వస్తాను. రెండు చేతులోనూ అక్షింతలు వేస్తాను. ఒక చేత్తో నాది. ఇంకోచేత్తో పార్వతిది. అర్థమయిందా? ఇదొక్కటే నాలో మిగిలిన కోరిక ఆకాస్తా అయిపోతే నాకింకేం అక్కర్లేదు. సంతోషంతో చచ్చిపోగలను...."

ఈ మాటలు చెబుతూంటె నా చిరాకంతా మాయమయి అతనిమీద జాలి కలగసాగింది నాకు.

"అయితే నీ భార్యా కూతుర్ని చూడకుండానే చనిపోయిందన్న మాట? ఆ తరువాత నువ్వు మీ అమ్మాయిని చూడనే లేదా?" అనడిగాను కుతూహలం ఆపుకోలేక.

"చూశావా....ఇలాంటి సందేహాలన్నీ నీ మనసులో వున్నాయనే కదా, నేను ఇందాకటినుంచీ చెపుతున్నా. ఇప్పుడు నిజంగా రెండంటే రెండే నిముషాల్లో వాటిని తీర్చేస్తా.... నేను ఎన్నేళ్ళనుంచో

యైత్ వండర్

● "మీరు అమ్మిన ఎలుకల బోను–'ఎలుకలకు అద్భుతమైనవి' అన్నారు. పది రోజులుగా ఒక్క ఎలుక అందులో పడ లేదు!" అన్నాడు బోను కొన్నాయన.

"చూశారా-నేను ఎంత నిజం చెప్పానో! ఎలుకలకు అది అద్భుతమైన బోను కాదంటారా?" అన్నాడు షాపువాడు.

అనుకుంటున్నాను నువ్వు ఎప్పుడో ఒక సారి నాకంటబడక పోవచ్చు.... అప్పుడు నీ కన్నీ చెప్పగలననీ ఆ అవకాశం ఇప్పుడు దొరికింది. నాకు ఈ రోజు అనుకోకుండా నువ్వు కలిశావు ఇప్పటికైనా నీ అనుమానాలన్నీ తీర్చడం నా కర్తవ్యంగదా?

''ఏం కర్తవ్యమో ఏమో! నన్ను చాలాసేపు కూర్చోపెట్టేశావు. మొత్తానికి'' అన్నాను.

"అవును జగన్నాథం నిన్ను చాలాసేపు కూర్చోబెట్టేశాను. ఇహ రెండే నిముషాలు.... తరువాత...."

అతనింకా ఏదో చెబుతూండగా మధ్యలో నేను కల్పించుకొని ''ప్రాణం పోయే ముందైనా ఆమెకు వసుంధరను ఎందుకు తీసుకొచ్చి చూపించలేదు;'' అనడిగాను.

"ఏం చెప్పమంటావు జగన్నాథం. పార్వతి నన్ను వదలి శాశ్వతంగా వెళ్ళిపోతుందని కలలోనైనా ఊహించలేదు నేను. అసలు డాక్టరే ఊహించలేక పోయాడు. మూడు రోజులు వరసగా జ్వరం వచ్చిందంతే, జ్వరమంటె ఉత్త మామూలు జ్వరంకాదు, విషజ్వరం. మూడో రోజు మధ్యాహ్నం ఆమె ఆ జ్వరంలోనే నన్ను ఇష్టం వచ్చినట్టు తూలనాడింది. పెళ్ళయి నప్పటినుంచీ ఎప్పుడూ మాటకు మాట జవాబుచెప్పడం కూడా ఎరగని పార్వతి ఒక్కసారిగా అలా విరుచుకు పడేటప్పటికి నాకూ కాలూ చెయ్యీ ఆడలేదు.

''ఎందుకలా కోప్పడింది!''

''నాదురదృష్టం జగన్నాథం! వసూను నా కెందుకుమారం చేశారు? నా కూతుర్ని నా దగ్గరుండకుండా అన్నయ్యగారింటికెందుకు వదిలిపెట్టారు?'' అని ఇంకా ఏమేమో అంది.

''ఆదేమిటి? తనేగా చెప్పింది. అన్నయ్యదగ్గర వదలి పెట్టమని?" నేను ఆశ్చర్యంతో అడిగాను.

"నేనూ అలాగే అన్నాను జగన్నాథం. 'పార్వతీ' ఎందుకిలా అర్థం లేకుండా అరుస్తావ్' నువ్వేగా చెప్పింది. అక్కడుంటె నా ప్రభావం దాని మీద పడుతుంది. తీసుకెళ్ళి అన్నయ్యకప్ప చెప్పండి' అని? ఇప్పుడెందుకిలా మాట్లాడుతున్నావు? అని ఎంతో నచ్చ చెప్పి చూశాను. కాని ఆమె వినిపించుకోలేదు కళ్ళు పెద్దవి చేసుకుని పళ్ళు పటపటా కొరికింది. ''నేను చెప్పానే అనుకోండి. మీ రెందుకు వద్దనలేదు? మంచీ చెడ్డా ఆలోచించే శక్తికూడాలేని మీరూ ఒక భర్తేనా? భార్య తప్పుచేస్తే భర్త సరిదిద్దాలి. అదిపోయి మీరే తప్పును తెలిసి చేశారా? అబ్బ! ఎలాంటి భర్త దొరికాడు, బాబూ నాకు? అంపించింది అన్నయ్యే చేశాడు తనేమో హాయిగా

సుఖంగా వున్నాడుగాని నాకు మాత్రం ఇలాంటి భర్తను అంటగట్టాడు. తల్లి నుండి బిడ్డను వేరుచేసే కఠినుడు ...అని ఒకటే గోల పెట్టేసింది."

'పోనీ వసూను పిలిపించి వుంటె సరి పోయేదిగా దానికింత గొడవెందుకు?' అన్నాను.

"నేనూ అదే చెప్పాను! వసూను పిలి పిద్దాం పార్వతీ నువ్వేం గాభరాపడకు నీకు తప్పక నయమయిపోతుంది. డాక్టరు కూడా అదే చెప్పాడుగా? ఇదుగో ఇప్పుడే జగన్నాథానికి టెలిగ్రాం ఇస్తాను. అది అందగానే వసూను తీసుకుని అతను రేపే వచ్చేస్తాడు నువ్వు ఊరికే కంగారుపడకు" అని కాని ఆమె వి. టేనా జగన్నాథం పేరెత్తగానే మరింత మండిపడింది. "ఛ! ఆ పాపిష్టి వాడి మొహం నేను చూడను వాడు నా తోడ బుట్టినవాడు కాడు. నా శత్రువు. "అని ఇంకా ఏమేమో అంది. కాని నువ్వుమాత్రం ఇవేవీ సీరియస్‌గా తీసుకోకు సుమా! ఆమెకు వాతంకమ్మి ఆమెచేత అలా వాగించింది గాని లేక పోతె అలా మాటాడే మనిషే కాదు పార్వతి. ఆమె మనసెంతో మంచిది ఆ తరువాత నేను డాక్టరును పిల్చు కొచ్చాను ఆయన పార్వతిని చూసి ఒక ఇంజక్షను ఇచ్చి మరేం భయంలేదని ఆమెకూ నాకూ ధైర్యం చెప్పి వెళ్ళి పోయాడు.... కాని మరొక అర్ధ గంటలో ఎవరూ ఊహించని విధంగా ఆమె ఈ లోకం విడిచి వెళ్ళిపోయింది. ప్రాణం పోయేముందు ఆమె అన్న చివరిమాట ఏమిటో చెప్పనా? 'హుం .... రామా నారాయణా! నా చివరి ఘడియల్లో కూడా కూతురిని ఒక్కసారి చూసుకునే యోగం లేక పోయింది కాదా నాకు?' అంటూ వుండగానే ఆమె తల పక్కకు వాలి పోయింది. అప్పుడే అక్కడే ఆమె శిరస్సుపై చెయ్యివుంచి "పార్వతీ ...నీ చివరి ఘడియల్లో నైనా కూతురిని చూపించలేని అసమర్థుణ్ని నేను కూడా ఇహ జీవితాంతం కూతురు మొహం చూడను. "అని ప్రతిజ్ఞ చేసుకున్నాను. ఇప్పుడర్థమైందా జగన్నాథం? ఇంకే మన్నా సందేహాలున్నాయా నీకు?"

"లేదు గోపాలం ఇంకే సందేహాలూ లేవు ఇహ నేనెళ్లొస్తా" అన్నాను.

"ఇహ వెళ్లొస్తా జగన్నాథం నేను చెప్పింది మరచిపోకు" అంటూ అతను సిమెంటు బెంచీకి చేరగిలబడి కళ్ళుమూసు కున్నాడు.

నేను అక్కడినుంచి బయలు దేరాను •

సినిమా



రామునిగా శోభన్‌బాబు.

లక్ష్మీఎంటర్ ప్రైజెస్ రంగుల చిత్రం "సంపూర్ణరామాయణం"

రామాయణ గాథలు యిది వరకటిలో చలనచిత్రాలుగా ఎన్నో వచ్చాయి. అయినా దర్శకులు శ్రీ బాపు ధైర్యసాహసాల కోర్చి రంగులలో నిర్మించిన 'సంపూర్ణ రామాయణం' కొత్త పుంతలు తొక్కింది. సహజత్వాన్ని చూపగల ధ్యేయంతో నిర్మించిన ఈ చిత్రంలో ఔట్‌డోర్ దృశ్యాలుగానీ, ఇన్‌డోర్ సెట్స్‌గానీ హర్షించదగినవున్నవి బాపుగారి ప్రతిభ ప్రతి ఫ్రేంలోనూ వ్యక్తమవుతూంది. విశాలాంధ్ర అంతటా విజయ విహారం చేస్తున్న 'సంపూర్ణరామాయణం' ప్రతి శాఖలోనూ పరిపూర్ణత పొందినదనటంలో సందేహంలేదు ఇంతవరకు కనివిని ఎరుగని ట్రిక్ ఫోటోగ్రఫీ. ఈ చిత్రంలో మరో రికార్డును స్థాపించింది. శ్రీ బాపు దర్శకత్వ ప్రతిభ మరో మెట్టు పెరిగింది.

శోభన్‌బాబు శ్రీరామునిగా నటించిన ఈ చిత్రంలో యస్. వి. రంగారావు. గుమ్మడి, జమున. చంద్రకళ, హేమలత. కృష్ణకుమారి, శ్రీరంజని, ధూళిపాళ. నాగరాజు, రామ్మోహన్, ఛాయాదేవి: అర్జా జనార్ధనరావు యింకా ఎందరో ముఖ్యులు నటించారు.

లక్ష్మీ ఫిలింస్ ద్వారా విడుదలయిన ఈ చిత్రానికి రచన ముళ్ళపూడి వెంకటరమణ, ఆరుద్ర నిర్వహించారు.

"మేనకోడలు"

రవిశంకర్ పిక్చర్స్‌వారి "మేనకోడలు" చిత్రం యిప్పటికి 12 రీళ్లు సిద్ధమైంది. ఇటీవల విక్రమ్ స్టూడియోలో జరిగిన సెట్‌లో జమున, సూర్యకాంతం, రేణుక, శ్యామల, గుమ్మడి, రాజబాబు

నల్లరామ్మూర్తి. కె. వి. చలం మరియు నూతన నటుడు ఆనంద్‌బాబు బాల నటీ నటులు మోహన్. శ్రీదేవి పాల్గొన్నారు. ముఖ్యపాత్ర కృష్ణ ధరిస్తున్న ఈ చిత్రం శ్రీమతి మాదిరెడ్డి సులోచన వ్రాసిన శిక్ష ఆధారంగా కొన్ని మార్పులతో నిర్మింపబడుతున్నది. మాటలు నారాయణరావు. పాటలు: దాశరధి కొసరాజు. శ్రీశ్రీ. నారాయణరెడ్డి. సంగీతం: ఘంటసాల. కళ: రాయ్‌చౌదరి. కూర్పు: భక్తవత్సలం. కెమెరా: వి. వి ఆర్. చౌదరి, దర్శకత్వం: బి ఎస్. నారాయణ నిర్మాత: వై. సునీల్ చౌదరి.

వంశోద్ధారకుడు

నాని ఆడుకోటానికి బైటికి వెళ్ళాడు. నాని లేకపోతే శ్రీనివాసరావుకు ఒక్క క్షణం తోచదు. ఆ పసివాని చుట్టూ ఆశల కోటలు కట్టుకుని అనురాగ హర్మ్యాలు నిర్మించుకొని నానితోటిదే లోకంగా జీవిస్తున్నాడు. నానిదగ్గర లేకపోవటంతో సోఫాలో కూర్చుని సిగార్ అంటించాడు. గౌరి వచ్చింది.

"అదిగో! మళ్ళీ సిగార్ కాలుస్తున్నారా? ఎందుకండీ, మర్చిపోయిన అలవాటుని కోరి తెచ్చుకుంటున్నారు? ''అంది బాధగా

శ్రీనివాసరావు ముఖంమీద మలిన మందహాసము వెలిసి మాయమయింది.

''గౌరీ! నేను విధివంచితుడ్ని. నా దగ్గరకు అదృష్టమే అందలమెత్తి వచ్చింది. కానీ, నా నష్టజాతకం మాత్రం దాన్ని నా దగ్గరకు చేరవివ్వటం లేదు.'' అన్నాడు ఆవేదనగా. గౌరి గతుక్కుమంది. "ఏమిటండీ ఆ మాటలు? ఉండండి నేను వెళ్లి నానీని తీసుకు వస్తాను" అంది వెళ్ళబోతూ.

''ఒద్దు గౌరీ ఒద్దు. పిల్లకు ఆటలంటే సరదా. వాళ్ళకు స్నేహితులు కావాలి. బహుశా నేనే కాకుండా కొత్త స్నేహితులు కావాలేమో. గౌరీ, నన్ను విడిచి వాడు ఒక్కక్షణం కూడా వుండలేడు. నేనంటే వాడికి ప్రాణం'' అంటూ ఆవేశంగా లేచాడు.

''గౌరీ కొడిగట్టిన నా జీవితానికి కరదీపిక వాడు. నా తర్వాత నా వంశాన్ని నిలబెట్టే వంశోద్ధారకుడు వాడు. వాడు నా వాడే గౌరీ, వాడు నా వాడు. ఎప్పుడూ నా వాడే. నా కొడుకే వాడు. ఉన్మత్త ఆవేశంలో ఏమో మాట్లాడ సాగాడు, శ్రీనివాసరావు.

ఆప్యాయత అనే సముద్రంలో అలలుగా విజృంభిస్తున్న వాగ్ధోరణకి విస్తుపోయి చూస్తూ నిలబడి పోయింది, గౌరి.

కఠిన శిలలను కూడా కరిగించే యీ కరుణామయ సన్నివేశం మాధవీ ఆర్ట్ ప్రొడక్షన్స్ సమర్పించు 'వంశోద్ధారకుడు' చిత్రానికి యువదర్శకుడు శ్రీ పి. సాంబశివరావు ప్రతిభావంతంగా చిత్రీకరిం

చారు. దర్శక ప్రతిభలను చాచే ఈ చక్కటి సన్నివేశం మాధవీ ఆర్ట్సు ప్రొడక్షన్స్ వారి "వంశోద్ధారకుడు" చిత్రంలోనిది.

నటీనటవర్గం: శోభన్‌బాబు. కాంచన. యస్. వి. రంగారావు. బేబీడాలి ప్రసన్నరాణి. రావికొండలారావు. రావు గోపాలరావు. మాడా వెంకటేశ్వరరావు. రామచంద్ర కాశ్యప ముఖ్యపాత్రధారులు కె. యస్. ప్రకాశరావు. అంజలీదేవి గౌరవ పాత్రధారులు.

సాంకేతిక నిపుణులు: సంభాషణలు; యస్. ఆర్. నంది; పాటలు: ఆచార్య ఆత్రేయ. కొసరాజు. డా. సి. నారాయణ రెడ్డి; సంగీతం: పద్మశ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావు; కెమెరా వి. ఎస్. ఆర్. స్వామి; ఎడిటింగ్: కోటగిరి గోపాలరావు ఆర్టు: సూరన్న. అసోసియేట్ దర్శకుడు జి. సి. శేఖర్.

నిర్మాత: ఎ. ఎస్ ఆర్. ఆంజనేయులు

లక్ష్మీ ఫిలింస్ విడుదల

కాలం మారింది

ప్రముఖ ప్రతికారచయిత శ్రీ వాపి రాజా ప్రకాశం, ఒంగోలుకు చెందిన ప్రముఖ వ్యాపారి శ్రీ బొమ్మిశెట్టి హనుమంతరావు గారలు సంయుక్తంగా మమతా ప్రొడక్షన్స్ బేనర్‌లో నిర్మిస్తున్న



"స[illegible]"లో [illegible]తగా చం[illegible]

"కాలం మా[illegible] [illegible]త్రం ఇటీవలనే పలువురు సినీ ప్రముఖల సమక్షంలో వీనస్ స్టూడియోలో ప్రారంభమైంది. తొలిషాటీను చంద్రమోహన్. పొట్టి ప్రసాద్‌లపై దర్శకులు విశ్వనాథ్ చిత్రీకరింవారు. నాలుగు రోజులపాటు జరిగిన మొదటి షెడ్యూలులో చంద్రమోహన్ బ్రహ్మచారి నిలయానికి సంబంధించిన హాస్య సన్నివేశాలను చిత్రీకరించారు.

రెండు విప్లవాత్మకమైన పాత్రలను శారద శోభన్‌బాబులు పోషిస్తున్నారు. ఇతర ముఖ్య భూమికలలో యస్. వి. రంగారావు. చంద్రమోహన్ సాక్షి రంగారావు. పొట్టి ప్రసాద్. అంజలీదేవి



జెమినీ వారి 'కలెక్టర్ జానకి'లో జమున.


గీతాంజలి. సూర్యకాంతం మొదలగు వారు నటిస్తున్నారు. అల్లు రామలింగయ్య రావికొండలరావు అతిథులుగా కనిపిస్తారు ఈ చిత్రంలో!

తొలిసారిగా ఒక ఫిలిం జర్నలిస్టు ఆధ్వర్యంలో తయారవు తున్న ఈ విప్లవాత్మక చిత్రానికి రచన బొల్లిముంత శివరామకృష్ణ. సంగీతం రాజేశ్వరరావు. పాటలు దేవులపల్లి, దాశరధి, నారాయణరెడ్డి. ఛాయ అశోక్ కుమార్. కళ కళాకార్ నిర్వహిస్తున్నారు.

ఈ చిత్రాన్ని పూజ్య బాపూజీకి అంకితం చేయటం జరుగుతుంది.

ఎస్. ఆర్. కంబైన్స్ వారి "ప్రొడక్షన్ నెం. 1"

క్రైం చిత్రాలకే ఒక వినూత్న పంథాను తొక్కి.. విశిష్ట ప్రమాణాలతో ప్రేక్షకులను ఊపిరి పీల్చుకో నివ్వని సస్పెన్స్‌తో అడుగడుగునా గుండెలు జలదరింపజేసే సంఘటనలతో ఎస్. ఆర్. కంబైన్స్‌వారు స్టంట్‌కింగ్ కృష్ణ కథానాయకుడుగా. స్టంట్ క్వీన్ జ్యోతిలక్ష్మి కథానాయికగా నిర్మిస్తున్న క్రైంత్రిల్లర్



'తాసిల్దారుగారి అమ్మాయి శతదినోత్సవ సభలో 'ట్రోఫీ'ని అందుకుంటున్న శ్రీ జయదేవ్ (లక్ష్మీ కంబైన్స్) ట్రోఫీని యిస్తున్న నాగేశ్వరరావు.

చిత్రం 'ప్రొడక్షన్ నెం. 1' దాదాపు పూర్తయింది.

పై చిత్రానికి యీ మధ్య వారం రోజులపాటు ఒగినకల్‌లో సుందరమైన ప్రకృతి సీమలలో జరిగిన అవుట్‌డోర్ షూటింగు, భయంకరమైన జలపాత పోరాటాలు. క్లయిమాక్స్ దృశ్యాలు అద్భుతంగా చిత్రీకరించారు. కృష్ణ. సత్యనారాయణ, జ్యోతిలక్ష్మి. రాజసులోచన. జయకుమారి, అనిత. కె. వి. చలం. అనేక మంది ఫైటర్స్. యూనిట్ సభ్యులు. సాంకేతిక నిపుణులు దాదాపు వందమంది స్పెషల్ డీలక్స్‌బస్సులో మద్రాసునుంచి రెండువందల యాభై మైళ్ళ దూరంలో వున్న ఒగనకల్‌లో వారం రోజులపాటు అవిరామ కృషి చేసి. అహోరాత్రులు శ్రమించి షెడ్యూలు కార్యక్రమాన్ని పూర్తిచేశారు. ఈ షెడ్యూలుతోచిత్రంలో పేచ్‌వర్క్ తప్ప తదితర దృశ్యాలన్నీ పూర్తయినాయి.



మమతా ప్రొడక్షన్స్ "కాలం మారింది" ముహూర్తానికి
"సంపూర్ణ రామాయణం" సెట్ నుంచి విచ్చేసిన
శోభన్‌బాబుతో దర్శకులు విశ్వనాథ్, చంద్రమోహన్.

నవ్వాలేదు. ప్రముఖ తమిళ హాస్య నటుడు శ్రీ నాగేష్ ప్రప్రథమంగా పూర్తిపాత్ర ధరిస్తున్న చిత్రం ఇదే. నాగేష్, మరికొంతమంది హిప్పీ గర్ల్స్ మీద చిత్రీకరించిన

"ఆడావగా లేడాలేదు - హరేరామా

దొంగదొరా భేదంలేదు-హరేరామా"

అన్న హిప్పీ సాంగ్ ప్రత్యేక జనాకర్షణ సాధించగల విధంగా రూపొందించారు సంగీత సారధి శ్రీ సత్యం.

ఇంకా కృష్ణంరాజు, త్యాగరాజు, ముక్కామల, జి. వి. జి., సత్తిబాబు, గోకిన రామారావు మరియు హిందీనర్తకి షబ్నమ్ మొదలగువారు ముఖ్యపాత్రలు ధరిస్తున్న యీ చిత్రానికి కథ: విజయ బాపినీడు, మాటలు:దాసరి నారాయణరావు. కెమెరా: కన్నప్ప, కళ: చలం, అసోసియేట్ డైరెక్టర్: కె వి రమణమూర్తి. కూర్పు దర్శకత్వం: కె. యస్. ఆర్. దాస్. నిర్మాతలు: సుబ్బరాజు. యం. కె. రాధ. అన్నపూర్ణా ఫిలిమ్స్ విడుదల.



శ్రీ విఠల్ ప్రొడక్షన్సు అండ్ కో వారి 'బీదలపాట్లు'లో నాగేశ్వరరావు, చంద్రకళ.

అన్నపూర్ణ ఆర్టు పిక్చర్సు "ప్రొడక్షన్ నెం. 2"

కోపం మనిషిని గుడ్డివాణ్ణి చేస్తుంది. ఆవేశం పిచ్చివాణ్ని చేస్తుంది. సహజమైన మానవ బలహీనతలకు అతీతుడైన వ్యక్తి కూడా క్షణిక ఆవేశం కలిగించి ఉన్మత్తతలో చెయ్యరాని తప్పుచెయ్యటం మానవనైజం. అందుకే "టు యెర్ ఇస్ హ్యూమెన్" అన్నారు.

మిట్ట పల్లాలు ప్రకృతికి సహజం
ఆటుపోట్లు సాగరంలో అంతర్భాగం
చీకటి వెలుగుల సమ్మేళనమే రోజు.
సుఖదుఃఖాల ప్రతిరూపమే మానవ జీవితం

తప్పుచేయటం మానవసహజం ఐతే, చేసిన తప్పును దిద్దుకోటానికి ప్రయత్నించటం మానవుడికి దైవత్వాన్ని ఆపాదించి పెడుతుంది. తను హారతి కర్పూరంలా మండిపోతూ - ఇతర్లకు ఉపకారం జరిగినవారి బాటలు వెలుగుల మయం చెయ్యటానికి - కొవ్వొత్తిలా కరిగిపోయి - తన సర్వస్వాన్ని త్యాగం చెయ్యటానికి సిద్ధపడ్డ ఉదారమూర్తివిచిత్ర




ఎస్. ఆర్. కంబైన్స్ తొలి చిత్రంలో హిందినర్తకి షబ్నమ్.

గాధే - శ్రీ యద్దనపూడి సులోచనారాణి 'విజేత' ఆధారంగా అన్నపూర్ణ ఆర్టు పిక్చర్స్‌వారు ఈస్టుమన్ కలర్‌లో నిర్మిస్తున్న-ప్రొడక్షన్ నెం. 2.

చిత్రరంగంలో నటనకు ఒక గౌరవాన్ని నటులకు ఒక ప్రముఖ స్థానాన్ని సాధించి గత యిరవై అయిదు సంవత్సరాలుగా నిర్విరామ కృషితో నిరంతర శ్రమతో విశ్చల కళాతపస్సుతో 'ఎవర్ గ్రీన్' హీరోగా వెండితెరనే ప్రభావితం చేస్తూ ముందుయుగపు వారికి ఆదర్శపాత్రుడై కోటాను కోట్ల ప్రేక్షకుల హృదయ అధినేతగా ధృవతారగా ప్రకాశిస్తున్న నటసామ్రాట్ అక్కినేని నాగేశ్వరరావు సంఘర్షణలతో నిండిన యీ క్లిష్టమైన పాత్రను అద్భుతంగా పోషిస్తున్న చిత్రం.

అహంకారం అనే అంధకారంలో మునిగిపోయి - ఉదాత్తమైన వ్యక్తి ఉదార హృదయాన్ని అనుక్షణం - బాణాలకంటే వాడైనమాటలతో గాయపరుస్తూ -నిజాన్ని తెలుసుకోలేక 'చీకటి'లో మగ్గుతూ జీవితపు విలువల్ని అర్థం చేసుకోలేని కథా నాయికగా వాణిశ్రీ ఎంతో గంభీరంగా నటిస్తోంది.

అంజలీదేవి. గుమ్మడి. పద్మనాభం. రాజబాబు. పద్మశ్రీ నాగయ్య అల్లు రామలింగయ్య. రమాప్రభ. లీలారాణి. వై. విజయ. సూర్యకాంతం. రాధాకుమారి. మాస్టర్ ఆదినారాయణ, మాస్టర్ రమేష్ బాబు ముఖ్యపాత్రలలో చూడగలరు. అతిధి నటులు శ్రీ ఎస్. వి. రంగారావు.



రవిశంకర్ వారి 'మేనకోడలు'లో జమున, రోజారమణి, కృష్ణ.


ఉత్తమ చిత్రాలను నిర్మించటంలో సిద్ధహస్తులయిన శ్రీ దుక్కిపాటి మధుసూధనరావు సారధ్యంలో ప్రముఖ దర్శకులు శ్రీ ఆదుర్తి సుబ్బారావు దర్శక ప్రతిభలు అడుగడుగునా వెల్లివిరిస్తూ నిర్మించబడుతున్న చిత్రం యిప్పటికి సగానికిపైగా పూర్తయింది.

మాటల మాంత్రికుడు- పాటల పండితుడు ఆచార్య ఆత్రేయ సంభాషణలు సమకూర్చగా ఆత్రేయ. కొసరాజు, దాశరధి సమకూర్చిన సాహిత్యాన్ని అందమైన స్వరాలతో పొదిగారు స్వరచక్రవర్తి శ్రీ కె. వి మహాదేవన్- శ్రీ సెల్వరాజ్ వర్ణ ఛాయాగ్రహణ దర్శకత్వం నెరపుతున్నారు. శ్రీ జి. వి. సుబ్బారావు కళాదర్శకత్వం. అసోసియేట్ దర్శకుడు కె రామిరెడ్డి బి. యస్. సి.. డి. పి.. సహ నిర్మాతలు: జి. ప్రసాద్. పి.గంగాధరరావు. దర్శకత్వం: ఆదుర్తి సుబ్బారావు- నిర్మాత: దుక్కిపాటి మదుసూధనరావు విశాలాంధ్రంతటా అన్నపూర్ణ ఫిలిమ్స్ద్వారా విడుదల.

కళావాహిని ఉగాది వేడుకలు

మద్రాసులోని శ్రీకృష్ణ గానసభలో కళావాహిని వారు ఈ నెల 16, 17, 18 తారీఖులలో ఉగాది వేడుకలను జరిపారు.

ఈ వేడుకలను తమిళనాడు గవర్నర్ కె. కె షా ప్రారంభించారు.



మాధవీ ఆర్ట్ ప్రొడక్షన్స్ 'వంశోద్ధారకుడు'లో
ఎస్. వి. రంగారావు, కాంచన, బేబి డాలి, శోభన్‌బాబు.

18వ తేదీన పీసపాటి బృందం వారి "గయోపాఖ్యానం" నాటకం ప్రదర్శింపబడింది. ఈ నాటక ప్రదర్శనానికి జనం తండోపతండాలుగా వచ్చారు. మూడు గంటల సేపు సాగిన నాటకంలో పద్యం పద్యానికీ ప్రేక్షకులు ఆనందాతిరేకంతో కరతాళ ధ్వనులు చేశారు. వన్స్‌మోర్ల వర్షం కురిపించారు.

శ్రీ కృష్ణునిగా పీసపాటి తమ నటనా వైదుష్యంతోను, మధుర గానంతోను ప్రేక్షకులను సమ్మోహితులను చేశారు.

నాటకంలో మత్స్యావతారానికి ఇచ్చిన రూపకల్పన అత్యంత ప్రశంసార్హంగా వుంది.

ధర్మజునిగా కందుకూరి చిరంజీవిరావు, అర్జునునిగా ఓ. వి. రంగారావు, గయునిగా న్. రంగారావు, భీమునిగా టి. శేషారావు, ఉత్తమ నటనను ప్రదర్శించారు.

16వ తేదీన వైణిక సార్వభౌముడు చిట్టిబాబుకు సన్మానం జరిగింది. ఆ అనంతరం ఆయన కచ్చేరి జరిగింది. దొరై మృదంగాన్ని, మంజునాధన్ ఘటాన్ని, నాదమురళి కంజీరను వాయించారు.



కలకత్తా ఆంధ్రా అసోసియేషన్ వారు నిర్వహించిన ఏకాంకికాలలో 'మాడబోతే చుట్టాలు' అత్యుత్తమంగా ప్రదర్శించారు. శ్రీమతులు సుశీల, లలిత, గ్రంధి అన్నపూర్ణ, ప్రమీల, లీల, వసుంధరలు ఒక ఘట్టానికి జీవం పోస్తున్నారు.

చిట్టిబాబు చేతుల్లో వీణ సంగీతపు జల్లుల్ని కురిపిస్తుంటే శ్రోతలు మంత్ర ముగ్ధులై పోయారు.

17వ తేదీన కొవ్వూరు శ్రీ శ్రీనివాస కళాస్థలి వారు "బంగారు పాప" నాటికను ప్రదర్శించారు. ఈ నాటికలో ప్రధానమైన బాలిక పాత్రను బేబీ రాధారాణి అద్భుతంగా పోషించింది.

ఆ అనంతరం కుమారి ఏ. వి. రాధ కూచిపూడి నృత్య ప్రదర్శన జరిగింది. 16 సంవత్సరాల ఈ బాలిక బాలగోపాల తరంగం, దశావతార శబ్దం వంటి అంశాలను చక్కని హావభావ ప్రకటనతో ప్రదర్శించింది.

'తాసిల్దారుగారి అమ్మాయి'కి ఫిలిం ఫేర్ అవార్డ్

సత్యచిత్ర సత్యనారాయణ, సూర్యనారాయణలు శ్రీ కె. యస్. ప్రకాశరావు

దర్శకత్వంలో శోభన్‌బాబు-జమున, శోభన్‌బాబు-చంద్రకళ నాయకీ నాయకులుగా నిర్మించిన 'తాసిల్దారుగారమ్మాయి' ఒక విజయం నుంచి మరో విజయంవైపు శరవేగంతో పురోగమిస్తోంది. ప్రముఖ బొంబాయి పక్షపత్రిక 'ఫిలిం ఫేర్' నిర్వహించిన పోటీలలో 1971 సంవత్సరపు ఉత్తమ తెలుగు చిత్రంగా నిర్ణయింపబడి బహుమతి అందుకోవటం ముదావహమైన విషయం. ఉత్తమమైన ఇతివృత్తం, ఉదాత్తమైన పాత్రపోషణలో నిజజీవితానికి దగ్గరలో వుండే సంఘటనలతో తెలుగుతనం ఉట్టిపడేట్టు నిర్మించిన ఏ చిత్రమైనా తప్పక బాక్సాఫీసు విజయం సాధిస్తుందని, నిర్మాతలకు గౌరవాన్ని ఆర్జించి పెడుతుందని 'తాసిల్దారుగారమ్మాయి' మరోమారు ఋజువు పరిచింది. శ్రీ [illegible] [illegible] విజయ [illegible] 'విధి [illegible] ఒక ప్రత్యేక గౌరవాన్ని [illegible] సిల్దారుగా [illegible] [illegible] [illegible] జరుపు [illegible] [illegible] పొందింది.

"దత్తపుత్రుడు"

[illegible] నిర్మితమవుతున్న [illegible] ఆర్ట్స్ "దత్తపుత్రుడు" చిత్రం [illegible] మార్చ్ సన్నివేశాలను మార్చి 15-22 తేదీల్లో చిత్రీకరించారు. ఈ నెలలో జరుగనున్న ఔట్‌డోర్ షూటింగ్‌తో చిత్రీకరణ పూర్తి కానున్నది.

శ్రీ నాగేశ్వరరావు - దాదాపు మూడు దశాబ్దాల తన నట జీవితంలో ఎన్నో చిత్రాల్లో రైతు హీరోగా నటించి ప్రశంసా పరంపరలు పొందారు. అయితే, యీ చిత్రంలో అదే భూమికలను పోషిస్తున్నా నటనలో ఎంతో నవ్యత్వం, మరెంతో ప్రతిభ కనబరుస్తున్నట్లు రషెస్ చూసినవారంటున్నారు.

సహనటులు:—నాగభూషణం, రామకృష్ణ, పద్మనాభం, అల్లు రామలింగయ్య, [illegible]లినేని, బాలకృష్ణ, జగ్గారావు, వల్లం నరసింహారావు

నాయకి :—వాణిశ్రీ.

సహాయ తారలు:—[illegible]

సాంకేతిక వర్గం:—[illegible] పాటలు: డా॥సి నారాయణరెడ్డి-[illegible]-దాశరథి. సంగీతం: టి. చలపతిరావు. నిర్మాత: [illegible] రెడ్డి [illegible] దర్శకుడు: టి. లెనిన్‌బాబు

విడుదల: లక్ష్మీ కంబైన్స్

శ్రీ గోటేటికి సన్మానం!

'మధురవాణి' పత్రికా సంపాదకుడూ 'గోటేటి ఫిలిం డైరీ' కర్త, యీ[illegible]